08 . 01. 2026

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

గురువారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 215 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper


## ఫిబ్రవరి1న బడ్జెట్‌పై సందిగ్ధం

- ఆదివారం కావడంతో కొంత చర్చ
- త్వరలోనే దీనిపై స్పష్టత వచ్చే అవకాశం




## సిఎం కప్ క్రీడల పోస్టర్ ఆవిష్కరించిన రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,జనవరి7 వెలుతురు:** సీఎం కప్-2025 సెకండ్ ఎడిషన్ పోస్టర్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



# ఫిబ్రవరిలో మున్సిపల్ ఎన్నికలు ?

- అధికారులను సన్నద్ధం చేసిన కమిషనర్
- కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్
- ఓటర్ల జాబితాల సవరణ, అభ్యంతరాలపై షెడ్యూల్
- ఎన్నికల నిర్వహణకు సన్నద్ధంగా ఉండాలని ఆదేశం






**హైదరాబాద్,జనవరి7 వెలుతురు :** తెలంగాణలో ఇటీవలే గ్రామ పంచాయతీ ఎన్నికలు సమమర్థంగా నిర్వహించిన రాష్ట్ర ఎన్నికల సంఘం.. తాజాగా మున్సిపల్ ఎన్నికలపై దృష్టి సారించింది. ఈ ఎన్నికల సన్నద్ధతపై రాష్ట్ర ఎన్నికల సంఘం(ఎస్ఈసీ) కసరత్తు చేస్తోంది. తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణ కోసం రాష్ట్ర ఎన్నికల కమిషన్ (ఈసీ) పూర్తి స్థాయిలో సన్నద్ధమవుతోంది. ఈ మేరకు జిల్లా కలెక్టర్లు,

## అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే

# బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిది

- వచ్చే ఏప్రిల్ లో మరో విడత, రానున్న రెండు సంవత్సరాలలో రెండు విడతలు రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు ఇస్తాం.
- సూర్యాపేట జిల్లా, హుజూర్నగర్ రామస్వామి గుట్ట వద్ద చేపట్టిన మోడల్ ఇందిరమ్మ హౌసింగ్ కాలనీ నిర్మాణాలను ఈ మార్చి 31 లోగా పూర్తి చేస్తాం
- రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.






**సూర్యాపేట జిల్లా వెలుతురు జనవరి 07:** ఈ ఏప్రిల్ లో మరో విడత, రానున్న 2 సంవత్సరాలలో 2 విడతల్లో రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. పేదవాడికి పూర్తి భద్రత, భరోసా, ధైర్యాన్ని ఇచ్చే కార్యక్రమమే ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమమని ఆయన అన్నారు. బుధవారం ఆయన సూర్యాపేట జిల్లా, హుజూర్నగర్ నియోజకవర్గ కేంద్రం సమీపంలో రామస్వామి గుట్ట వద్ద నిర్మిస్తున్న 2160 ఇందిరమ్మ ఇళ్ల కాలనీలో గృహ నిర్మాణాలను తనిఖీ చేశారు . అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం కాలేశ్వరం పేరుతో లక్ష కోట్లు కొల్లగొడితే ఆ ఒడిదుడుకులను ఎదుర్కొంటూ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటి విడతన 22500 కోట్ల రూపాయలతో రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో 3500 చొప్పున 4 లక్షల 50వేల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసామని తెలిపారు. రాజకీయాల కతీతంగా కులం, మతం, వర్గం పేరు అడగకుండా అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తున్నామని చెప్పారు. ఒక్కో ఇంటికి 5 లక్షల రూపాయలు వెచ్చించి ఇండ్లు కట్టిస్తున్నామని,ఇండ్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులకు ప్రతి సోమవారం దశలవారీగా బిల్లులు చెల్లిస్తున్నామని మంత్రి తెలిపారు. ఇటీవల అసెంబ్లీలో తమ ఎమ్మెల్యేలతో

# సంక్రాంతి సందర్భంగా కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్

- అన్ని చెరువుల వద్ద కైట్ ఫెస్టివల్
- ప్రపంచ పర్యాటకంగా తెలంగాణ అభివృద్ధి
- అధికారులతో కలసి సమీక్షించిన మంత్రి జూపల్లి






**హైదరాబాద్,జనవరి7 వెలుతురు:** ఈ సంక్రాంతి పండుగను సంప్రదాయం, సంస్కృతి పరిరక్షణకు అనుగుణంగా ఘనంగా జరుపుతున్నామని తెలంగాణ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. రాష్ట్ర టూరిజాన్ని ప్రమోట్ చేయడానికి ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. జనవరి 13 నుంచి 17 వరకు 'కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్' పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ ఫెస్టివల్‌లో 19 దేశాల నుంచి 40 మంది అంతర్జాతీయ కైట్ ప్లయర్స్, అదేవిధంగా మన దేశంలోని 15 రాష్ట్రాల కైట్ ప్లయర్స్ పాల్గొంటున్నారని తెలిపారు. ఈ ఉత్సవంలో వివిధ రాష్ట్రాలకు చెందిన స్వీట్ స్టాల్‌లు కూడా ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. జనవరి 16 నుంచి 18 వరకు హాట్ ఎయిర్ బెలూన్ షో కోసం ఏవియేషన్ అనుమతి ఇప్పటికే తీసుకున్నామన్నారు. ఈ బెలూన్ షో బుకింగ్ కోసం ఆన్‌లైన్ సౌకర్యం కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. గచ్చిబౌలి స్టేడియంలో పగలు గోల్ఫ్ కోర్స్, పరేడ్ గ్రౌండ్‌లో నైట్ డ్రోన్ షోలు కూడా ఉంటాయన్నారు.

## అంతర్జాతీయ స్థాయి లో కబడ్డీ కి మంచి ఆదరణ

- క్రికెట్ తో పోటీగా కబడ్డీ కి గుర్తింపు
- క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తోన్న ప్రభుత్వం
- జాతీయ కబడ్డీ పోటీలను ప్రారంభించిన మంత్రులు వాకిటి శ్రీహరి, సీతక్క





**ఏడుళ్ల బయ్యారం వెలుతురు జనవరి 07:** 69 వ SGF అండర్ 17 బాలుర జాతీయ కబడ్డీ ఛాంపియన్ షిప్ ను ప్రారంభించారు రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



ఏడుళ్ల బయ్యారం లో కంది చారిటబుల్ ట్రస్ట్, మౌరి టెక్ ఆర్గనైజషన్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క తో కలిసి

# కెసిఆర్ అప్పులు చేసింది నిజమే

- ఆ అప్పులు తెలంగాణ అభివృద్ధి కోసమే
- సిఎం రేవంత్ ఫ్రస్టేషన్‌లో ఉన్నాడు
- కొత్త పల్లవి అందుకున్న బిఆర్ఎస్ నేత కెటిఆర్



**ఖమ్మం,జనవరి7 వెలుతురు:** తెలంగాణకు బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అద్భుతమైన ప్రాజెక్టులు తీసుకొచ్చారని కెటిఆర్ గుర్తు చేశారు. కేసీఆర్ అప్పు చేసిన మాట వాస్తవమేనని కేటీఆర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అయితే చేసిన అప్పు తెలంగాణ రాష్ట్రాభివృద్ధి కోసం వినియోగించారని వివరించారు. ఇందులో ఎలాంటి అనుమానాలు అక్కర్లేదన్నారు. ఇకపోతే సీఎం రేవంత్ రెడ్డి తీవ్రమైన ఫ్రస్టేషన్‌లో ఉన్నారని కెటిఆర్ అన్నారు. ఆయనలో అంత ఫ్రస్టేషన్ ఎందుకో తనకు అర్థం కావడం లేదని తెలిపారు. సెక్యూరిటీ వాళ్ళతో పాటు పోలీసుల్ని సైతం ఆయన కొడుతున్నారని ఆరోపించారు. 'రేవంత్ రెడ్డి ఫ్రస్టేషన్‌లో ఉన్నాడని.. అరుస్తున్నాడు.. కొడుతున్నాడు.. రేపు ఎవరినైనా కరుస్తాడేమో జాగ్రత్త' అంటూ సీఎం భార్య గీతకు ఈ సందర్భంగా కేటీఆర్ హితవు పలికారు. అధికార కాంగ్రెస్ పార్టీలోని అగ్రనేతలకు, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ పార్టీలోని కీలక నేతల మధ్య మాటలు తూటాలు పేలుతున్న క్రమంలో కెటిఆర్ ఇలాంటి వ్యాఖ్యలు

## మున్సిపల్ ఎన్నికల్లో బిజెపిని ఆదరించండి




- కేంద్రమంత్రి బండి సంజయ్ వినతి

**హైదరాబాద్,జనవరి7 వెలుతురు:** బిజెపితోనే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమని, డబుల్ ఇంజిన్ సర్కార్ వల్లనే రాష్ట్రం పురోగమనిస్తుందని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. నరేంద్రమోడీ నాయకత్వంలో భారత్ ఉజ్వలంగా ఉందన్నారు. తెలంగాణలో కూడా భవిష్యత్ బాగుండాలని కోరుకుంటున్నామని అన్నారు. జమ్మికుంట, హుజురాబాద్

# గోదావరి మిగులు జలాలపై రాజకీయాలు తగవు

- తెలుగుజాతి ఐక్యంగా ఉంటేనే అభివృద్ధి
- రాజకీయ నేతలు పోటీపడి మాట్లాడడం సరికాదు
- దేవాదులను మరింత ముందుకు తీసుకెళ్లండి
- దేవాదులకు తామెప్పుడూ అభ్యంతరం చెప్పలేదు
- జగన్ వల్లనే మరో ఆరేళ్లు వెనక్కి పోయిన పోలవరం
- జగన్ అవినీతి కేసులపై విచారణకు 30 ఏళ్లు పట్టవచ్చు
- ప్రాజెక్ట్ పనులు పరిశీలించాక... మీడియాతో చంద్రబాబు



**ఏలూరు,జనవరి7 వెలుతురు:** గోదావరి నదిలో పుష్కలంగా నీళ్లు ఉన్నాయి.. పోలవరానికి అభ్యంతరం చెప్పడం సరికాదని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. పోలవరం నిర్మాణ పనులను పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.. సముద్రంలో కలిసే నీళ్లు ఎవరైనా

## జగన్ ఐదేళ్ల కాలయాపనతో

# రాజధానికి గ్రహణం

- విశాఖను వాణిజ్య నగరంగా అభివృద్ధి చేస్తున్నాం
- అభివృద్ధి కోసమే తక్కువ ధరలకు భూములిచ్చాం
- యువతకు ఉద్యోగాల కల్పన కూడా మా లక్ష్యం
- విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంటూ దుష్ప్రచారం
- ప్లాంట్ భూములు ఎవ్వరికీ కేటాయించేది లేదు
- భోగాపురం క్రెడిట్ కావాలంటే వైకాపా తీసుకోవచ్చు
- అన్ని వైఫల్యాల క్రెడిట్ కూడా తీసుకుంటే మంచిది
- మీడియాతో లోకేశ్ వ్యంగ్యాస్త్రాలు



**విశాఖపట్నం,జనవరి7 వెలుతురు:** అమరావతికి చట్టబద్ధత ఉంది కాబట్టే గత ప్రభుత్వం రాజధానిని తరలించలేక పోయిందని ఏపీ ఐటీశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. మూడు రాజధానులంటూ ఐదేళ్ల కాలయాపన కారణంగా రాజధాని లేకుండా చేశారని అన్నారు. భూములు

వెలుతురు

## సిఎం కప్ క్రీడల పోస్టర్ ఆవిష్కరించిన రేవంత్ రెడ్డి

బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి, శాట్స్ ఛైర్మన్ శివసేనా రెడ్డి, స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, సిఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీనివాసరాజు, సోనీబాల తదితరులు పాల్గొన్నారు. ఈ నెల 17 నుంచి 22 వరకు గ్రామస్థాయి, 28 నుంచి31 వరకు మండలస్థాయి, ఫిబ్రవరి 3 నుంచి 7 వరకు నియోజకవర్గ స్థాయి, ఫిబ్రవరి 10 నుంచి 14 వరకు జిల్లా స్థాయి, ఫిబ్రవరి 19 నుంచి 26 వరకు రాష్ట్ర స్థాయి పోటీలు జరుగనున్నాయి. మొత్తం 44 రకాల క్రీడల్లో పోటీలు నిర్వహించనున్నట్లు మంత్రి వాకిటి శ్రీహరి వెల్లడించారు.

## అంతర్జాతీయ స్థాయి లో కబడ్డీ కి మంచి ఆదరణ



పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.... అత్యంత ప్రతిష్టాత్మకంగా కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. ఇక్కడ వాతావరణాన్ని చూస్తుంటే సంక్రాతి పండగ ముందే వచ్చిందన్నారు.బయ్యారం లో జరిగే కబడ్డీ ని దేశం మొత్తం చూసేలా చేయాలన్నారు. గతేడాది నవంబర్ లో ఇదే వేదిక పై రాష్ట్ర స్థాయి బాలబాలిక కబడ్డీ పోటీలు విజయవంతంగా నిర్వహించారని మంత్రి గుర్తు చేశారు.దేశం నలుమూలల నుండి వచ్చిన 33 జట్లు బయ్యారం లో కబడ్డీ ఆట లో పాల్గొనడం ఆనందదాయకమన్నారు. మట్టి వాసనతో కూడిన అద్భుతమైన క్రీడా కబడ్డీ అన్నారు. కబడ్డీ కేవలం ఆట మాత్రమే కాదు అది మన దేశ సంస్కృతిలో ఒక భాగం అని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో పుట్టిన ఈ క్రీడ కు నేడు పట్టణ ప్రాంతాల్లో, జాతీయ అంతర్జాతీయ స్థాయి లో గుర్తింపు వచ్చిందన్నారు. కబడ్డీ ఆట ను చూసేవారికి కూడా ఉత్సాహం వస్తుందని తెలిపారు. కబడ్డీ ఆడడానికి కేవలం శారీరక బలం మాత్రమే కాకుండా ప్రత్యర్థి నుంచి వేగంగా ఎలా తప్పించుకోవాలో కూడా అవసరం అని అభిప్రాయపడ్డారు. కబడ్డీ ఆటకు ఏకాగ్రత, క్రమశిక్షణ చాలా అవసరమన్నారు కబడ్డీ ఆట కు ఇప్పుడు భారత దేశం లో క్రికెట్ కు ఉన్నంత ఆదరణ ఉందని,క్రికెట్ లో ఐపిఎల్ లాగా కబడ్డీ లో ప్రో కబడ్డీ లీగ్ లు కూడా వచ్చాయన్నారు కబడ్డీ ఆట తో కూడా మంచి గుర్తింపు పొందవచ్చని మంత్రి తెలియజేశారు. ఈ పోటీల్లో ముందుగా మధ్యప్రదేశ్, హరియాణా జట్ల మధ్య జరిగే పోటీ ని లాంచనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి తో పాటు పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క, ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు, కలెక్టర్ జితేష్ శ్రీ పటేల్, ఎస్పీ రోహిత్ రాజ్, P.O రాహుల్, నిర్వహకులు విశ్వ భరత్ రెడ్డి లు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో బిజెపిని ఆదరించండి

మున్సిపల్ ఎన్నికల్లో భాజపాకు అవకాశం ఇవ్వాలని, అభివృద్ధి చేసి చూపిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఇటీవలి పంచాయితీ ఎన్నికల్లో పలుచోట్ల బిజెపి బలం చాటిందన్నారు. మున్సిపల్ ఎన్నికల్లోనూ బిజెపిని ఆశీర్వదించాలన్నారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంటలోని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల మైదానంలో నిర్మించనున్న సింథటిక్ ట్రాక్ స్థలాన్ని కేంద్రమంత్రి బండి సంజయ్ పరిశీలించారు. స్థల విషయమై ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రణాళిక అభివృద్ధి కమిటీతో సమీక్షించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర మంత్రిగా జమ్మికుంట, హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రులకు రూ.కోటి వ్యయంతో ఆధునిక పరికరాలను సమకూర్చానని చెప్పారు. ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తే కఠిన చర్యలు చర్యలు తీసుకుంటామన్నారు. జమ్మికుంటలోని అంబేడ్కర్ కాలనీ, హౌసింగ్ బోర్డ్ కాలనీ ముంపు ప్రాంతాలను కాపాడతానని, వరదకాలువ నిర్మాణాన్ని చేపడతామన్నారు.

## ఫిబ్రవరి1న బడ్జెట్‌పై సందిగ్ధం

**న్యూఢిల్లీ,జనవరి7 వెలుతురు:**

పార్లమెంట్ బడ్జె సమావేశాలు జనవరి 31 నుంచి ప్రారంభం కానున్నాయి. అలాగే బడ్జెట్ ప్రతిపాదనలను ఫిబ్రవరి1న ప్రవేశ పెడతారు. ఈ ఏడాది కేంద్ర బడ్జెట్ ఫిబ్రవరి 1వ తేదీ ఆదివారం రావడంతో అదే రోజు ప్రవేశపెడతారా? అనే చర్చ జరుగుతోంది. అలా కానట్లయితే 2న ప్రవేశ పెట్టే అవకాశం కూడా ఉంటుంది. అయితే దీనిపై స్పష్టత రావాల్సి ఉంది. వారాంతాల్లో బడ్జెట్ ప్రవేశపెట్టడం కొత్తేమీ కాదు. తొలిసారిగా 2016లో అప్పటి ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ వార్షిక బడ్జెట్‌ను ఆదివారమే ప్రవేశపెట్టారు. ఆ తరువాత 2025లోనూబడ్జెట్‌ను నిర్మలా సీతారామన్ శనివారం ప్రవేశపెట్టారు. 2020లో కరోనా సమయంలోనూ, అంతకు ముందు 2012 మే 13న ఆదివారం పార్లమెంట్ సమావేశం జరిగింది. ఈ లెక్కన పార్లమెంటరీ సంప్రదాయాలను అనుసరిస్తే, ఆదివారం కూడా బడ్జెట్‌ను ప్రవేశపెట్టే అవకాశం లేకపోలేదు. గతంలో కేంద్ర బడ్జెట్‌ను ఫిబ్రవరి చివరిరోజున సమర్పించేవారు. దీనివల్ల బడ్జెట్ ఆమోద ప్రక్రియ ఆలస్యమయ్యేది. దీంతో కొత్త ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికానికి ప్రభుత్వ ఖర్చుల కోసం కన్సాలిడేటెడ్ ఫండ్ నుంచి నిధులను ఉపసంహరించు కునేందుకు వీలుగా పార్లమెంట్ 'ఓట్ ఆన్ అకౌంట్'ను ఆమోదించాల్సి వచ్చేది. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీలు శాఖాపరమైన డిమాండ్లను వివరంగా పరిశీలించిన తరువాత, మిగిలిన సంవత్సరానికి పూర్తి బడ్జెట్‌ను ఆమెదించే వారు. ఇది తీవ్ర జాప్యాలకు దారితీస్తుండ టంతో.. దీన్ని నివారించేందుకు 2017లో అప్పటి ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ బడ్జెట్ తేదీని ఫిబ్రవరి 1కి మార్చారు. దీనివల్ల ఏప్రిల్ 1న ఆర్థిక సంవత్సరం ప్రారంభానికి ముందే అంటే మార్చి 31లోపే బడ్జెట్ ఆమోద ప్రక్రియ పూర్తి చేయడానికి పార్లమెంటుకు తగినంత సమయం లభిస్తుంది. ఈక ÷-రమంలో ఈ యేడాది కూడా ఫిబ్రవరి 1ననే బడ్జెట్ ప్రవేశ పెట్టడానికి అభ్యంతరం ఉండకపోవచ్చు. ఇకపోతే ఇప్పటికే ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ బడస్జెట్ కసరత్తు మొదలు పెట్టారు. వివిధ శాఖలనుంచి నివేదికలు తెప్పించుకున్నారు.

## కెసిఆర్ అప్పలు చేసింది నిజమే



చేయడం గమనార్హం. ఈ రెండు పార్టీల మధ్య విమర్శలు, ప్రతి విమర్శలతో మాటల వేడి బాగా పెరిగింది. తాజాగా బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ బుధవారం హైదబారాద్‌లో కాంగ్రెస్ ప్రభుత్వంతో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రైతుబంధు ఏమైందని ప్రశ్నిస్తే.. లాగులో తొండలు వదులుతాం అంటున్నారని మండిపడ్డారు. ఎప్పటికప్పుడు న్యూఢిల్లీ పోయి కప్పం కట్టి వస్తున్నారని విమర్శించారు. ఢిల్లీలో కప్పం కట్టకపోతే తన పదవి ఉండదని.. ఊడిపోతుందని ముఖ్యమంత్రి రేవంత్‌కి తెలుసునన్నారు. తాను ఆంధ్రప్రదేశ్ వెళ్లి చదువుకుంటే తప్పా.. ఆయన మాత్రం ఆంధ్రాలోని భీమవరంకు చెందిన వ్యక్తిని అల్లుడిగా తెచ్చుకోవచ్చు నంటూ కేటీఆర్ వ్యంగ్యంగా పేర్కొన్నారు. తాను అమెరికాలో బాత్‌రూమ్‌లు కడుక్కుంటున్నానని అన్నారు. మరి అమెరికాలో మీ సోదరుడు జగదీష్ రెడ్డి కూడా ఉన్నాడని.. ఆయన తన ఇంట్లో ఆయనే కడుక్కోవట్లేదా? అంటూ సీఎం రేవంత్‌ను ఈ సందర్భంగా కేటీఆర్ చురకలంటించారు. అమెరికాలో ఎవరింట్లో పనులు వాళ్ళే చేసుకుంటారని.. ఈ విషయం తెలయకుంటే తెలుసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ ఈ సందర్భంగా సూచించారు. ప్రజలు.. మిమ్మల్ని గెలిపించింది ఈ పనికిమాలిన డైలాగుల కోసం కాదని.. పనిచేసి చూపించాలంటూ సీఎం రేవంత్ రెడ్డికి ఆయన స్పష్టం చేశారు. యూరియా బస్తాల కోసం ప్రతి రోజు షాపుల ముందు రైతులు క్యూ కడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. షాపుల్లో యూరియా లేనప్పుడు అందుకోసం రూపొందించిన యాప్‌లు ఏమి చేస్తాయంటూ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. యూరియా అంశంలో యాప్‌ల సమస్య రావడంతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుతం కొత్త డ్రామాకు తెరలేపిందని విమర్శించారు. ఇప్పుడు కొత్తగా మళ్ళీ కార్డులు తీసుకు వస్తామని ప్రభుత్వం చెబుతుందన్నారు.

# అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిది

పాటు, ఇతర పార్టీ ఎమ్మెల్యేలు కూడా మరిన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతున్నారని,అలాగే గతంలో గృహ జ్యోతి కింద మంజూరు చేసిన ఇండ్లను పూర్తి చేయాలని ఇతర పార్టీ ల ఎం ఎల్ ఏ ఏ లు కోరారని,వాటిని కూడా మంజూరు చేసేందుకు ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. గత ప్రభుత్వం కాళేశ్వరం కడితే కమిషన్ వస్తుందని ఆలోచించింది తప్ప పేదవాడికి ఇండ్లు కట్టించలేదన్నారు. అంతేకాక గృహ నిర్మాణ శాఖను అస్తవ్యస్తం చేసిందని అన్నారు. హుజూర్నగర్ లో చేపట్టిన 2160 ఇందిరమ్మ హౌసింగ్ కాలనీని మోడల్ కాలనీగా తీర్చిదిద్దుతామని మంత్రి తెలిపారు. హుజూర్నగర్ రామస్వామి గుట్ట లో చేపట్టిన ఇల్లన్నింటిని ఈ మార్చి 31 నాటికి పూర్తి చేసేందుకు ప్రణాళిక రూపొందించాలని అధికారులకు ఆదేశం ఇచ్చామని, గృహ నిర్మాణ పాలసీ ప్రకారం బహు పేదల నుండి ఇండ్లకు దరఖాస్తులను తీసుకొని మార్చి 31 లోపు వారికి ఇల్లు అప్పగించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. సంక్రాంతి లోపు లేదా ఈ నెలాఖరు నాటికి లబ్ధిదారులను గుర్తించి తుది జాబితా రూపొందించాలని చెప్పారు. హుజూర్నగర్ లోని బడుగు, బలహీన వర్గాల పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. అంతకు ముందు మంత్రి హుజూర్నగర్ ఇందిరమ్మ ఇండ్ల కాలనీ లో ఇండ్ల నిర్మాణాల పై రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి గౌతమ్, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, గృహనిర్మాణ శాఖ అధికారులు,కాంట్రాక్టర్ తో సమీక్షంచారు. ముందుగా మంత్రి ఇళ్ల నిర్మాణానికి ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ మార్చి 31 నాటికి ఇండ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని చెప్పారు. ఇంజనీరింగ్ అధికారులు తక్షణమే క్షత్రస్థాయిలో పరిశీలించి మిగిలిపోయిన



పనులన్నింటిని గుర్తించి పనుల పూర్తికి ప్రతిపాదనలు పంపించాలని, గృహ నిర్మాణాలతోపాటు, రోడ్లు, విద్యుత్, తాగునీరు, వంటి మౌలిక సదుపాయాలన్నీ పూర్తి చేయాలని ఆదేశించారు. హుజూర్నగర్ కాలనీ పూర్తికి ప్రత్యేకంగా ఒక అధికారిని నియమించి ఎప్పటికప్పుడు పురోగతిని పరిశీలించి నిర్దేశించిన సమయంలోగా ఇళ్ల నిర్మాణం పూర్తిచేసేలా చూడాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. మిగిలిపోయిన పనుల పూర్తికి అవసరమైన అంచనాలను రూపొందించి పంపిస్తే ఈ నెల 15లోగా అనుమతులు మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు. అవసరమైతే పనులను విభజించి పూర్తి చేయాలన్నారు. రాష్ట్ర ఇరిగేషన్, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ 2012లో తాను గృహ నిర్మాణ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో హుజూర్నగర్ హౌసింగ్ కాలనీ ని మంజూరు చేయించడం జరిగిందని, ప్రభుత్వ భూమి లేకపోయినప్పటికీ, దేవాదాయ శాఖ భూమి సుమారు 115 ఎకరాలను సేకరించి ప్రభుత్వానికి నిధులు చెల్లించి పనులు ప్రారంభించామని, గత ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 10 సంవత్సరాలలో పూర్తిగా పనులు నిలిపివేసిందని, తాము అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన, ప్రాధాన్య పథకాల కింద గృహ నిర్మాణాలను చేపట్టడం జరిగిందన్నారు. హుజూర్ నగర్ ఇందిరమ్మ ఇండ్ల కాలనీ తెలంగాణలోనే కాకుండా దేశంలో ఏ రాష్ట్రంలో చేపట్టని విధంగా నిరుపేదలకు మోడల్ హౌసింగ్ కాలనీగా నిలుస్తుందని తెలిపారు. హుజూర్నగర్ ఇందిరమ్మ కాలనీలో ఇళ్లకు మెరిట్ ఆధారంగా వెంటనే దరఖాస్తులను తీసుకోవాలని, నిరుపేదలు, ఇండ్లు లేని వారు,నూటికి నూరు శాతం అర్హత ఉన్న వారికే ఇందిరమ్మ ఇండ్లను ఇచ్చేలా ఇందిరమ్మ ఇండ్ల నియమ, నిబంధనల ప్రకారం దరఖాస్థులు తీసుకోవాలని ఆయన జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. హుజూర్నగర్ ఇందిరమ్మ కాలనీలో ఇండ్ల నిర్మాణం తో పాటు, పాఠశాల ,అంగన్వాడి, హెల్త్ సెంటర్ ,కమ్యూనిటీ హాల్, ప్లే గ్రౌండ్ వంటి మౌలిక సదుపాయాలన్ని కల్పిస్తామని తెలిపారు . హుజూర్నగర్ హౌసింగ్ కాలనీ పూర్తికి ఇంజనీరింగ్ అధికారులకు, కాంట్రాక్టర్ కు పూర్తి సహకారం అందిస్తామని ,నాణ్యతతో పనులు పూర్తి చేయాలని మంత్రి అన్నారు. రాష్ట్రంలో సన్న బియ్యంతో పాటు, ఇందిరమ్మండ్లకు మంచి పేరు ఉందని అన్నారు. రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ త్వరలోనే

సూర్యాపేట జిల్లా మఠంపల్లి కి రానున్నట్లు వెల్లడించారు.

మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ సెక్రటరీ గౌతం ,జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ,ఎస్పీ నరసింహ, జిల్లా గృహ నిర్మాణ శాఖ పిడి సిద్దార్థ్, ఆర్డీవో శ్రీనివాసులు, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకు ముందు మంత్రులు రామస్వామి గుట్ట ఇందిరమ్మ కాలనీలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను ,సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ను తనిఖీ చేశారు.

# సంక్రాంతి సందర్భంగా కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్

చెరువుల పరిరక్షణ లక్ష్యంగా నగరంలోని అన్ని చెరువుల వద్ద కైట్ ఫెస్టివల్ కార్యక్రమం జరుగుతుందని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. పర్యాటకం అంటే కేవలం వినోదం కాదు, ఇది రాష్ట్ర ఆర్థిక రంగానికి చుక్కాని. ఇది ప్రత్యక్షంగా, పరోక్షంగా వాణిజ్య కార్యకలాపాలకు ఊతమిస్తూ రెవెన్యూను, విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జిస్తుంది. పర్యాటకం ప్రత్యక్షంగా, పరోక్షంగా వివిధ రంగాలను ప్రభావితం చేస్తుంది. స్థానికులకు ఉద్యోగ, ఉపాధి కల్పనకు అవకాశమిస్తుంది. ప్రపంచాన్ని కొత్తగా చూడటం ఎలాగో నేర్పుతుంది. హోటళ్లు, రవాణా, రిటైల్ షాపులు దీనివల్ల భారీగా లబ్ది పొందుతాయి. అంతేకాదు.'క్రాస్ కల్చరల్ ఇంటరాక్షన్'- అంటే వివిధ సంస్కృతులు, సంప్రదాయాలు, నేపథ్యాలు ఉన్నవారి మధ్య బంధం బలపడేలా చేస్తుందని మంత్రి అభిప్రాయపడ్డారు. పర్యాటకుల కోసం ఏర్పాటు చేసే రహదారులు, ఎయిర్‌పోర్టులు, తాగునీరు, పారిశుద్ధ్య సేవల అభివృద్ధి స్థానిక ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుంది. నూతన పర్యాటక విధానం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రవ్యాప్త సమతుల్య అభివృద్ధి కోసం 27 ప్రత్యేక పర్యాటక ప్రాంతాలను గుర్తించాం అని జూపల్లి అన్నారు. టూరిజం కాంక్లేవ్, గ్లోబల్ సమ్మిట్ ద్వారా 22,324 కోట్ల పెట్టుబడి ఒప్పందాలు జరిగాయి. దీని ద్వారా సుమారు 90,000 ఉద్యోగాల కల్పనే మా లక్ష్యం అన్నారు. బతుకమ్మ ఉత్సవాల్లో 19.44 మీటర్ల అతిపెద్ద బతుకమ్మ, 1,354 మంది మహిళలతో నృత్యం ద్వారా రెండు గిన్నిస్ రికార్డులు సాధించి తెలంగాణ ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేశామన్నారు. మిస్ వరల్డ్ వేడుకలు, గ్లోబల్ సమ్మిట్‌ల నిర్వహణతో తెలంగాణ పెట్టుబడులకే కాదు, వ్యాపారానికి, పర్యటనకు అత్యంత 'సురక్షితమైన రాష్ట్రం' అని నిరూపించాం అన్నారు. మన పండుగలు ప్రపంచ పర్యాటకులను ఆకర్షిస్తున్నాయి. ఈ సంక్రాంతికి 'అతిథి దేవోభవ' అనే ఆత్మీయ సంస్కారంతో ఆతిథ్య రంగం సిద్ధంగా ఉందన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే ఈ ఉత్సవంలో ఇండోనేషియా, ఆస్ట్రేలియా, కెనడా, శ్రీలంక, కంబోడియా, థాయిలాండ్, కొరియా, జపాన్, పోర్చుగల్, వియత్నాం, మలేషియా, ఇటలీ, స్విట్జర్లాండ్, అల్జీరియా, సింగపూర్, రష్యా, ఉక్రెయిన్ / ఫ్రాన్స్ వంటి 19 దేశాలకు చెందిన 40 మంది అంతర్జాతీయ కైట్ ఫ్లయర్స్, అలాగే భారతదేశంలోని 15 రాష్ట్రాల నుండి 55 మంది జాతీయ కైట్ ఫ్లయర్స్ పాల్గొంటారు.రాత్రి వేళ ఆకాశంలో వెలుగులు విరజిమ్మే 'నైట్ ఫ్లయింగ్'కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణ కానుందని అన్నారు. తెలంగాణ స్థానిక సంస్కృతిని ప్రోత్సహించేలా రాష్ట్ర సాంప్రదాయ కళా రూపాలతో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడతాయి. వేదిక వద్ద సుమారు 100 చేనేత, హస్తకళల స్టాల్స్, తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల రుచులతో కూడిన 60 ఫుడ్ కోర్టులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కల్చర్ లాంగ్వేజ్ ఇండియన్ కనెక్షన్స్ సహకారంతో జరిగే ఈ ఉత్సవంలో ఇతర రాష్ట్రాలు, దేశాల నుండి వచ్చి హైదరాబాద్ లో స్థిరపడిన వారు తమ ఇళ్లలో తయారు చేసిన 1,200 కంటే ఎక్కువ రకాల మిఠాయిలనుప్రదర్శిస్తారని అన్నారు. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో జనవరి 16 నుండి 18 వరకు నిర్వహించబడుతుందన్నారు. ఐరోపా దేశాలకు నుంచి వచ్చే ప్రతినిధులతో అంతర్జాతీయ స్థాయి 15 బెలూన్లతో ప్రదర్శన. ఉదయం పూట హైదరాబాద్ శివార్లలో, సాయంత్రం వేళ పరేడ్ గ్రౌండ్స్‌లో 'నైట్ గ్లో బెలూన్స్' ప్రదర్శన ఉంటుందన్నారు. జనవరి 16 / 17 తేదీల్లో గచ్చిబౌలి స్టేడియంలోఅత్యాధునిక డ్రోన్లు, మల్టీ-కలర్ ఎఇడి లైట్లు, గగనతల విన్యాసాలతో ఈ షో సాగనుంది. ఇది భారతీయ సాంస్కృతిక వారసత్వం నుండి ఆధునిక ఆవిష్కరణల వరకు సాగిన ప్రయాణాన్ని ప్రతిబింబిస్తుంది. హైదరాబాద్ - సోమశిల - శ్రీశైలం సర్క్యూట్‌లో పూర్తిస్థాయి హెలీ టూరిజం సేవలు అందుబాటులోకి వస్తాయి. నాగార్జున సాగర్, సోమశిల, బస్వాపూర్ ప్రాంతాలను ప్రపంచ స్థాయి వెడ్డింగ్ డెస్టినేషన్లుగా తీర్చిదిద్దడం లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. హైదరాబాద్‌ను గ్లోబల్ మెడికల్ టూరిజం హబ్‌గా మార్చడానికి ప్రత్యేక సొసైటీ స్థాపన చేస్తున్నామని అన్నారు. పర్యాటకుల భద్రత కోసం 'టూరిస్ట్ పోలీస్' అందుబాటులోకి వస్తుందన్నారు. పర్యాటకం అంటే కేవలం సందర్శన కాదు, అది ఒక అనుభూతి. అది మనల్ని మూసధోరణుల నుంచి బయటపడేలా చేసి, మానసిక వికాసానికి, ఉత్సాహానికి దోహదపడుతుంది. వారసత్వ కట్టడాల పరిరక్షణ, వన్యప్రాణుల సంరక్షణ మా ప్రభుత్వ బాధ్యత. మన పర్యాటకానికి యువత, టెక్కీలు, మీడియా, సెలబ్రిటీలు మరియు ఇన్ఫ్లుయెన్సర్లు రాయబారులుగా మారి... 'తెలంగాణ జరూర్ ఆనా' అంటే తెలంగాణకు తప్పక రండి అనే ఆత్మీయ పిలుపును ప్రపంచానికి చాటాలని కోరుతున్నట్లు వెల్లడించారు. పర్యాటకంపై అధికారులతో మంత్రి సమీక్షించి వివరాలు వెల్లడించారు.

# గోదావరి మిగులు జలాలపై రాజకీయాలు తగవు

వాడుకోవచ్చు. నీటి విషయంలో రాజకీయాలు చేయవద్దని తెలంగాణను కోరుతున్నట్లు వెల్లడించారు. రాజకీయ నేతలు పోటీపడి మాట్లాడటం సరికాదు. అక్కడి ప్రజలు కూడా ఆలోచించాలి. తెలుగు జాతి ఒక్కటే.. ఇచ్చిపుచ్చుకునే ధోరణి ఉండాలి. ఇద్దరి మధ్య విరోధాలు పెరిగి ఆనందించే పరిస్థితి రాకూడదన్నారు. భావోద్వేగాలతో ఆటలు ఆడటం మంచిది కాదు. ప్రజల కోసం రాజకీయాలు చేస్తే మంచిదే. ఆర్టీఎస్‌లో నీళ్లు రాకుంటే జూరాల నుంచి నీళ్లు తెచ్చి మహబూబ్‌నగర్‌కు ఇచ్చాం. దేవాదుల, కల్వకుర్తి నేనే ప్రారంభించా. దేవాదులను మరింత ముందుకు తీసుకెళ్లండి.. ఎవరు వద్దన్నారని సూచించారు. ఈ మధ్య కొందరి మాటలు చూస్తే.. రాజకీయాలు నాకే అర్థం కాలేదు. గోదావరి నదికి ఎగువన దేవాదుల ప్రాజెక్టు ఉంది. దేవాదుల నుంచి నీళ్లు వస్తే పోలవరానికి వస్తాయి. కిందకు వచ్చే నీళ్లకు మీరు అభ్యంతరం చెబితే ఏమైనా అర్థం ఉందా అని ప్రశ్నించారు. ఆరోజు మంజీరాకు నీళ్లు తీసుకెళ్లారు.. అప్పుడు స్వాగతించాం. గోదావరి నదిలో పుష్కలంగా నీళ్లు ఉన్నాయి.. పూర్తి చేసుకోండి. దేవాదులకు మేం ఎప్పుడూ అభ్యంతరం చెప్పలేదు. నీళ్లు పొదుపు చేస్తే తెలంగాణకు కూడా లబ్ది కలుగుతుందని చంద్రబాబు అన్నారు..

మిగిలిన నీరు సాగర్, శ్రీశైలంలో నిల్వ చేస్తే తెలంగాణ కూడా వాడుకోవచ్చు. కృష్ణా నదిలో నీళ్లు తక్కువ ఉన్నప్పుడు పైన ప్రాజెక్టులు కడితే నష్టం. కృష్ణా డెల్టాను కాపాడి గోదావరిని అనుసంధానం చేసుకుంటే ఇబ్బంది ఉండదు. రాయలసీమ ఎత్తిపోతలపై చేసిన వ్యాఖ్యల్లో అర్థం లేదు. అబద్ధాన్ని వందసార్లు చెబితే నిజం అవుతుందని భావిస్తున్నారు. సముద్రంలోకి వెళ్లే నీటిని అడ్డుకుంటే లాభాలు ఉంటాయి..నష్టాలు ఉంటాయన్నారు. గత వైకాపా ప్రభుత్వం వల్లే ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రాజెక్టు పూర్తి కావడానికి ఆరేడు ఏళ్లు ఆలస్యమైంది. ఐఐటీ హైదరాబాద్ నిపుణులు చెప్పాకే దయాఫ్రం వాల్ పాడైందని గత ప్రభుత్వంలోని వారికి తెలిసింది. భవిష్యత్తులో వచ్చే విపత్తులను దృష్టిలో ఉంచుకొని కొత్త దయాఫ్రం వాల్




కడుతున్నాం. ఫిబ్రవరి 15కల్లా డయాఫ్రం వాల్ పూర్తి చేస్తాం అన్నారు. రాయలసీమ ఎత్తిపోతలపై ఇష్టానుసారం మాట్లాడుతున్నారు. అనుమతులు లేని ప్రాజెక్టులు ప్రారంభించి రూ.2వేల కోట్లు ఖర్చు పెట్టారు.

ఎన్జీటీకి రూ.100 కోట్ల జరిమానా కట్టారు. ముచ్చుమర్రి ఇప్పటికే ఉంది.. అక్కడి నుంచి నీళ్లు తెచ్చుకోవచ్చు. వైకాపా పాలనలో జరిగిన అక్రమాలపై దర్యాప్తు జరుగుతోంది. కేవలం దర్యాప్తుల పేరుతోనే కాలయాపన చేస్తే చాలా కాలం పడుతుంది. వైకాపా కుప్పకూల్చిన వ్యవస్థలను గాడిలో పెడుతున్నాం అని సీఎం అన్నారు. వైఎస్ జగన్ పాలనలో జరిగిన వివిధ అక్రమాలపై విచారణకు సుదీర్ఘ సమయం పడుతుంది.. దీనికి సుమారు 30 సంవత్సరాలు పట్టే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు. జగన్ అక్రమాలు ఒకటి, రెండు కాదు.. ఆయన పాలనలో వ్యవస్థలన్నింటినీ కుప్పకూల్చేశారని వ్యాఖ్యానించారు.. అయితే, ఈ కేసులను విచారిస్తూ కాలయాపన చేయలేం అని స్పష్టం చేశారు చంద్రబాబు.. 2019లో ప్రభుత్వం మారిన నాటి నుంచి పోలవరం ప్రాజెక్టుకు అన్ని నష్టాలే జరిగాయి.. ప్రాజెక్ట్ డయాఫ్రమ్ వాల్ కాపాడుకోవడానికి కనీస జాగ్రత్తలు తీసుకోలేకపోయారని మండిపడ్డారు సీఎం చంద్రబాబు.. ఆరు సంవత్సరాల కంటే ముందే ప్రారంభం కావాల్సిన ప్రాజెక్ట్ గత ప్రభుత్వ తప్పిదాలతో మరొక 6 ఏళ్లు ఆలస్యం అవుతుందన్న ఆయన.. బట్రెస్ డ్యామ్ పూర్తయ్యింది.. గ్యాప్ 1 జూన్ కి పూర్తి కావాలని లక్ష్యం పెట్టుకున్నాం.. గ్యాప్ 2 పనులు 2027 జూన్ నాటికి పూర్తి అవుతాయి.. 41.15 మీటర్ల వరకు ప్రాజెక్ట్ జనవరి 2027 నాటికి పూర్తి చేయాలనే లక్ష్యంతో ఉన్నాం అని వెల్లడించారు. మరోవైపు, ప్రాజెక్టులపై అన్యాయం జరుగుతుందని పర్యటనలు చేస్తే నన్ను గతంలో అరెస్ట్ చేశారని గుర్తు చేసుకున్నారు చంద్రబాబు.. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత నాకంటే గౌరవం పొందినవాళ్లు లేరన్నారు చంద్రబాబు.. ఇంకుడు గుంతలు తవ్విస్తే నన్ను ఎగతాళి చేశారు.. కానీ, గ్రౌండ్ వాటర్ రీచార్జ్ కోసం ఎన్నో ప్రయత్నాలు చేశాం.. ఇపుడు గ్రౌండ్ వాటర్ పెరగం చూస్తుంటే ఎంతో సంతృప్తిగా ఉందని అన్నారు.. భూమినే జలాశయంగా చేసుకోవాలి అని సూచించారు.. రైతుల ఆత్మహత్యల మాట్లాడుతూ రాష్ట్రంలో రైతు ఆత్మహత్య చేసుకోవడం కరెక్ట్ కాదు. సమస్యలను తగిన విధంగా పరిష్కరించడం అవసరమని అన్నారు సీఎం చంద్రబాబు. సమావేశంలో జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణలో జర్నలిస్టుల జోలికి వస్తే ఊరుకోం - సుందర్ కల్లూరి

- సంఘాలు కాదు జర్నలిస్టుల సంక్షమమే మాకు ముఖ్యం.
- జర్నలిస్టులను వేరు చేసి చూడడం తగదు.
- చిన్న పత్రికలకు, డిజిటల్ మీడియాకు అక్రిడేషన్ ఇవ్వాలి.
- జీవో 252 ని పునఃసమీక్షంచాలి.



**హైదరాబాద్, జనవరి 07:**
తెలంగాణలోని ప్రతీ జర్నలిస్ట్ కి న్యాయం జరగాలని రిపోర్టర్లు, డెస్క్ జర్నలిస్టులు, చిన్న పత్రికలు, డిజిటల్ మీడియా అంటూ వేరు చేయడం తగదని, జీవో 252 ని పునఃసమీక్షంచాలని, అర్హులైన ప్రతీ జర్నలిస్ట్ కి అక్రిడేషన్ కార్డు ఇవ్వాలని, ప్రభుత్వం నుండి రావాల్సిన సంక్షమ పథకాలన్నీ జర్నలిస్టులకు అందాలని తెలంగాణ జర్నలిస్ట్ సంక్షమ సంఘం ఉపాధ్యక్షుడు సుందర్ కల్లూరి డిమాండ్ చేసారు. తెలంగాణ వ్యాప్తంగా విధి నిర్వహణలో ఉన్నటువంటి జర్నలిస్ట్ ల జోలికి వస్తే మాత్రం ఎంతటి వారైనా సరే ఉపేక్షంచే ప్రసక్తే లేదంటూ హెచ్చరించారు. మీకు జరిగిన ఇబ్బంది మా దృష్టికి తీసుకొస్తే, తెలంగాణ జర్నలిస్టు సంక్షమ సంఘం మీ దగ్గరికి వచ్చి మీకు కొండంత అండగా ఉంటుందని జర్నలిస్టులందరికీ భరోసా ఇచ్చారు. ఈ నేపథ్యంలో మంగళవారం తెలంగాణ జర్నలిస్ట్ సంక్షమ సంఘం కార్యాలయంలో అధ్యక్షుడు ఆనం చిన్ని వెంకటేశ్వర్ రావు అధ్యక్షతన జరిగిన కార్యవర్గ సమావేశంలో ఉపాధ్యక్షుడు సుందర్ కల్లూరి, తెలంగాణ జర్నలిస్టు సంక్షమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌటి రామకృష్ణ, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కీర్తి సంతోష్ రాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వేణుగోపాల్, గ్రేటర్ హైదరాబాద్ నగర ప్రధాన కార్యదర్శి సాయి గౌడ్, తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# హైదరాబాద్ మౌలానా ఉర్దూ యూనివర్శిటీ భూముల స్వాధీనానికి జిల్లా కలెక్టర్ నోటీసులు

- 50 ఎకరాల స్థలాన్ని స్వాధీనం చేసుకుంటామని నోటీసుల్లో కలెక్టర్ పేర్కొనడంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆగ్రహం
- వేల కోట్ల రూపాయల విలువైన వర్శిటీ భూములను అమ్మి దోచుకోవాలనుకుంటున్నారా?
- కనీస సౌకర్యాలు కల్పించడం చేతగాని ప్రభుత్వం విద్యా సంస్థల భూములను అమ్ముకోవాలనుకుంటోంది
- విద్యా సంస్థల జోలికొస్తే ఖబడ్దార్ అంటూ సర్కార్ కు అల్టిమేటం





- రాష్ట్రవ్యాప్తంగా అన్యాక్రాంతమైన అనేక ప్రభుత్వ భూములున్నాయి
- పాతబస్తీలో సల్కం చెరువును కబ్జా చేసి విద్యా వ్యాపారం చేస్తున్న ఒవైసీపై చర్యలేవి?
- వాటిని స్వాధీనం చేసుకుని ప్రజోపయోగ అవసరాలకు ఎందుకు ఉపయోగించడం లేదు
- విద్యార్థుల భవిష్యత్ అవసరాలకు ఉపయోగపడే వర్శిటీల, విద్యా సంస్థల భూములపై కన్నేయడం సిగ్గు చేటు
- తక్షణమే సర్కార్ తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి
- లేనిపక్షంలో విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం

కరీంనగర్ వెలుతురు జనవరి 07:

# దేశసేవకు నిలువెత్తు నిదర్శనం కేరళ డీజీపీ చంద్రశేఖర్ రావాడాని మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు, డా . రేఖ బోయలపల్లి




**కేరళ వెలుతురు జనవరి 07:**
కేరళ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌గా విధులు నిర్వహిస్తున్న చంద్రశేఖర్ రావాడా ని తిరువనంతపురం డీజీపీ కార్యాలయంలో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు డా. రేఖ బోయలపల్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా తన సమర్థవంతమైన, నిబద్ధతతో కూడిన పోలీస్ సేవల ద్వారా విశేష గుర్తింపు పొందిన చంద్రశేఖర్ రావాడా గారి సేవలను ఆమె అభినందించారు. కఠినమైన పరిస్థితుల్లోనూ చట్టపాలన, ప్రజా భద్రత, వృత్తి నైతికతలను కాపాడుతూ ఆయన చేసిన సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన వ్యక్తిగా, దేశవ్యాప్తంగా అత్యున్నత స్థాయిలో బాధ్యతలు నిర్వర్తిస్తూ గౌరవాన్ని సంపాదించడం ప్రతి తెలుగువారికి గర్వకారణమని డా. రేఖ బోయలపల్లి అన్నారు. అలాగే నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా ఆయన సేవలు మరింత విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షంచారు.

# బీజేపీ డబుల్ ఇంజిన్ పాలనలో నీటి కూడా భద్రత లేని పరిస్థితి

- మధ్యప్రదేశ్‌లో జల్ జీవన్ మిషన్ వైఫల్యంపై మహిళా కాంగ్రెస్ తీవ్ర ఆందోళన
- డా. రేఖ బోయలపల్లి ఉపాధ్యక్షురాలు తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్

**హైదరాబాద్ వెలుతురు జనవరి 07:**
మధ్యప్రదేశ్ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ 22 ఏళ్లుగా పాలన కొనసాగిస్తున్నప్పటికీ, ప్రజలకు కనీస అవసరమైన సురక్షత త్రాగునీరు అందించడంలో పూర్తిగా విఫలమైందని మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు డా. రేఖ బోయలపల్లి అన్నారు. దేశవ్యాప్తంగా నరేంద్ర మోదీ ప్రభుత్వం 12 ఏళ్ల పాలన అనంతరం కూడా, మధ్యప్రదేశ్‌లో త్రాగునీరు ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారడం తీవ్ర ఆందోళనకరమని ఆమె పేర్కొన్నారు. జనవరి 4, 2026న విడుదలైన జల్ జీవన్ మిషన్ నివేదికను ఉదహరిస్తూ, మధ్యప్రదేశ్ గ్రామీణ ప్రాంతాల్లో 36.7 శాతం త్రాగునీరు మనుషులు తాగడానికి అనర్హంగా ఉందని ఆమె తెలిపారు. ఆ నీటిలో బాక్టీరియా, హానికర రసాయనాలు, విషపదార్థాలు ఉన్నట్లు నివేదిక స్పష్టం చేస్తోందని చెప్పారు. ఈ కలుషిత నీటి కారణంగా విరేచనాలు, ఫ్లోరోసిస్, పిల్లల్లో ఎదుగుదల లోపం వంటి జలజనిత వ్యాధులు పెరుగుతున్నాయని, పూర్తిగా నివారించగల మరణాలు చోటుచేసుకోవడం పాలనా వైఫల్యానికి నిదర్శనమని డా. రేఖ బోయలపల్లి అన్నారు. ఇది సాధారణ పరిపాలనా లోపం కాదని, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే నేరపూరిత నిర్లక్ష్యమని ఆమె విమర్శించారు. ప్రజలకు సురక్షత త్రాగునీరు అందించడం రాజ్యాంగబద్ధమైన బాధ్యత అని, ఆ బాధ్యతను విస్మరించిన మోదీ ప్రభుత్వం మరియు బీజేపీ పాలన దీనికి పూర్తి బాధ్యత వహించాలని ఆమె డిమాండ్ చేశారు. జల్ జీవన్ మిషన్ ప్రజల జీవన రక్షణ కోసం ఉండాల్సిన పథకమని, కానీ బీజేపీ పాలనలో అది ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారిందని ఆమె వ్యాఖ్యానించారు. తక్షణమే రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు స్పందించి కలుషిత నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని మహిళా కాంగ్రెస్ డిమాండ్ చేసింది.



# ఫిబ్రవరి 1 నుంచి 20 రోజుల పాటు మిషన్ భగీరథ సమ్మర్ స్పెషల్ డ్రైవ్

- మంత్రి సీతక్క ఆదేశాల మేరకు మిషన్ భగీరథ చర్యలు
- ప్రతి రోజు ఎమ్మెల్యేల వాట్స్ యాప్ కు నియోజకవర్గాల్లో మంచి నీటి సరఫరా వివరాలు

**హైదరాబాద్ వెలుతురు జనవరి 07:**
రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్.డబ్ల్యూ.ఎస్ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు గ్రామీణ ప్రాంతాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వచ్ఛమైన, నిరంతర తాగు నీటి సరఫరా అందించే దిశగా మిషన్ భగీరథ విభాగం యుద్ధప్రాతిపదికన చర్యలు చేపడుతోంది. ఇటీవల గ్రామీణ తాగునీటి విభాగం పై సమీక్ష నిర్వహించిన మంత్రి సీతక్క ముందస్తుగానే వేసవి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని 2026 ఫిబ్రవరి 1 నుంచి 20 రోజుల పాటు ప్రత్యేక సమ్మర్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించేందుకు మండల స్థాయి బృందాలతో సమగ్ర కార్యాచరణ ప్రణాళికను మిషన్ భగీరథ అధికారులు రూపొందించారు. జలాశయాల నీటి మట్టాలను ప్రతిరోజూ పర్యవేక్షంచడం, ప్రభుత్వం నిర్ణయించిన కనీస డ్రా డౌన్



లెవల్స్‌ను పాటించేలా చర్యలు తీసుకుంటున్నారు. బల్క్ నీటి సరఫరాకు ఆటంకాలు కలగకుండా పైప్‌లైన్ లీకేజీలను గుర్తించి 24 గంటల్లో మరమ్మతులు పూర్తి చేసే విధంగా చర్యలు చేపడుతున్నారు. నీటి శుద్ధి కేంద్రాల్లో అవసరమైన గ్యాస్ క్లోరిన్, లిక్విడ్ క్లోరిన్, పాలీ అల్యూమినియం క్లోరైడ్ వంటి రసాయనాలను మూడు నెలలకు సరిపడా ముందుగానే సమకూర్చుకుంటున్నారు. ప్రతి రోజు నీటి నాణ్యత పరీక్షలు నిర్వహించి సరఫరా కొనసాగిస్తున్నారు. మంత్రి సీతక్క ఆదేశాల మేరకు ఎమ్మెల్యేలకు వారి నియోజకవర్గాల్లో ప్రతి రోజూ మంచి నీటి సరఫరా వివరాలను వాట్స్ యాప్ ద్వారా తెలియ పరుస్తూ ఎక్కడా ఏలాంటి సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. గ్రిడ్ సరఫరాకు అంతరాయం ఏర్పడిన సందర్భంలో తాగునీటి సమస్య తలెత్తకుండా స్థానిక వనరులౌచేతి పంపులు, సింగిల్ ఫేజ్ మోటార్లు, బావులు పూర్తిస్థాయిలో వినియోగించేలా గ్రామాల వారీగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేశారు. అవసరమైన చోట మరమ్మతులు పూర్తి చేసి వాటిని అందుబాటులోకి తెస్తున్నారు. మంత్రి సీతక్క ఆదేశాల మేరకు బల్క్ సరఫరాపై రోజువారీ పర్యవేక్షణ, ఉదయం 9.30 గంటలకు టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి సమస్యలు తలెత్తిన గ్రామాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తున్నట్లు మిషన్ భగీరథ ఈఎన్ సీ కృపాకర్ రెడ్డి తెలిపారు. తాగునీటికి సంబంధించిన ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక సెల్ పనిచేస్తుండగా, 24ఇ7 టోల్ ఫ్రీ నెంబర్ 1916 ద్వారా వచ్చిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించి చర్యలు తీసుకుంటున్నామన్నారు. గ్రామీణ ప్రజలకు వేసవిలోనూ ఎలాంటి తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చూడడమే ప్రభుత్వ లక్ష్యమని, మంత్రి సీతక్క సూచనల మేరకు మిషన్ భగీరథ విభాగం పూర్తి స్థాయిలో అప్రమత్తంగా పనిచేస్తోందని స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ అగ్రనాయకులు రాహుల్ గాంధీ పై మాజీ మంత్రి కేటీఆర్ ఉపయోగించిన భాష పై మంత్రి పొన్నం ప్రభాకర్ ఫైర్

**హైదరాబాద్ వెలుతురు జనవరి 07:**



రాహుల్ గాంధీ గారినీ ఆ భాష లో విమర్శిస్తున్నారంటే కేటీఆర్ అసహనం పరాకాష్ట కి చేరింది.. అసహనం లో మీ ఓపికను కోల్పోయి మీ ఓటముల పరంపర కొనసాగుతున్న సందర్భంలో రాహుల్ గాంధీ గారిని విమర్శించడం ద్వారా పెద్దోడు అయిత అనుకుంటున్నావ్ రాహుల్ గాంధీ గారి కుటుంబం త్యాగాల కుటుంబం.. స్వేచ్ఛ,స్వాతంత్ర్యం కోసం , అనంతరం దేశ ఐక్యత కోసం ప్రాణాలర్పించిన కుటుంబం.. రాహుల్ గాంధీ గారి మనసు కి సంబంధించిన విషయంలో ఇటువంటి భాషా వాడివి గొప్ప వాడివి కావు.. నీ యొక్క గౌరవాన్ని పోగొట్టుకుంటున్నావ్ కేటీఆర్ రాహుల్ గాంధీ గారిని ఈవిధంగా విమర్శించడం మానుకో రాజకీయాల్లో విమర్శలు ,ప్రతి విమర్శలు ఉంటాయి.. కానీ ఈవిధంగా భాషను ఉపయోగించి మీకు ఉన్న అసహనాన్ని ఫ్రస్టేషన్ చూపించే ప్రయత్నం చేస్తున్నారు దానిని మానుకోవాలి.. జాగ్రత్త.. రాహుల్ గారిని ఈవిధంగా విమర్శిస్తే ప్రజలే మీకు బుద్ధి చెబుతారు. ఇప్పటికే ప్రజలు అనేకసార్లు బుద్ధి చెప్పారు కేటీఆర్ అని హెచ్చరిస్తున్న..

# ఎల్ఐసీ కొత్త ప్లాన్: ఒకసారి కడితే జీవితాంతం ఆదాయం..!




**హైదరాబాద్ వెలుతురు జనవరి 07:**
ప్రభుత్వ రంగ బీమా దిగ్గజం లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ూ×జ) సరికొత్త బీమా పాలసీ 'జీవన్ ఉత్సవ్'ను అందుబాటులోకి తెచ్చింది. పొదుపు, బీమా కోరుకునే వారి కోసం సింగిల్ ప్రీమియం ఆప్షన్‌తో దీన్ని లాంచ్ చేసింది.



# సంపాదకీయం.. ప్రపంచ మనుగడకు సవాల్‌గా ట్రంప్ !

అమెరికా ఇతర దేశాల మీద దాడిచేస్తే...కారణాలు ఉంటాయి. కానీ ఇతర దేశాలు దాడి చేస్తే అది తప్పంటాడు. ఎవరి కారణాలు వారికి ఉంటాయి. అయితే ట్రంప్ రెండోసారి అధ్యక్షుడు అయ్యాక టెంపరితనం పెరిగింది. ప్రపంచంలో పెద్దన్న పాత్ర పోషించాలని చూస్తున్నారు. సామ్రాజ్యవాద విస్తరణ కాంక్ష కనిపిస్తోంది. తన కనుసన్నల్లో అన్ని దేశాలు నడవాలన్న నిరంకుశ రాజరికం కనిపిస్తోంది. ఏ దేశం కూడా తన కనుసన్నల్లోనే నడవాలను హుంకరిస్తున్నారు. పన్నుల టారిఫ్‌లతో విరుచుకు పడుతున్నారు. మొత్తంగా రెండురకాలుగా ట్రంప్ ప్రపంచాన్ని గిప్పిట్లో పెట్టుకోవాలని చూస్తున్నారు. చెప్పినట్లు వింటే టారిఫ్‌ల బాదుడు ఉండదు. చెప్పినట్లు వినకుంటే టారిఫ్‌లు విధిస్తున్నారు. ఈ క్రమంలో చైనా,భారత్ వంటి దేశాలపై పన్నులతో విరుచుకు పడుతున్నారు. ఇలా కాని పక్షంలో బడిత ఉన్నోడిదే బర్రె అనే సామెతలో వెనిజువెలా లాంటి దేశాలపై సైనిక దాడికి దిగుతున్నాడు. ఇప్పటికే ఇరాన్, ఖతార్, సిరియాలపై విరుచుకుపడి బాంబులు వేశారు. వెనెజువెలాను తామే పాలిస్తామని చెప్పడం ఏరకమైన న్యాయం అన్నది అర్థం కాదు. ప్రపంచంలో సైనిక పాటవశక్తి ఉంటే ఏ దేశం మీదయినా దాడి చేయవచ్చా అన్న సందేహాలు వస్తున్నాయి. అలా అయితే మన దేశం నుంచి విడిపోయిన పాక్, బంగ్లా దేశ్‌లపై మనం కూడా దాడి చేసి భారత్‌లో కలిపేసుకుని, అఖండ భారత్ కలను సాకారం చేసుకోవచ్చు. అందుకు కొన్నిదేశాల మద్దతు అంటే, అమెరికాను ఎదిరించే దేశాల మద్దతు కూడగడితే చాలన్నమాట. భారత్‌లో ఉగ్రవాదులను ఉసిగొల్పుతున్న పాక్‌కు బుద్ధి చెప్పేందుకు దాడి చేస్తే అడ్డుకోవాలని ట్రంప్ చూశారు. తానే పాక్, భారత్ యుద్ధాన్ని ఆపానని అంటాడు. ఉక్రెయిన్, రష్యాల మధ్య యుద్ధం వద్దని పెత్తనం చెలాయిస్తున్నారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లు చేయవద్దని అంటాడు. ఇలా ట్రంప్ తన తలకెక్కిన అహంకారంతో వ్యవహరిస్తున్నాడు. నిజానికి ఇప్పుడు భారత్ బంగ్లాదేశ్‌పై దాడి చేయాలి. అక్కడ మైనార్టీ హిందువులను ఊచకోత కోస్తున్నందుకు కలగచేసుకోవాలి. కానీ ఇది అంతర్జాతీయ సమస్య అవుతుంది. అదే అమెరికా వెనెజువెలాపై దాడిచేసి, ఆ దేశ అధ్యక్షుడిని పట్టుకుని వెళితే ఏ దేశం కూడా అడ్డుకోలేక పోయింది. దీంతో లాటిన్ అమెరికాలోని వెనిజులా ప్రస్తుతం ఒక విచిత్ర పరిస్థితిలో ఉంది. జనవరి మూడవ తేదీన రాజధాని కారకాస్ పై దాడి చేసిన అమెరికా నిద్రలో ఉన్న అధ్యక్షుడు మదురో, ఆయన సతీమణి సిసిలీ ఫ్లోర్స్‌ను కిడ్నాప్ చేసి ఏకంగా అ÷-ఎరికాకే తీసుకుపోయింది. నార్కో టెర్రరిస్టు అని అభియోగం మోపి న్యూయార్క్ కోర్టులో ప్రవేశపెట్టింది. తాను వెనిజులా అధ్యక్షుడినని, ఎలాంటి నేరం చేయలేదని మదురో కోర్టులో చెప్పాడు. తదుపరి ఏం జరుగుతుందో తెలియదు. తామే వెనిజులాను నడిపిస్తామని ట్రంప్ ప్రకటించాడు. అంతర్జాతీయ సంస్థలు ఏం చేస్తున్నాయో తెలియడం లేదు. ఉపాధ్యక్షురాలిగా ఉన్న డెల్సీ రోడ్రిగజ్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టాక తమకు సహకరించకపోతే



మదురో కంటే ఎక్కువగా అనుభవించాల్సి వస్తుందని ట్రంప్ ఆమెను కూడా బెదిరించాడు. అయితే అంతర్జాతీయంగా వస్తున్న సమాచారం మేరకు . వెనిజులా లోని చమురు నిక్షేపాలను ఆక్రమించుకోవడం అమెరికా ఎత్తుగడగా ఉంది.. అమెరికా చర్యను ఐరాస ఖండించింది. మదురోను ఎలా పట్టుకున్నారు, అందుకు అనుసరించిన పద్ధతేమిటి అనే అంశాలు ఎలా ఉన్నా ఐక్యరాజ్య సమితి జోక్యం చేసుకోవాల్సిన అవసరం మాత్రం ఉంది. దీనిపై ప్రపంచ దేశాలను కూడాగట్టాల్సి ఉంది. ముదురో అపహరణ సమయంలో జరిగిన ప్రతిఘటనలో 80 మంది మరణించారని, వారిలో 32 మంది క్యూబన్లు ఉన్నట్లు వార్తలు వచ్చాయి. రెండో ప్రపంచ యుద్ధానికి ముందు జర్మన్ నియంత అడాల్ఫ్ హిట్లర్ కూడా యూదుల మారణకాండకు పాల్పడ్డాడు. నరమేధం సృష్టించాడు. గ్యాస్ ఛాంబర్‌లు పెట్టి లక్షల మందిని పొట్టన పెట్టుకున్నాడు. అనేక దేశాలను ఆక్రమించుకుంటూ పోయినా ప్రజాస్వామిక ముసుగు వేసుకున్న దేశాలేవీ అడ్డుకోలేదు. అప్పట్లో అమెరికా ఆయుధాలు కూడా అందించింది. అయితే రష్యా అధినేత స్టాలిన్ నాయకత్వంలో ప్రతిఘటించిన తరవాతనే హిట్లర్ ఆత్మహత్య చేసుకొని దిక్కులేని చావు చచ్చాడు. ఇండియాలో కూడా బ్రిటిషర్లు ఇలాగే వ్యవహరించాలరు. అంతకు ముందు మొగలులు కూడా దాడులు చేసి హిందూ ఆలయాలను ధ్వంసం చేసి ప్రజలను ఊచకోత కోశారు. మతమార్పిళ్లు చేశారు. తెలంగాణలో నైజాం నిరంకుశ రజాకార్లు కూడా ప్రజలను ఊచకోత కోశారు. ఇవన్నీ కూడా హిట్లర్‌ను మించి జరిగాయి. కాశ్మీర్‌లో మారణహోమం చూశాం. మతమార్పిళ్లు చూశాం. ఊచకోతలు చూశాం. ఇకపోతే దేశాన్ని ముక్కలు చేసేలా బ్రిటిషర్లు కుట్రలు చేశారు. అయితే ఇప్పుడు ప్రపంచ వ్యవస్థ మారంది. ఆధునిక ప్రపంచంలో ఇటీవల ఉక్రెయిన్‌పై రష్యా దాడిని, ఇప్పుడు వెనిజువెలాపై అమెరికా దాడిని చూస్తున్నాం. ఈ రెండు దేశాలు సైనికంగా బలంగా ఉండడంతో తమను ఎవరేమీ చేయలేరన్న ధీమాతో దాడులకు తెగించారు. చరిత్రను చూస్తే ప్రజాస్వామ్యం, మానవ హక్కుల గురించి ప్రపంచానికి నిత్యం నీతిసూత్రాలను బోధించే అమెరికా అడుగడుగునా వాటిని ఉల్లంఘించడం చూస్తున్నాం. తమ దారికి రాని వారిని ఏం చేస్తామో ఇది ప్రారంభం మాత్రమే అని మదురో అపహరణ తరువాత ట్రంప్ చెప్పాడంటే రానున్న రోజుల్లో ఇంకా ఎన్ని దాడులు చూడాల్సి వస్తుందో, ప్రపంచానికి ఎలాంటి ముప్పురానుందో అన్నది ప్రపంచ దేశాలు ఆలోచించాల్సి ఉంది. ఇప్పుడు డోనాల్డ్ ట్రంప్ రూపంలో ఉన్న అమెరికన్ ఫాసిస్టు శక్తిని నిలువరించేది ఎవరనేదే కాలమే చెప్పాలి. తమ తదుపరి లక్ష్యం మెక్సికో, కొలంబియా, క్యూబా అని కూడా ట్రంప్ చెప్పాడు. ట్రంప్ సామ్రాజ్య విస్తరణ కాంక్ష వెనిజులా ఉదంతం స్పష్టం చేసింది. అంతకు ముందు డెన్మార్క్ స్వయంపాలిత గ్రీన్‌లాండ్ తమకు కావాలని చెప్పిన సంగతి తెలిసిందే. అది కూడా త్వరలోనే స్వాధీనం చేసుకునేదాకా వదిలేట్టుగా లేదు. కెనడాను కూడా ఇలాగే బెదరించాడు. ఏది కావాలంటే దాన్ని స్వాధీనం చేసుకొనే ట్రంప్ తరహా సామ్రాజ్యవాదం ముదరితే మళ్లీ బ్రిటిష్ తరహా సామ్రాజ్యం అమెరికా ప్రారంభిస్తుందా అన్న ఆందోళన కలుగుతోంది.

## గ్రీన్‌ల్యాండ్‌ను స్వాధీనానికి ఎత్తుగడలు

**- పావులు కదుపుతున్న ట్రంప్**



**వాషింగ్టన్,జనవరి7( వెలుతురు):**

వెనిజులా అధ్యక్షుడు మదురోను నిర్బంధించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తాజాగా గ్రీన్‌ల్యాండ్‌ను స్వాధీనం చేసుకునేందుకు యత్నిస్తున్నారు. గ్రీన్‌ల్యాండ్‌ను స్వాధీనం చేసుకునేందుకు అవసరమైన ఎంపికలపై అధ్యక్షుడు ట్రంప్, ఆయన బృందం చర్చిస్తోందని వైట్‌హౌస్ మంగళవారం ప్రకటించింది. లక్ష్యాన్ని సాధించేందుకు 'మిలటరీ'ని ప్రయోగించడాన్ని కూడా పరిశీలిస్తున్నట్లు తెలిపింది. ఆర్కిటిక్ ప్రాంతంలో ప్రత్యర్థులను అడ్డుకునేందుకు గ్రీన్‌ల్యాండ్‌ను స్వాధీనం చేసుకోవడం అమెరికా జాతీయ భద్రతా ప్రాధాన్యతగా ట్రంప్ భావిస్తున్నారని జాతీయ మీడియా ప్రశ్నలకు ప్రతిస్పందనగా వైట్‌హౌస్ ఒక ప్రకటనలో తెలిపింది. గ్రీన్‌ల్యాండ్‌ను స్వాధీనం చేసుకునే మార్గాల గురించి ఓవల్ కార్యాలయంలో చర్చలు కొనసాగుతున్నాయని మరియు సలహాదారులు వివిధ మార్గాలపై చర్చిస్తున్నారని అమెరికా సీనియర్ అధికారి తెలిపారు. గ్రీన్‌ల్యాండ్‌కు మద్దతుగా నాటో నేతలు చేసిన ప్రకటనలపై ట్రంప్ భయపడటం లేదని అన్నారు. గ్రీన్‌ల్యాండ్‌ను అమెరికా కొనుగోలు చేయడం లేదా ఆ భూభాగంతో స్వేచ్ఛా అనుబంధ ఒప్పందం (సిఒఎఫ్‌ఎ) ఏర్పరుచుకోవడం కూడా ఉందని పేరు వెల్లడించేందుకు నిరాకరించిన ఒక అధికారి తెలిపారు. సిఒఎఫ్‌ఐ ఒప్పందం గ్రీన్‌ల్యాండ్‌ను అమెరికాలో భాగం చేయాలనే ట్రంప్ లక్ష్యాన్ని నెరవేరుస్తుందని అన్నారు. వెనిజులా అధ్యక్షుడు మదురోను నిర్బంధించిన అనంతరం గ్రీన్‌ల్యాండ్‌పై సుమారు రెండు నెలల్లో నిర్ణయం ప్రకటిస్తానని ట్రంప్ ఆదివారం వెల్లడించిన సంగతి తెలిసిందే.

## హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

**- 'బాకీ కార్డుల'ను ఆవిష్కరించిన శ్రీనివాసగౌడ్**



**మహబూబ్‌నగర్,జనవరి7( వెలుతురు):**

మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ మండల కేంద్రంలో మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ 'బాకీ కార్డుల'ను ఆవిష్కరించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చాక అమలు చేయకుండా విఫలమైనదని ఆరోపించారు. మహిళలకు, వృద్ధులకు, వికలాంగులకు పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకాల ద్వారా ఆర్థిక సహాయం, విద్యార్థులకు స్కూటీలు, రైతులకు రైతు భరోసా సహాయం మరియు రుణమాఫీ చేయకుండా ప్రజలకు బాకీ పడిందన్నారు. ఇచ్చిన మాట తప్పిన కాంగ్రెస్ నాయకులను ఎక్కడిక్కడ నిలదీయాలన్నారు. ఈ బాకీలు ఎప్పుడూ చెల్లిస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. ప్రజల పక్షాన బీఆర్‌ఎస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## స్వీయ రాజకీయ అశ్వత్వంతో కవితమ్మ రేపు పార్టీ పెడితే తెలంగాణ ప్రజలు ఆశీర్వదిస్తారా?



**మన్నారం నాగరాజు.**

సామాజిక రాజకీయ విశ్లేషకులు.

తెలంగాణ రాజకీయాలను దగ్గర నుంచి గమనించే వారికి ఒక విషయం స్పష్టంగా అర్థమవుతోంది. ఇది కేవలం అధికార మార్పుల రాజకీయ కాలం కాదు. ఇది ప్రజల ఆత్మపరిశీలన కాలం. ఉద్యమంతో రాష్ట్రం తెచ్చుకున్న ప్రజలు, పాలన చూసి మౌనంగా ఉండిపోయిన దశ దాటిపోయారు. ఇప్పుడు ప్రశ్నించే దశ మొదలైంది. ఎవరు ఉన్నారు? ఎవరు లేరు? ఎవరు మాట్లాడుతున్నారు? ఎవరు మౌనంగా ఉన్నారు? అన్నదే ప్రజల ముందున్న ప్రధాన కొలమానం.ఈ నేపథ్యంలో, కవితమ్మ పాత్రను కేవలం ఒక నాయకురాలిగా కాదు, ఒక రాజకీయ పరిణామంగా చూడాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే ఆమె ఇప్పుడు మాట్లాడుతున్న తీరు, ప్రశ్నిస్తున్న అంశాలు, తిరుగుతున్న ప్రాంతాలు, ఎదుర్కొంటున్న విమర్శలు, ఇవన్నీ సాధారణ రాజకీయ వ్యాయామం కాదనే భావన ప్రజల్లో బలపడుతోంది.

ఇప్పటి వరకు తెలంగాణ రాజకీయాల్లో కుటుంబ రాజకీయాలంటే ఒక రకమైన నిరాశ. అదే కుటుంబం నుంచి వచ్చినా, ఆ కుటుంబానికే, ఆ పార్టీ నాయకత్వానికే ప్రశ్నలు వేస్తున్న నాయకురాలుగా, ఈ విరుద్ధతే కవితమ్మ చుట్టూ చర్చకు కారణమవుతోంది. తండ్రి అయినా, అన్న అయినా,హరీష్ రావు అయినా సంతోష అయినా , పార్టీ పెద్దలైనా ఉ ప్రజలకు జరిగిన అన్యాయం విషయమై నిలదీస్తున్నప్పుడు, ఆమె మాటలకు ప్రత్యేక బరువు వస్తోంది.

నిత్యం ప్రజల మధ్య తిరుగుతుందన్న మాట రాజకీయాల్లో కొత్తది కాదు. కానీ ఇప్పుడు అది ఖాళీ నినాదంగా కాకుండా, ప్రజలు ప్రత్యక్షంగా చూస్తున్న వాస్తవంగా మారింది. ఒక రోజు హైదరాబాద్, ఇంకో రోజు ఉత్తర తెలంగాణ, మరో రోజు దక్షిణ తెలంగాణ సమస్య ఏదైతే ఉందో, అక్కడే ఉండి మాట్లాడే ప్రయత్నం కనిపిస్తోంది. ఇది ఫోటో అవకాశాల రాజకీయమా? లేక నిజమైన రాజకీయ ఉద్దేశమా? అన్న సందేహం సహజమే. కానీ ప్రజలు ఇప్పుడు మాటల్ని కాదు, పునరావృతాన్ని గమనిస్తున్నారు. ఒకే అంశాన్ని ఒకే తీరుగా, వేదిక మారినా నిలబడుతూ మాట్లాడటం అదే నమ్మకానికి తొలి మెట్టు.ఇక్కడే ప్రశ్న మొదలవుతుంది. రేపు కవితమ్మ పార్టీ పెడితే తెలంగాణ ప్రజలు ఆశీర్వదిస్తారా? ఈ ప్రశ్నకు సమాధానం ఆమె కుటుంబ పేరు వల్లా, గత అధికార అనుభవం వల్లా కాదు. పూర్తిగా ప్రజల ప్రస్తుత మూడ్‌పై ఆధారపడి ఉంటుంది.తెలంగాణ ప్రజలు ప్రస్తుతం మూడు భావోద్వేగాల మధ్య ఊగిసలాడుతున్నారు. ఒకటి ఉ గత పాలనపై అసంతృప్తి. రెండు ఉ ప్రస్తుత పాలనపై అయోమయం. మూడు ఉ భవిష్యత్‌పై అనిశ్చితి. ఈ మూడు కలిసి ఒక రాజకీయ శూన్యతను సృష్టించాయి. ఆ శూన్యతలో ఎవరు నడిచివస్తారు? ఎవరు నింపుతారు? అన్నది కీలక ప్రశ్న.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్నా, ప్రజల్లో ఉత్సాహం కన్నా ప్రశ్నలే ఎక్కువగా వినిపిస్తున్నాయి. హామీలు ఉన్నాయి. ప్రకటనలు ఉన్నాయి. కానీ రోజువారీ జీవితంలో మార్పు ఎక్కడ? గ్రామాల్లో నీటి సమస్యలు, పట్టణాల్లో ఉద్యోగ సమస్యలు, యువతలో భవిష్యత్ భయం, రైతుల్లో ఆదాయ అనిశ్చితి , ఇవన్నీ అలాగే ఉన్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్‌ను ప్రశ్నించడమే కాదు, సరైన ప్రశ్నలు వేస్తున్నారా లేదా అన్నదే నాయకత్వాన్ని నిర్ణయిస్తోంది.కవితమ్మ ఇక్కడే ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకుంటోంది. ఆమె ప్రశ్నలు ఒక పార్టీ పరిమితుల్లో ఉండటం లేదు. అధికారంలో ఉన్నప్పుడు తన పార్టీని ప్రశ్నిస్తోంది. అధికారంలో లేని సమయంలో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తోంది. ఇది రాజకీయంగా ప్రమాదకరమైన దారి. కానీ అదే ప్రజలకు నిజాయితీగా కనిపించే దారి కూడా.

ఇప్పటి రాజకీయాల్లో ప్రజలు కోరుకుంటున్నది ఎవరు గెలుస్తారు అన్నది కాదు. ఎవరు నిలబడతారు అన్నదే. ప్రతి ఎన్నికలో పార్టీలు మారతాయి. కానీ ప్రజల సమస్యలు మారవు. వాటి చుట్టూ నిలబడే నాయకులు ఎంతమంది? అన్నదే అసలు లెక్క.

కవితమ్మ కొత్త పార్టీ పెడితే ఆమె ముందు పెద్ద సవాళ్లు ఉంటాయి. పార్టీ పేరు కన్నా ముందు పార్టీ ఉద్దేశం ఏమిటన్నదే ప్రజలు అడుగుతారు. ఇది కేవలం మరో ప్రాంతీయ పార్టీనా? లేక రాజకీయ విలువల పునర్నిర్మాణ ప్రయత్నమా? అన్న ప్రశ్నకు స్పష్టమైన సమాధానం ఇవ్వాల్సి ఉంటుంది.

తెలంగాణలో ప్రజలు మహిళా నాయకత్వానికి వ్యతిరేకులు కారు. కానీ నామమాత్రపు మహిళా ప్రతినిధిత్వానికి మాత్రం విసుగుపడ్డారు. మహిళ అనే గుర్తింపు కాదు, నాయకత్వ సామర్థ్యం కావాలి. నిర్ణయాలు తీసుకునే ధైర్యం కావాలి. ఆ ధైర్యాన్ని కవితమ్మ చూపించగలిగితే, ఆమెకు మహిళలే కాదు, పురుషులూ అండగా నిలుస్తారు.బీసీలు, దళితులు, గిరిజనులు ఉ ఈ వర్గాలకు ఇప్పుడు ఇంకో నాయకుడు కావాలని లేదు. తమ జీవితాల్లో స్పష్టమైన మార్పు తీసుకువచ్చే రాజకీయ దృష్టికోణం కావాలి. మాటల్లో సామాజిక న్యాయం కాదు, విధానాల్లో సమానత్వం కావాలి. ఈ విషయంలో కవితమ్మ స్పష్టమైన రోడ్‌మ్యాప్ ఇవ్వగలిగితే, సంప్రదాయ పార్టీలకు ఇది పెద్ద షాక్ అవుతుంది.

అయితే ఒక నిజం కూడా చెప్పుకోవాలి. తెలంగాణ ప్రజలు భావోద్వేగాలతో పాటు అప్రమత్తత కూడా పెంచుకున్నారు. కుటుంబ రాజకీయాల నుంచి వచ్చిన ఎవరినైనా వారు సూటిగా ప్రశ్నిస్తారు. నిన్నటిదాకా అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు మాట్లాడలేదు? ఇప్పుడు ఎందుకు మాట్లాడుతున్నారు? అన్న ప్రశ్నలు తప్పక వస్తాయి. ఈ ప్రశ్నలకు తప్పించుకోకుండా సమాధానం ఇవ్వగలిగితేనే నమ్మకం ఏర్పడుతుంది.ఇప్పటి రాజకీయాల్లో ప్రజలు సెంటిమెంట్ రాజకీయాలకు ఆశీర్వాదాన్ని ఉచితంగా ఇవ్వడం లేదు. అది సంపాదించుకోవాలి. నిరంతరంగా, నిబద్ధతతో, సంపాదించుకోవాలి. ఒక రోజు



మాట్లాడి, మరో రోజు మౌనంగా ఉండే రాజకీయానికి ఈ కాలంలో చోటు లేదు.కవితమ్మ పార్టీ పెడితే ప్రజలు ఆశీర్వదిస్తారా? అన్న ప్రశ్నకు సూటి సమాధానం చెప్పాలంటే, అది ఆమె పేరుపై కాదు, ఆమె ప్రవర్తనపై ఆధారపడి ఉంటుంది. ఈ రోజు తెలంగాణ రాజకీయాల్లో వ్యక్తులు కాదు, వారి నడవడి ప్రజల ముందు పరీక్షకు నిలుస్తోంది. గతంలోలా కేవలం కుటుంబ నేపథ్యం, అధికార వారసత్వం, లేదా మీడియా ప్రచారంతో ప్రజలు ఆకర్షితులు అయ్యే పరిస్థితి లేదు. తెలంగాణ ప్రజలు ఇప్పుడు చాలా అప్రమత్తంగా ఉన్నారు,ఎవరు ఏమి మాట్లాడుతున్నారు, ఎందుకు మాట్లాడుతున్నారు, ఆ మాటలకు ఆచరణలో ఎంత బలం ఉంది అన్నది జాగ్రత్తగా గమనిస్తున్నారు.కవితమ్మకు రాజకీయ అనుభవం లేదు అని చెప్పలేం. ఆమె లోక్ సభ సభ్యురాలిగా, ఎమ్మెల్సీగా మహిళా నాయకురాలిగా, కొన్ని జాతీయ అంశాలపై తన వాణి వినిపించింది. కానీ అదే సమయంలో ఆమెపై ఉన్న ప్రధాన ప్రశ్న , ఆమె స్వతంత్ర రాజకీయ వ్యక్తిత్వమా, లేక ఒక రాజకీయ కుటుంబానికి పొడిగింపు మాత్రమేనా? అనే దానిపై ఉంది. ఒకవేళ ఆమె పార్టీ పెడితే, మొదట ప్రజలు చూసేది ఇదే. "ఈ పార్టీ నిజంగా కవితమ్మదా? లేక ఇంవరిదో ఆలోచనకు ఆమె ముఖమాత్రమా?" అన్న అనుమానం తొలగించగలిగితేనే ముందడుగు పడుతుంది.

తెలంగాణ రాజకీయాలు ఇప్పుడు ఒక కీలక మలుపులో ఉన్నాయి. అధికారంలో ఉన్న పార్టీపై ఆశలు ఉన్నప్పటికీ అసంతృప్తి కూడా ఉంది. ప్రతిపక్షలపై కోపం ఉన్నప్పటికీ నమ్మకం లేదు. ఈ ఖాళీ స్థలం కొత్త పార్టీకి అవకాశం కల్పించవచ్చు. కానీ ఆ అవకాశం కేవలం పార్టీ పెట్టడమే సరిపోదు. కొత్త రాజకీయ విలువలు, కొత్త నైతిక ప్రమాణాలు, ప్రజలతో నేరుగా మమేకమయ్యే రాజకీయ శైలి అవసరం. ఇవన్నీ కవితమ్మ ప్రతినిధ్యం వహించగలిగితేనే ఆమె ప్రయత్నం సీరియస్‌గా పరిగణనలోకి వస్తుంది. ముఖ్యంగా ఆమె ప్రజలతో ఎంత నిజాయితీగా ఉంటుందన్నదే కీలకం. సమస్యలు మాట్లాడటం కాదు, సమస్యల మధ్య ఉండటం ముఖ్యం. గ్రామాలకు వెళ్లడం, నియోజకవర్గాల చుట్టూ తిరగడం, ప్రజల మాట వింటూ నోట్లు రాయడం కాదు, ఆ మాటలకు పరిష్కారం కోసం పోరాడటం అవసరం. అది అధికారానికి వ్యతిరేకంగా నిలబడాల్సి వచ్చినా సరే. అలా ఒంటరిగా నిలబడే ధైర్యం ఆమెకు ఉందా? అన్నదే ప్రజల ముందున్న అసలు ప్రశ్న.ఇంకో ముఖ్యమైన అంశం మాటలకు చర్యలు తోడవుతాయా లేదా? తెలంగాణ ప్రజలు ఎన్నో హామీలు చూశారు, ఎన్నో వాగ్దానాలు విన్నారు. ఇప్పుడు వారికి కావాల్సింది కార్యాచరణ. ఒకవేళ కవితమ్మ పార్టీ పెడితే, మొదటి రోజునుంచే ఆమె రాజకీయ ప్రాక్టీస్ భిన్నంగా ఉండాలి. హోదాలు కాదు, హడావిడి కాదు, ప్రకటనలు కాదు , నిరంతర ప్రజా సంబంధం ఉండాలి. అప్పుడే "ఇది మరో పార్టీ కాదు, ఇది ఒక కొత్త ప్రయత్నం" అన్న భావన ప్రజల్లోకి వెళ్తుంది.

చివరికి ఒక విషయం మాత్రం స్పష్టం. తెలంగాణ ప్రజలు ఇక ఎవరినీ ఊరికే నమ్మరు. పేరు పెద్దదైనా, కుటుంబం బలమైనదైనా, వెనుక శక్తులు ఉన్నా, నమ్మకం రావాలంటే కాలం పడుతుంది. కానీ ఒకవేళ ఎవరో నిజంగా తమ తరఫున నిలబడతారు, తమ సమస్యలను రాజకీయ ఆయుధంగా కాకుండా బాధ్యతగా చూస్తారు అని ప్రజలకు అనిపిస్తే, అటువంటి నాయకులను వారు విస్మరించరు. అవసరమైతే ఆశీర్వదిస్తారు కూడా. అందుకే కవితమ్మ పార్టీ పెడితే గెలుస్తుందా? అన్నదానికంటే, ఆమె ప్రజల నమ్మకాన్ని సంపాదించగలదా? అన్నదే అసలు ప్రశ్న. ఆ ప్రశ్నకు సమాధానం ఆమె రాజకీయ ప్రయాణమే ఇస్తుంది..

# ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయండి - విక్రమ్ గౌడ్

హైదరాబాద్ వెలుతురు జనవరి 07:



ప్రభుత్వం ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ కు వినతిపత్రని ఇచ్చి కోరిన బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండా విక్రమ్ గౌడ్,
విక్రమ్ గౌడ్ మాట్లాడుతూ విద్యా సంస్థలు ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తూ మధ్యతరగతి, పేద కుటుంబాలపై తీవ్ర ఆర్థిక భారం మోపుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాసును తాటికొండ విక్రమ్ గౌడ్ కలిసి, ముఖ్యమంత్రి మరియు విద్యాశాఖ మంత్రి రేవంత్ రెడ్డి కాబట్టి వెంటనే ముఖ్యమంత్రి దృష్టికి తీస్కుల్లి ఈ సంవత్సరమైనా 2026 ఫీజు నియంత్రణ చట్టం తేవాలని కార్పొరేటు విద్యాసంస్థల ధన దాహానికి బలైతున్న పేద మధ్యతరగతి విద్యార్థులను ప్రభుత్వం కాపాడాలని. విద్య అనేది అది సామాజిక హక్కు కానీ కానీ ఈ కార్పొరేట్ ప్రైవేట్ కాలేజీలో దోపిడీతో పేద వర్గాలకు విద్య అనేది అందని ద్రాక్షగా మారుతుంది కాబట్టి వెంటనే విద్య హక్కు చట్టాన్ని అమలులోకి తీసుకొచ్చి పేదల పక్షన కాంగ్రెస్ ప్రభుత్వం నిలబడుతుందని ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని తాటికొండ విక్రమ్ గౌడ్ కోరారు. కార్యక్రమంలో బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యాంకుర్మ, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు ఇంద్రం రజక, భాస్కర్ మరియు బీసీ నాయకులు పాల్గొన్నారు

# రూ.50 వేల లంచం తీసుకుంటూ ఏసీబీ వలలో దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్

హైదరాబాద్ వెలుతురు జనవరి 07:



హైదరాబాద్‌లో ఫిర్యాదుదారునికి సంబంధించిన ఒక సర్వే నంబర్‌పై సర్వే నివేదిక అందించేందుకు రూ. 1,50,000 లంచం డిమాండ్ చేసిన దేవాదాయ శాఖ అధికారి ఏసీబీ వలలో చిక్కాడు. తెలంగాణ దేవాదాయ కమిషనర్ కార్యాలయంలోని సహాయ కమిషనర్ కార్యాలయంలో పనిచేస్తున్న దేవాదాయ ఇన్స్పెక్టర్ ఆకవరం కిరణ్ కుమార్ లంచం తీసుకుంటూ తెలంగాణ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు పట్టుబడ్డాడు. డిమాండ్ చేసిన మొత్తంలో భాగంగా రూ. 50,000 స్వీకరిస్తున్న సమయంలో ఏసీబీ అధికారులు దాడి చేసి ఇన్స్పెక్టర్‌ను రెడ్‌హ్యాండెడ్‌గా అరెస్టు చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఏసీబీ అధికారులు ప్రజలకు కీలక సూచన చేశారు. ఎవరైనా ప్రభుత్వ సేవకులు లంచం డిమాండ్ చేసినట్లయితే వెంటనే తెలంగాణ అవినీతి నిరోధక శాఖ టోల్ ఫ్రీ నెంబర్ 1064 కు ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# భర్తను చంపేస్తానంటూ కత్తితో భార్య హల్ చల్?

- వరంగల్ చౌరస్తాలో కత్తితో యువతి హల్చల్
- భర్త వివాహేతర సంబంధం పెట్టుకున్నందుకు నిరసన
- భార్య ఆస్తులు ఆక్రమించి దూరంగా ఉంటున్నాడని ఆరోపణ
- చౌరస్థలోని ఓ షాపులో దాక్కున్న భర్త
- మహిళా తతంగాన్ని తిలకిస్తున్న ప్రజలు




వరంగల్ వెలుతురు జనవరి 07:
వరంగల్ నడిబొడ్డున నిత్యం అత్యంత రద్దీగా ఉండే వరంగల్ చౌరస్తాలో ఒక మహిళ కత్తి పట్టుకొని చేసిన హంగామా కాసేపు హై టెన్షన్ కు గురిచేసింది, జువెలరీ షాప్ ముందు కత్తితో హల్ చల్ చేస్తూ ధర్నాకు దిగడంతో అక్కడు న్న వాళ్లు భయభ్రాంతులకు గురయ్యారు.భర్తను చంపేస్తానని బెదిరిస్తూ వెంట పడడంతో భర్త జువెలర్స్ షాపులో దాక్కున్నాడు బుధవారం మధ్యాహ్నం జరిగిన ఈ ఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి.... వరంగల్ సిటీ లోని కొత్త వాడకు చెందిన శ్రీకాంత్ కు నర్సంపేటకు చెందిన జ్యోత్స్న కు 15 సంవత్సరాలు క్రితం వివాహం అయింది వీరికి వైష్ణవీ (10) అనే కూతురు ఉంది, గత కొన్ని సంవత్సరాలుగా వైష్ణవి మానసిక పరిస్థితి సరిగ్గా లేదని భర్త తనను వదిలేసి మరో మహిళతో వివాహే తర సంబంధం పెట్టుకున్నా డని జ్యోత్స్న ఆరోపిస్తుంది, మరోవైపు జ్యోత్స్న మాన సిక పరిస్థితి బాగాలేదని శ్రీకాంత్, కూతురు వైష్ణవికి దూరం ఉంటూ విడాకులకు దరఖాస్తు చేసుకున్నాడు కోర్టులో కేసు నడుస్తుండగా ఈ క్రమంలో జోష్నా తన భర్త జువెలర్స్ షాపు ముం దు ఉన్నాడని తెలుసుకొని కత్తి పట్టుకొని భర్తను వెంటాడి చంపేస్తానంటూ హంగామా చేసింది. తన భర్త వేరే మహిళతో అక్రమ సంబంధం పెట్టుకుని తనను దూరం చేశాడని జోష్ణ ఆరోపిస్తుంది, సంఘ టన స్థలానికి చేరుకున్న పోలీసులు జోష్న, ఆమె మామ లింగమూర్తి అదుపులోకి తీసుకున్నారు.

# ఏసీబీ వలలో నందిగామ ఎంపీడీవో, ఎంపీవో

- లక్ష రూపాయలు లంచం తీసుకుంటూ అడ్డంగా బుక్ అయిన అధికారులు

రంగారెడ్డి జిల్లా వెలుతురు జనవరి 07:



షాద్ నగర్ నియోజకవర్గంలో ఓ ఎంపీడీవో తనదైన స్టైల్ లో డబ్బులు డిమాండ్ చేసి అడ్డంగా ఏసీబీకి చిక్కిన ఘటన సంచలనం రేత్తిస్తుంది. నందిగామ మండల ఎంపీడీవో సుమతి, ఎంపీఓ తేజ్ సింగ్, ఈదులపల్లి గ్రామ కార్యదర్శి చెన్నయ్య, ఓ భవన నిర్మాణానికి సంబంధించి రూ. లక్ష రూపాయలు తీసుకుంటుండగా రంగారెడ్డి జిల్లా ఏసీబీ డీఎస్పీ సిబ్బంది రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న అధికారులు.

# ఓసిల సింహగర్జన సమరభేరిని విజయవంతం చేయాలి

- ఓసి సామాజిక సంక్షమ సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు. జేపీసీ నాయకులు
- 11 న లక్షమంది తో ఓసి ల సింహగర్జన బహిరంగ సభ నిర్వహిస్తాం



బషీర్ బాగ్ వెలుతురు 07 జనవరి : జనవరి 11న హన్మకొండలో లక్ష మందితో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి ఓసిల సింహగర్జన సమరభేరి సభను విజయవంతం చేయాలని ఓసి సామాజిక సంక్షమ సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు జాతీయ ప్రధన కార్యదర్శి కటంగూరి బుచ్చి రాంరెడ్డి పిలుపునిచ్చారు. వరంగల్ జిల్లా హన్మకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ మైదానంలో రెడ్డి, వైశ్య, వెలమ, బ్రాహ్మణ, కమ్మ, మార్వాడి సంఘాలతో ఏర్పడిన రాష్ట్ర ఓసి జేపీసీ ఆధ్వర్యంలో ఈ సభను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో బుధవారం బషీర్ బాగ్ లో ప్రెస్ క్లబ్ లో రాష్ట్ర స్థాయి ఓసి ఐకాస నాయకుల సన్నాహక సమావేశం నిర్వహించగా, వివిధ సామాజిక వర్గాల నాయకులు పాల్గొన్నారు. పోలాడి రామారావు మాట్లాడుతూ, ఓసిలంతా ఐక్యతతో ఉన్నప్పుడే తమ హక్కులను కాపాడుకోగలమన్నారు. ఏళ్ల తరబడి పోరాడి సాధించుకున్న 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లపై రాజకీయ లబ్ధి కోసం జరుగుతున్న అసత్య ప్రచారాలు, కుట్రలను సహించబోమని హెచ్చరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ముందు పలు డిమాండ్లను ఉంచుతున్నట్లు తెలిపారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల పటిష్ట అమలుకు జాతీయ, రాష్ట్ర స్థాయిలో చట్టబద్ధత కలిగిన ప్రత్యేక ఓసి కమిషన్ ఏర్పాటు చేయాలని, ఓసి విద్యార్థులకు టెట్ అర్హత మార్కులను 90 నుంచి 70కి తగ్గించాలని డిమాండ్ చేశారు. అలాగే ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు విద్యా, ఉద్యోగ పోటీ పరీక్షల్లో వయో పరిమితి పెంచాలని, ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్‌ను ఎలాంటి షరతులు లేకుండా ఐదేళ్ల కాలపరిమితితో జారీ చేయాలని కోరారు. ఈడబ్ల్యూఎస్‌కు కేటాయించిన బ్యాక్‌లాగ్ పోస్టులను అదే వర్గంతో వెంటనే భర్తీ చేయాలని, సర్టిఫికెట్ జారీకి వార్షిక ఆదాయ పరిమితిని రూ.10 లక్షలకు పెంచాలని, కేంద్రఉరాష్ట్ర ప్రభుత్వాల సంక్షమ పథకాలను నిరుపేద ఓసి విద్యార్థులకు వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం జనవరి 11న నిర్వహించే ఓసిల సింహగర్జన సభకు అన్ని ఓసి సామాజిక వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఐకాస నాయకులు కోరారు. ఈ సమావేశానికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావు, తుమ్మల నాగేశ్వరరావు, ఏ పి మంత్రి భరత్ మాజీ మంత్రులు హరీశ్ రావు, దయాకర్ రావు, ప్రశాంత్ రెడ్డి ల తో పాటు పలువురు ఎంపీలు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరవుతున్నట్లు రామారావు తెలిపారు . సమావేశంలోఐకాస జాతీయ ప్రధన కార్యదర్శి కటన్ గూరి బుచ్చి రాంరెడ్డి, ఆల్ ఇండియా వెలమ సంక్షమ సంఘాల ప్రధన కార్యదర్శి తాండ్ర శ్రీనివాస్ రావు,రాష్ట్ర ఆర్యవైశ్య ఐక్య వేదిక ప్రధన కార్యదర్శి తొడుపు నూరి విశ్వేశ్వర్ రావు , రాష్ట్ర కార్యదర్శి సకిలం రాజు, కమ్మ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయపాటి వెంకటేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ వారి నూతన సంవత్సరం డైరీ, క్యాలెండర్ ను ఆవిష్కరంచిన టీజీ ఎస్పీడీసీఎల్ సీఎండీ అండ్ చైర్మన్ ముషారాఫ్ ఫరూఖి

హైదరాబాద్ వెలుతురు జనవరి 07:
తెలంగాణ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నూతన సంవత్సరం డైరీ క్యాలెండర్ ను టీజీ ఎస్పీడీసీఎల్ సీఎండీ అండ్ చైర్మన్ ముషారాఫ్ ఫరూఖి చేతుల మీదుగా తన చాంబర్ నందు. అదేవిధంగా తెలంగాణ ప్రభుత్వ విద్యుత్తు ప్రధాన తనిఖీ అధికారి కే నందకుమార్ చేతుల మీదుగా నూతన క్యాలెండర్ను ఆవిష్కరించారు. అదేవిధంగా ఆర్ అండ్ బి చీఫ్ ఇంజనీర్ వై.లింగారెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు కలవడం జరిగింది. తెలంగాణ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శివకుమార్ గారి ఆధ్వర్యంలో నూతన సంవత్సర డైరీ ని ఆవిష్కరించినట్లు అయినా తెలిపారు. కాంట్రాక్టర్ల సమస్యల పైన దృష్టి కేంద్రీకరించాలని రాష్ట్ర కమిటీ ప్రతిపాదించింది. అందులో భాగంగా తెలంగాణ వ్యాప్తంగా ఏ స్టోర్ లో కూడా సరియైన మెటీరియల్ లేక కాంట్రాక్టర్లు చాలా ఇబ్బందులు గురవుతున్నారని ఈ విషయంపై దృష్టి కేంద్రీకరించాలని. అదేవిధంగా రోజుకొక నూతన పాలసీ విధానాన్ని కాంట్రాక్టర్లకు ఆందోళన కలిగిస్తున్నాయని ఈ విషయం పైన కూడా సీఎండీ దృష్టికి తీసుకువచ్చినట్లు సంగం తెలిపారు. ఈ విషయంపై ఎమ్మటే స్పందించి సిఎండి గారు ఉన్నత అధికారులకు ఆదేశాలు




జారీ చేసినారు. వర్క్ ఆర్డర్లు తొందరలో ముగించి ఎల్ ఓ సి లో తొందరగా ఇవ్వాలని సిఎండి ముందు ప్రతిపాదించినట్లు. ఇప్పుడు కొత్త విధానాన్ని తీసుకొచ్చిన సిఎండి. అదేవిధంగా స్టోర్ లో కూడా కేబుల్లో అందుబాటులో ఉండే విధంగా చూడాలని ఆ సంఘం అధ్యక్షుడు శివకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యాప్తంగా ఉన్నటువంటి కాంట్రాక్టర్లు మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్కే మాజీద్. రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు తెలంగాణ ఎలక్ట్రికల్ లైసెన్సింగ్ బోర్డు మాజీ సభ్యులు పి సదానంద గౌడ్. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జెంగాలా.సుజేయ్ కుమార్. ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎన్.పర్వతాలు. మరియు మరియు ఆర్గనైజింగ్ సెక్రటరీ బి ఇజాక్ మరియు అసోసియేషన్ సభ్యులు. తెలంగాణ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ అసోసియేషన్ ముఖ్య సలహాదారుడు





తెలంగాణ ఎలక్ట్రికల్ లైసెన్స్ బోర్డు సభ్యులు నక్క యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# మాతృమరణాల నివారణ కోసం చర్యలు చేపట్టాలి

- జిల్లాలో ప్రతి మాతృ మరణానికి గల కారణాలను లోతుగా విశ్లేషించాలి
- భవిష్యత్తులో మాతృ మరణాలు, సంఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలి.
- అధికారులతో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ వ్యాఖ్యలు





రంగారెడ్డి జిల్లా వెలుతురు జనవరి 07:
మాతృమరణాల నివారణ కోసం చర్యలు చేపట్టాలని, జిల్లాలో ప్రతి మాతృ మరణానికి గల కారణాలను లోతుగా విశ్లేషించాలని, భవిష్యత్తులో మాతృ మరణాలు, సంఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ శ్రీనివాస్ వైద్య అధికారులకు సూచించారు. జిల్లా ప్రోగ్రాం అధికారులు, వైద్య అధికారులతో బుధవారం రోజున సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన అదనపు కలెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు సమయానికి వైద్య సేవలు అందించడం ప్రసూతి సమయంలో అప్రమత్తంగా వ్యవహరించడం రిఫరల్ వ్యవస్థ ను మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని అధికారులు వివరించారు మాతృమరణాల నివారణకు అందరూ బాధ్యతగా పనిచేయాలని ప్రభుత్వారోగ్య పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ లలిత సూచించారు .గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు సమన్వయంతో పని చేయాలని గర్భిణీ స్త్రీల ఆరోగ్యాన్ని నిరంతరం పర్యవేక్షంచాలని అదనపు కలెక్టర్ శ్రీనివాస్ ఆదేశించారు ఈ సమావేశంలో జిల్లా ప్రోగ్రామ్ అధికారులు ,వైద్యాధికారులు ,పర్యవేక్షకులు ,ఏఎన్ఎం,లు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు



# బండలేమూర్ గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ నాయక్ ను ఉప సర్పంచ్ బూడిద రమేష్ నుఘనంగా సన్మానించిన బిఅర్ఎస్ పార్టీ మంచాల మండలం అధ్యక్షుడు చీరాల రమేష్

మంచాల వెలుతురు జనవరి 7:
మంచాల మండలం బండలేమూరు గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ నాయక్ ను ఉపసర్పంచ్ బూడిద రమేష్ ను వార్డు సభ్యులను ఘనంగా సన్మానించిన బి అర్ ఎస్ పార్టీ మంచాలమండల అధ్యక్షులు చీరాల రమేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ బండలేమూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అనిచెప్పుకునే నాయకులుఈ రోజు కాంగ్రెస్ పార్టీ చేస్తున్నటువంటి ప్రజావ్యతిరేక విధానాలను చూసి సిపిఎం పార్టీ బలపరిచిన బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి శ్రీనివాస్ నాయక్ కు ప్రజావ్యతిరేక తను ఓటు ద్వారా సమాధానం చెప్పారని అన్నారు రాబోయే రోజుల్లో ప్రజలు ఆలోచన చేసి ఓట్లు వేస్తారని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు లింగం యాదవ్,బి అర్ ఎస్ పార్టీ మంచాల మండల ఉపాధ్యక్షులు ఆకారపు కృష్ణ సుదర్శన్ మోతిలాల్ యువజన సంఘాల స మితి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులునూతనగంటి శేఖర్ ఆరుట్ల గ్రామశాఖ అధ్యక్షులు పున్నం రాముమానుపాటి కుమార్ మొద్రి ఐలయ్య కాటి కృష్ణ కిషన్ నాయక్ లాలునాయక్ తది తరులు పాల్గొన్నారు

# చమురు దోపిడీ కోసమే వెనిజువేలా అధ్యక్షుల కిడ్నాప్- సీపీఎం

- వెనిజువేలా మద్దతుగా బాలానగర్‌లో సీపీఎం నిరసన


కూకట్ పల్లి, జనవరి 7 వెలుతురు:
వెనిజువేలా దేశాధ్యక్షులు నీకోలాస్ మధురో దంపతులను




కిడ్నాప్ చేయడం వెనుక చమురు నిక్షపాలను స్వాధీనం చేసుకోవాలన్న అమెరికా సామ్రాజ్యవాద దేశ దురుద్దేశమే కారణమని సీపీఎం నాయకులు తీవ్రంగా విమర్శించారు. కూకట్పల్లి నియోజకవర్గం బాలానగర్ మండలంలో వెనిజువేలా దేశానికి మద్దతుగా సీపీఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్, మండల కమిటీ సభ్యురాలు ఏ. విజయ పాల్గొని మాట్లాడారు. వెనిజువేలా దేశ అధ్యక్షులు దంపతులను కిడ్నాప్ చేయడం యుద్ధానికి ఊతమిచ్చే చర్యగా వారు అభివర్ణించారు. చౌరబాటుదారుల పేరుతో ఆధారాలు లేకుండా వెనిజువేలాపై ఆరోపణలు చేస్తూ అమెరికా సామ్రాజ్యవాద దేశం దాడికి పాల్పడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సరిహద్దుల భద్రత పటిష్టం చేసుకోవాల్సిన అమెరికా, నిరాధార ఆరోపణలతో మరో దేశంపై దాడి చేసి సుమారు 40 మందిని హతమార్చడం, దేశాధ్యక్షులను కిడ్నాప్ చేయడం ఐక్యరాజ్యసమితి ఆర్టికల్ 2.2, 2.4, 2.7లకు విరుద్ధమని తెలిపారు. ఒక దేశం మరో దేశంపై దాడి చేయడం, ఆ దేశాధ్యక్షులను బంధించడం అంతర్జాతీయ చట్టాలకు వ్యతిరేకమని పేర్కొన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా విస్తారమైన చమురు నిక్షపాలు వెనిజువేలాలో ఉండటమే ఈ దాడులకు మూలకారణమని అన్నారు. ఆయుధాల విక్రయాల కోసం యుద్ధ వాతావరణాన్ని సృష్టిస్తూ దేశాల మధ్య ఐక్యతను దెబ్బతీయడమే అమెరికా లక్ష్యమని ఆరోపించారు. ప్రపంచ దేశాలన్నీ ముక్తకంఠంతో అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా నిలిచి వెనిజువేలా దేశానికి మద్దతుగా ప్రకటిస్తున్నాయని తెలిపారు. వెంటనే వెనిజువేలా అధ్యక్షులు దంపతులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో మాధవి లత, సువర్ణ, రమాదేవి, లలిత, వీర్ రాజ్, ఎల్లమ్మ, షాన్ బేగం, నూర్జహాన్, ఎలబాయి, భూలక్ష్మ, జెరినా సల్మా తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణ నగర్‌లో 'కృష్ణ ప్లే స్కూల్ల భవన ప్రారంభం ప్రాథమిక విద్యకు ప్లే స్కూల్స్ కీలకం

- ఎమ్మెల్యే బండారి లక్ష్మరెడ్డి



మీర్‌పేట హౌసింగ్ బోర్డు వెలుతురు జనవరి 7:
మీర్‌పేట హౌసింగ్ బోర్డు డివిజన్ పరిధిలోని కృష్ణా నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన "కృష్ణ ప్లే స్కూలు భవన ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఉప్పల్ శాసనసభ్యులు శ్రీ బండారి లక్ష్మరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్లే స్కూల్‌ను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మరెడ్డి మాట్లాడుతూ, చిన్నారుల భవిష్యత్తును తీర్చిదిద్దే ప్రాథమిక విద్యలో ప్లే స్కూల్స్ కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. చిన్న వయసులోనే నాణ్యమైన విద్యతో పాటు మంచి సంస్కారాలు అందిస్తే, సమాజానికి బాధ్యతాయుతమైన పౌరులను అందించవచ్చని అన్నారు. విద్యారంగంలో సేవాభావంతో ముందుకు వస్తున్న కృష్ణ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి, కృష్ణ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ ప్లే స్కూల్ & థెరపీ సెంటర్ ప్రతినిధులు, ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు, స్థానిక నాయకులు, ప్రముఖులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సిపిఐ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయండి

**- సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆది సాయన్న**



**గుండాల (వెలుతురు) జనవరి 7**

యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలో హైమావతి ఫంక్షన్ హాల్ నందు సిపిఐ మండల సమితి సమావేశానికి ముఖ్య అతిథిగా జనగామ జిల్లా సహాయ కార్యదర్శి రాష్ట్ర సమితి సభ్యుడు ఆది సాయన్న, మాట్లాడుతూ ఈనెల పద్దెనిమిది న భారీ బహిరంగ సభకు యవైయైదు దేశాల పరిధిలో మరియు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా పాల్గొంటారు. కావున కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కార్యకర్తల సూచించారు. ఈ సమావేశానికి సమావేశ అధ్యక్షులు బత్తుల శీను సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కుసుమాని హరిచంద్ర. మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం లేబర్ కోడలను రద్దు కోసం కూడా పోరాటం చేయాలని సిపిఐ స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని స్వాతంత్రం కోసం భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం దున్నేవారికి భూమి కావాలని పదిలక్షల ఎకరాల భూమిని పంచిన ఘనత సిపిఐదే అని 1925 డిసెంబర్ 26న పుట్టిన పార్టీ శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ముగింపు బహిరంగ సభ మండలము నుండి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కార్యకర్తల సూచించారు, ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య మండల కార్యవర్గ సభ్యులు దయాకర్ రెడ్డి, జోసఫ్, కొమురయ్య, జి మోహన్ రెడ్డి, ఏ మోహన్ రెడ్డి, స్వామి, టి చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు అదనంతరం నూతన గ్రామపంచాయతీ ఎన్నికైన వార్డు సభ్యులకు ఘన సన్మానం చేశారు.

## వసతి గృహాలలో మెనూ సక్రమంగా అమలు చేయాలి

**- వసతి గృహ విద్యార్థులతో కలిసి భోజనం చేసిన బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగం గౌడ్**



**మిర్యాలగూడ వెలుతురు జనవరి 07:**

వసతి గృహ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాల్సిన బాధ్యత వసతి గృహ అధికారులదేనని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ అన్నారు. బుధవారం రోజున పట్టణంలోని బీసీ వసతి గృహంలో విద్యార్థులతో కలిసి భోజనం చేసిన అనంతరం లింగంగౌడ్ మాట్లాడుతూ బీసీ సంఘాల పోరాటం ఫలితంగా విద్యార్థులకు కొంత మేరకు మెస్ చార్జీలు పెంచారని,పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు ఇంకా పెంచాల్సిన అవసరం ఉందన్నారు.విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ పై ప్రభుత్వం దృష్టి పెట్టాలని విద్యార్థులకు సమతుల్యమైన ఆహారం అందించాలన్నారు.వసతి గృహ విద్యార్థులు స్థానికంగా ఉండాలన్నారు. చలికాలం దృష్ట్యా చన్నీళ్లతో విద్యార్థులు స్నానం చేయాలంటే ఇబ్బందులు పడుతున్నారని హాస్టల్లో గీజర్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు.వసతి గృహాలలో ఈమధ్య విద్యార్థినులు ఆత్మహత్య ప్రయత్నం చేస్తున్నారని దీని పట్ల విచారణ వ్యక్తం చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు ఎర్రబెల్లి దుర్గయ్య గుండెబోయిన నాగేశ్వరావు యాదవ్ కుమ్మరి కుంట్ల సుధాకర్ దోనేటి శేఖర్ ఆంజనేయులు దత్తు అఖిల్ శ్రీనివాస్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## జలాశయాల చిన్న తరహా సర్వేలను పగడ్బందీగా నిర్వహించాలి



**గుండాల (వెలుతురు) జనవరి 7 :**

గుండాల మండల కేంద్రంలో బుధవారం రోజున కేంద్ర ప్రభుత్వ సర్వేలో భాగంగా ఏడవ చిన్న తరహా జలాశయాల సర్వేపగడ్బందీగా నిర్వహించాలని తాసిల్దార్ ఎస్ హరికృష్ణ అన్నారు, గుండాల మండల కేంద్రంలో జలాశయ సర్వే శిక్షణ తరగతుల లోని పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సర్వే లో భాగంగా 7వ చిన్న తరహా మరియు 2వ జలాశయాల సర్వే శిక్షణ తరగతులను గుండాల మండల కేంద్రం లో నిర్వహించారు, ఈ సర్వే లో ఎన్యూమరేటర్ లుగా ఏఈఓ టిఏ లను , ఫీల్డ్ అసిస్టెంట్ లను నియమించారు. ఈ సర్వే ప్రధాన ఉద్దేశం మండలంలో గల చెరువులు, కుంటలు, బావులు మరియు బోర్లను గణన చేయడం అలాగే వీటి క్రింద ఎంత నీటి పారకం గల భూమి ఉంది అనేది సర్వే లో నమోదు చేస్తారు. ఇట్టి సర్వే శిక్షణ తరగతులను మండల గణాంకాధికారి జి. శ్రీనివాస్ నిర్వహించారు ఈ సర్వే కు మండల మండల డెవెలపింగ్ ఆఫీసర్ ఎం. చండీరాణి, మండల వ్యవసాయాధికారి ఈ సూరజ్ కుమార్ ఏపీవో ఇమ్మానుయేే లు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామదేవతలకు శాంతి పూజలు



**నార్కట్ పల్లి వెలుతురు జనవరి 07:**

బుధవారం రోజు నార్కట్ పల్లి పట్టణ కేంద్రంలో గ్రామదేవతలు కోట మైసమ్మతల్లి ముత్యాలమ్మతల్లి మారెమ్మ తల్లి కట్టమైసమ్మ కనకదుర్గ అమ్మవార్లకు గ్రామ కుల పెద్దమనుషుల సమక్షంలో ధూప దీప నైవేద్యంతో పాటు శాంతి పూజలు నిర్వహించిన గ్రామ పెద్దలు అలాగే ప్రతి రోజు పూజలు చెయ్యాలని నిర్ణయం తీసుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జేరిపోతుల భరత్ ఉప సర్పంచ్ సామ శిరీష ప్రవీణ్ రెడ్డి గ్రామ కుల పెద్దమనుషులు అయితరాజు యాదయ్య మిరియాల రాములు య్‌బ సత్తయ్య పుల్లెంల అచ్చాలు లింగాల వేణుగోపాల్ మంద గోపాల్ యాద వెంకన్న కంభంపాటి రాములు జెనిగె బిక్షం రాంరెడ్డి సామ కొండల్ రెడ్డి పర్రెపాటి గోపాల్ నాగరాజు సత్తిరెడ్డి ఈఓ సుభానోద్దిన్ బోయపెల్లి శ్రీనివాస్ మెడబోయిన శ్రీనివాస్ వడ్డేగొని రామలింగం జిల్లా మహేష్ బకరాం జనార్దన్ మంద గిరి పాలకూరి రమేష్ లింగాల రమేష్ లింగాల ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బాల్య వివాహాల అవగాహన కార్యక్రమం

**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 07:**

ప్రభుత్వ డిగ్రీ కళాశాల రామన్నపేట నందు, బుధవారం రోజున యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా, పిల్లల, వికలాంగుల, మరియు వయోవృద్ధుల సంక్షేమ విభాగం సహకారంతో, ఎన్ఎస్ఎస్ యూనిట్- 1, యూనిట్-11 ల ఆధ్వర్యంలో బాల్యవివాహాల నిర్మూలన పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రహత్ ఖానం మాట్లాడుతూ... బాల్యంలో వివాహాలు అనేక అనర్థాలకుదారితీస్తాయని,.ఎవరు కూడా బాల్యవివాహాలను ప్రోత్సహించొద్దని, అందరూ ఉన్నత స్థాయికి చేరుకున్న తర్వాత వివాహాలు చేసుకున్నట్లయితే ఎలాంటి ఇబ్బందులు ఎదురు కావన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్




పి వెంకటేశ్వరరావు, జెండర్ స్పెషలిస్టులు నిఖిత, భార్గవి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు ఎం. అనిత, టి. శ్రీనివాసులు, డాక్టర్ డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య, డాక్టర్ కిషన్, డాక్టర్ రాచమల్ల శ్రీను, అమర్, నరేష్, ఆంజనేయులు, రాధిక, రవి తదితర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా నియమాలు తప్పక పాటించాలి

**- సీనియర్ సివిల్ జడ్జి జి.సబిత**

**- మాసోత్సవాల సందర్భంగా అవగాహన సదస్సు**

**- హాజరైన ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.శిరీష, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ డి.సత్తయ్య**





**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 07:**

రోడ్డు భద్రతా నియమాలు తపక పాటించాలని సీనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్ జి.సబిత అన్నారు. రోడ్డు రవాణా భద్రత మాసోత్సవ సందర్భంగా బుధవారం నాడు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ యాదాద్రి భువనగిరి జిల్లా అదేశాలనుసారం, మండల న్యాయ సేవా అధికార సంస్థ రామన్నపేట అధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీనియర్ సివిల్ జడ్జి జి.సబిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.శిరీష, సైండ్ క్లాస్ మేజిస్ట్రేట్ డి.సత్తయ్య హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ ట్రాఫిక్ నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటిస్తూ డ్రైవింగ్ లేదా కాలినడకన వెళ్ళేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ చేసేటప్పుడు సీట్ బెల్టు, హెల్మెట్లు తప్పనిసరిగా ధరించాలన్నారు. ప్రతి ఒక్కరూ నిబంధన ఉల్లంఘించిన యడల మోటార్ వాహన చట్టం ప్రకారం శిక్షకు అర్హులవుతారని, వాటిపట్ల అందరూ అవగాహనతో ఉండాలని అన్నారు. 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరు లైసెన్సులు పొందాలని డ్రైవింగ్ లైసెన్స్ లేనియెడల దొరికితే వారి తల్లిదండ్రులు శిక్షకు అర్హులు అవుతారని అన్నారు. ట్రాఫిక్ సిగ్నల్ అనుగుణంగా రోడ్డు క్రాస్ చేసి వెళ్లాలని, సిగ్నల్స్ చూసుకుంటూ బండి డ్రైవింగ్ చేస్తూ వెళ్లాలని తెలియజేశారు. అనంతరం ఈ కార్యక్రమానికి హాజరైన వారందరూ చేత ఈ మాతోత్సవాల సంబంధించిన ప్లేడ్జ్ను ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమానికి జిల్లా రవాణా శాఖ నుండి అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ లు హర్షవర్ధన్ రెడ్డి, ప్రణీత్ రెడ్డి, రామన్నపేట తహశీల్దార్ లాల్ బహుదూర్, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్.వెంకటేశ్వర్లు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.ఎ. మసీద్, కమిటీ సభ్యులు, ఏజీపి సుక్క శ్రావణ్ కుమార్, సీనియర్ అడ్వకేట్ జినుకల ప్రభాకర్, ప్యానల్ అడ్వకేట్ లు బి.డేవిడ్, మామిడి వెంకట్ రెడ్డి, అడ్వకేట్ లు ఎన్.మోగిలయ్య, దినేష్, యాదాసు యాదయ్య, కునూరు శ్రీనివాస్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్.జగదీష్, మండల విద్యాధికారి గవ్వ జ్యోతి, సబ్ ఇన్స్పెక్టర్ డి.నాగరాజు, ప్రైవేట్ మరియు ప్రభుత్వ పాఠశాల అధ్యాపకులు, స్కూల్ కరస్పాండెంట్ చిట్టిబాబు, మల్లిఖార్జున్, నరేందర్ రెడ్డి, మాటిన్, లీగల్ సర్వీసెస్ టీమ్ సభ్యులు బత్తుల గణేష్, కోక సబిత, పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది, జూనియర్ కళాశాల విద్యార్థులు, వివిధ పాఠశాలల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## నల్గొండలో బీసీ రాజకీయ స్వాభిమాన గళం - పిల్లి రామరాజు యాదవ్

**- శ్రావణ్ యాదవ్, ఉస్మానియా యూనివర్సిటీ**



**నల్లగొండ జిల్లా వెలుతురు జనవరి 07:**

స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలకు పైగా గడిచినా, నల్గొండ శాసనసభ నియోజకవర్గంలో ఒక్క బీసీ నాయకుడిని కూడా ఎమ్మెల్యేగా నిలబెట్టలేకపోవడం ప్రజాస్వామ్యానికి మాయని మచ్చగా నిలుస్తోంది. జనాభాలో మెజారిటీగా ఉన్న బీసీ వర్గాలు అధికార రాజకీయాల్లో మాత్రం అణచివేతకు గురవుతుండటం తీరని సామాజిక అన్యాయానికి నిదర్శనం. ఎన్నికల సమయంలో బీసీ సమాజం శ్రమ, ఓటుతో పార్టీలు అధికారంలోకి వస్తున్నాయి. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రం అదే బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడంలో ప్రధాన రాజకీయ పార్టీలు ఘోరంగా విఫలమవుతున్నాయి. ఇది కేవలం రాజకీయ నిర్లక్ష్యం మాత్రమే కాదు ం ఇది వ్యవస్థాగత వివక్షకు స్పష్టమైన ఉదాహరణ. ప్రధాన పార్టీల్లో కొందరు ఆధిపత్య వర్గాలు కావాలని బీసీ నాయకులకు టికెట్లు దక్కకుండా అడ్డుపడుతూ, తమ రాజకీయ పట్టు కొనసాగించుకుంటున్నాయి. అంతేకాదు, జిల్లా ప్రెసిడెంట్ వంటి కీలక పదవులు బీసీలకు దక్కినప్పటికీ, ఆ నిర్ణయాన్ని కూడా జీర్ణించుకోలేని మనస్తత్వం కొన్ని వర్గాల్లో ఇంకా కొనసాగుతోంది. బీసీ నాయకత్వం ఎదుగుతుందనే భయం, పార్టీల్లో బీసీల రాజకీయ ఎదుగుదలకు ప్రధాన అడ్డంకిగా మారింది. ఈ అణచివేత రాజకీయాల మధ్యలోనే నల్గొండ రాజకీయాల్లో బీసీ ఆశలకు ప్రతినిధిగా పిల్లి రామరాజు యాదవ్ ఎదిగారు. వ్యవసాయ కుటుంబంలో పుట్టి, రైతుల కష్టాలు, బీసీ వర్గాల వేదనలను అనుభవించిన నాయకుడిగా ఆయన రాజకీయ ప్రయాణం సాగింది. స్థానిక సంస్థల రాజకీయాల నుంచే ప్రస్థానం ప్రారంభించిన ఆయన, నల్గొండ మున్సిపాలిటీలో కౌన్సిలర్‌గా ప్రజల పక్షన నిలబడి పనిచేశారు. 2023 శాసనసభ ఎన్నికల్లో ఆయన ఎమ్మెల్యేగా పోటీ చేసి విజయం సాధించకపోయినా, నల్గొండలో ఒక బలమైన బీసీ రాజకీయ చైతన్యాన్ని నిర్మించడంలో కీలక పాత్ర పోషించారు. ఈ చైతన్యానికి ప్రత్యక్ష ఫలితంగానే ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో దాదాపు 60 శాతం బీసీ అభ్యర్థులు విజయం సాధించడం గమనార్హం. ఇది బీసీ సమాజం ఇక మౌనంగా ఉండబోదని, తన రాజకీయ హక్కుల కోసం ఐక్యంగా నిలబడుతుందని ఇచ్చిన స్పష్టమైన సంకేతం. ఇకపై పార్టీల దయాదాక్షిణ్యాల కోసం ఎదురు చూసే కాలం ముగిసింది. పార్టీలకు అతీతంగా బీసీ నాయకత్వాన్ని స్వయంగా నిర్మించుకుని, ఐక్యంగా పోరాడినప్పుడే నల్గొండలో బీసీలకు నిజమైన రాజకీయ భవిష్యత్తు ఉంటుంది.

"బీసీలకు ఎమ్మెల్యే కావాలి" – ఇది కోరిక కాదు, ఇది హక్కు. బీసీల రాజకీయ స్వాభిమానానికి ప్రతీకగా, ప్రజల గళంగా పిల్లి రామరాజు యాదవ్ ముందుకు సాగుతున్నారు. రాబోయే శాసనసభ ఎన్నికల్లో ఆయన గెలుపు, నల్గొండలో బీసీల ఐక్యతకు, రాజకీయ చైతన్యానికి ఒక చారిత్రాత్మక మైలురాయిగా మారే అవకాశం ఉంది.

బుధవారం రోజున నూతన సంవత్సరం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా సూపరిండెంట్ కార్యాలయం లో గౌరవనీయులైన ఎస్ పి, అక్షంన్ష యాదవ్ ఐపీసీ, నీ సన్మానించి IVF క్యాలండర్ నీ సమర్పించిన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుకూటపు చంద్రశేఖర్, పట్టణ కార్యదర్శి బిజ్జాల శ్రీనివాస్, సభ్యులు తాటిపల్లి రవీందర్ అర్ధం నవీన్, బుస్స శ్రీనివాస్, వేణు మాధవ్, ఆకుల రమేష్, తెరాల రుక్కయ్య, సాల్వేరు ఉపేందర్, తదితరులు.



**భువనగిరి వెలుతురు జనవరి 07:**

## చిట్యాలలో కేటీఆర్‌కి ఘన స్వాగతం



**నార్కట్ పల్లి వెలుతురు జనవరి 07:**

ఖమ్మం జిల్లా పర్యటనకు వెళ్తున్న బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కి మార్గం మధ్యలో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య బారి జనసందోహం తో చిట్యాల పట్టణంలో ఘన స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో భారీఎత్తున బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయించిన సర్పంచ్ పెద్ది కృష్ణ మూర్తి గౌడ్..



**జనగామ జిల్లా, దేవరుప్పుల (వెలుతురు) జనవరి 7:**

దేవరుప్పుల మండలకేంద్రంలోని డబుల్ బెడ్రూమ్ ఇండ్లలో ఇంతకుముందు ఉన్న విద్యుత్ స్తంభాలతో డబుల్ బెడ్రూమ్ ఇండ్లలో నివసిస్తున్న ప్రజలు ఇబ్బందులు పడుతుండగా స్థానిక సర్పంచ్ పెద్ది కృష్ణ మూర్తి గౌడ్ లైన్ మెన్ నర్సయ్యకు వివరించి డబుల్ బెడ్రూమ్ ఇండ్లలో నివసిస్తున్న ప్రజలు ఇబ్బందులు పడకుండా మరికొన్ని నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయించారు. వారి వెంట గ్రామ వార్డు సభ్యులు తోటకూరి రమేష్, గోడిశాల శ్రీను,నాయకులు, యువజన నాయకులు,గ్రామస్తులున్నారు.

## ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజను కలిగి ఉన్న వ్యక్తి అరెస్ట్

**- ఎస్సై రామన్నపేట పోలీస్ స్టేషన్, డి.నాగరాజు,**





**రామన్నపేట వెలుతురు జనవరి 07:**

రామన్నపేట గ్రామానికి చెందినా కావేటి సతీష్ తండ్రి బాలనరసింహ, తేదీ 06.01.2026 రోజు సాయంత్రం తన ఇంట్లో ఎటువంటి అనుమతులు లేకుండా, అక్రమముగా నిషేదిత చైనా మాంజా ను కలిగి ఉన్నడనె సమాచారం తో ఎస్సై రామన్నపేట ఆదేశానుసారం రామన్నపేట పోలీసు సిబ్బంది అయిన ప్రశాంత్, రాఘవేందర్ లు వెళ్లి తన ఇంట్లో తనిఖీలు చేయగా 10 బండిల్స్ చైనా మాంజా కలవు. చైనా మాంజా ను అమ్మడం కాని, నిల్వ ఉంచడం కాని నేరం కావున అతడి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాము. రామన్నపేట మండలం లో ఎవరైనా ప్రభుత్వ నిషేదించిన చైనా మంజాను కలిగి ఉన్నట్లయితే వారి పై చట్టపరంగా చర్యలు తీసుకోనబడును ఇట్లు

## తప్పించుకున్న దొంగ పట్టివేత

**నాగర్‌కర్నూల్,జనవరి7( వెలుతురు):**

కల్వకుర్తి పీఎస్ నుంచి పరారైన కరడుకట్టిన అంతర్రాష్ట్ర దొంగను ఎట్టకేలకు సీసీఎస్ పోలీసులు పట్టుకున్నారు. పోలీస్ వర్గాల నుంచి తెలిసిన విశ్వసనీయ సమాచారం మేరకు తెలుగు నాగిరెడ్డి అలియాస్ మ్లలెపూల నాగిరెడ్డిది నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలం వీరాపూర్ గ్రామం. పలు చోరీ కేసుల్లో నిందితుడిగా ఉన్నాడు. కల్వకుర్తి పరిధి పీఎస్‌లోనూ కేసులు ఉన్నాయి. అనంతపురం జిల్లా జైలులో ఉన్న నాగిరెడ్డిని గత ఏడాది నవంబర్ 11న కల్వకుర్తి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అక్కడి నుంచి కల్వకుర్తికి తీసుకొచ్చి విచారించారు. అదే నెల 13న రాత్రి పోలీసుల కళ్లుగప్పి మరుగుదొడ్డి కిటికీలోంచి చాకచక్యంగా పరారయ్యాడు. అతడి కోసం పోలీసులు ముమ్మరంగా గాలింపు చేపట్టినా ఫలితం లేపోయింది. మేడ్చల్ సీసీఎస్ పోలీసులు మంగళవారం రాత్రి నాగిరెడ్డిని అరెస్ట్ చేసినట్లు తెలిసింది.

## సీఐ తిమ్మప్పకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కూకట్ పల్లి జర్నలిస్టులు



**కూకట్ పల్లి, జనవరి 07 వెలుతురు:**
నూతన సంవత్సరం సందర్భంగా కూకట్పల్లి ట్రాఫిక్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ తిమ్మప్పను కూకట్పల్లి జర్నలిస్టులు మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు నాగరాజ్ యాదవ్, మహేందర్ నాయక్, శ్రవణ్ లు ఆయనకు హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ, కూకట్పల్లి పరిధిలో ట్రాఫిక్ నియంత్రణ, రోడ్డు భద్రత విషయంలో సీఐ తిమ్మప్ప అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని తెలిపారు. పెరుగుతున్న వాహనాల రద్దీ మధ్య కూడా క్రమశిక్షణతో ట్రాఫిక్ నిర్వహణ చేపడుతూ, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తీసుకుంటున్న చర్యలు అభినందనీయమన్నారు. ముఖ్యంగా ట్రాఫిక్ సమస్యల పరిష్కారంలో ఆయన తీసుకుంటున్న ముందస్తు చర్యలు ప్రజలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు. దీనికి స్పందించిన సీఐ తిమ్మప్ప, జర్నలిస్టులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజల సహకారం, మీడియా మద్దతుతో ట్రాఫిక్ వ్యవస్థను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తామని ఆయన అన్నారు. ప్రజల భద్రతే తమ ప్రధాన లక్ష్యమని, రోడ్డు ప్రమాదాల నివారణకు కఠిన చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.

## ఆల్విన్ కాలనీ నూతన కమిషనర్‌ను కలిసిన ఊట్ల చంద్రారెడ్డి



**కూకట్ పల్లి జనవరి 07 వెలుతురు:**
ఆల్విన్ కాలనీ నూతన కమిషనర్‌గా నియమితులైన చాముండేశ్వరుని బుధవారం కూకట్‌పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఊట్ల చంద్రారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, కాలనీ అభివృద్ధికి అవసరమైన అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మొగుళ్ల కనకా రెడ్డి తదితరులు పాల్గొని, నూతన కమిషనర్‌కు అభినందనలు తెలిపారు. ఆల్విన్ కాలనీ అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని వారు ఆకాంక్షించారు.

## పారిశ్రామిక ప్రదర్శనలో అటవీ శాఖ స్టాల్

**హైదరాబాద్,జనవరి7( వెలుతురు):**
నాంపల్లి అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనలో ఏర్పాటు చేసిన అటవీ శాఖ స్టాల్‌ను తెలంగాణ రాష్ట్ర అటవీశాఖ ప్రధాన అటవీ సంరక్షకులు డా. సువర్ణ బుధవారం ప్రారంభించారు. అటవీలు, పర్యావరణ పరిరక్షణ, జీవ వైవిధ్యం మరియు వన్యప్రాణుల సంరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు తెలంగాణ అటవీ శాఖ చేపడుతున్న వివిధ కార్యక్రమాలను ప్రదర్శించడమే ఈ స్టాల్ ప్రధాన ఉద్దేశ్యం. ఈ అటవీ శాఖ ప్రదర్శనలో అటవీ సంరక్షణ, వన్యప్రాణి నిర్వహణ, పరిశోధన, సమాజ భాగస్వామ్యం వంటి విభాగాల్లో శాఖ చేపడుతున్న కార్యక్రమాలను సమగ్రంగా చూపిస్తున్నారు. వివిధ నమూనాలు, పోస్టర్లు, సమాచార ఫలకాలు మరియు ఇంటరాక్టివ్ అంశాల ద్వారా అన్ని వయస్సుల సందర్శకులకు అటవీల ప్రాముఖ్యత, పర్యావరణ సమతుల్యతలో వాటి పాత్ర గురించి అవగాహన కల్పించేలా ఏర్పాటు చేశారు. ఫారెస్ట్ కాలేజ్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ , నెహ్రూ జూలాజికల్ పార్క్, అమ్రాబాద్ టైగర్ రిజర్వ్, అలాగే వెదురు ఉత్పత్తుల విభాగాల ద్వారా ప్రత్యేక స్టాళ్లు ఏర్పాటు చేశారు. ఈ స్టాళ్లలో పరిశోధన కార్యకలాపాలు, వన్యప్రాణి సంరక్షణ చర్యలు, ఈకో టూరిజం కార్యక్రమాలు మరియు అటవీ ఆధారిత జీవనోపాధుల అభివృద్ధిపై సమాచారం అందిస్తున్నారు. వెదురు ఉత్పత్తుల ప్రదర్శన ద్వారా అటవీ ఆధారిత ఉత్పత్తులకు విలువ జోడించడం, అటవీ ప్రాంత ప్రజలకు ఉపాధి కల్పించడం పై శాఖ దృష్టిని తెలియజేస్తోంది. ఈఅఖీఎ ద్వారా తయారైన స్వచ్ఛమైన తేనె విక్రయం ఈ ప్రదర్శనలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ఇది సహజ అటవీ ఉత్పత్తుల ప్రోత్సాహం మరియు శాస్త్రీయ తేనెటీగల పెంపకం పట్ల అటవీ శాఖ చేస్తున్న కృషికి ప్రతీకగా నిలుస్తోంది. పిల్లలు మరియు కుటుంబాల కోసం ప్రత్యేకంగా పక్షుల మినీ జూ ఏర్పాటు చేయబడింది. దీని ద్వారా చిన్నారులు పక్షుల వైవిధ్యాన్ని దగ్గరగా చూసి తెలుసుకునే అవకాశం కలుగుతోంది. అంతేకాకుండా అటవీ శాఖ కార్యకలాపాలు, వన్యప్రాణి సంరక్షణ కార్యక్రమాలు, రాష్ట్రవ్యాప్తంగా సాధించిన విజయాలను చూపించే వీడియోలను నిరంతరం ప్రదర్శించే ఏర్పాటు చేశారు. జంతువుల ప్రతిరూపాలతో సెల్ఫీ పాయింట్లు ఏర్పాటు చేయడం ద్వారా సందర్శకులను ఆకట్టుకునేలా, అలాగే వన్యప్రాణి సంరక్షణ సందేశాన్ని సృజనాత్మకంగా అందించేలా ప్రత్యేక ఆకర్షణలు కల్పించారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో శ్రీ రత్నాకర్ జౌహరి, శ్రీమతి ప్రియాంక వర్గీస్, శ్రీ కృష్ణ, పాల్గొన్నారు.

## డ్రగ్స్ పార్టీపై పోలీసుల దాడి

**- పట్టుబడ్డ వారిలో ఎఆర్ కానిస్టేబుల్**


**హైదరాబాద్,జనవరి7( వెలుతురు):**



గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రగ్స్ పార్టీ జరుగుతుందన్న పక్కా సమాచారంతో ఈగల్ టీమ్ సోదాలు నిర్వహించింది. కొండాపూర్ మసీద్‌బండ సమీపంలో ఉన్న కోవే స్టేస్‌లో కొందరు వ్యక్తులు డ్రగ్స్ తీసుకుంటున్నట్లు తెలియడంతో ఈగల్ టీమ్ ఆకస్మిక దాడి చేసింది. సోదాల సమయంలో.. అక్కడ మద్యం సేవిస్తున్న ఏడుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారికి డ్రగ్ కిట్స్ ద్వారా పరీక్షలు నిర్వహించగా.. ఏడుగురిలో ఐదుగురికి గంజాయి పాజిటివ్ వచ్చింది. వీరిలో హైదరాబాద్‌కు చెందిన ఏఆర్ కానిస్టేబుల్ కూడా ఉండటం గమనార్హం. పట్టుబడిన వారిలో నలుగురు స్నేహితులు ఉన్నారు. వారంతా 2019లో హోటల్ మేనేజ్‌మెంట్ పూర్తి చేశారు. గతంలో ఓ స్నేహితుడి పెళ్లి వేడుకకు వెళ్లిన సమయంలో వీరు మొదటిసారి డ్రగ్స్ రుచి చూశారు. ఆ సరదా.. కాలక్రమేణా వ్యసనంగా మారింది. అప్పటి నుంచి ఈ నలుగురూ తరచూ ఒకచోట చేరి డ్రగ్స్ సేవించడం అలవాటుగా మార్చుకున్నట్లు పోలీసులు గుర్తించారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. వారికి డ్రగ్స్ ఎక్కడి నుంచి సరఫరా అవుతుందనే కోణంలో విచారణ వేగవంతం చేశారు.

# ప్రభుత్వ భూమిపై అక్రమ నిర్మాణం.. ఆపాల్సిందే!

## పల్లె ప్రకృతి వన భూమిపై కళ్లెం వేసిన రెవిన్యూ అధికారులు...



**జహీరాబాద్ వెలుతురు జనవరి 07 :**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం పరిధిలోని కోహీర్ మండలం సజ్జపూర్ గ్రామంలో ప్రభుత్వ భూమిపై జరుగుతున్న అక్రమ నిర్మాణాలు తీవ్ర వివాదానికి దారితీస్తున్నాయి. గ్రామంలోని 21 సర్వే నంబర్‌కు చెందిన ప్రభుత్వ భూమిలో బ్యాగరి రాములు అక్రమంగా ఇల్లు నిర్మించడంతో, ఈ అంశం ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

**ఇదివరకే కూల్చివేత ఉ మళ్లీ అదే ప్రయత్నం**

అక్రమ నిర్మాణం చేపట్టిన విషయాన్ని గుర్తించిన గ్రామ పంచాయతీ అధికారులు 15 రోజుల క్రితం నోటీసులు జారీ చేసి జేసీబీ ద్వారా నిర్మాణాన్ని కూల్చివేశారు. అనంతరం కోహీర్ మండల రెవిన్యూ అధికారులు, తహసీల్దార్ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలన చేపట్టారు. 21 సర్వే నంబర్ భూమి పూర్తిగా ప్రభుత్వ పరిధిలోనిదని, ఈ భూమిని ప్రభుత్వం పల్లె ప్రకృతి వనం కోసం కేటాయించిందని అధికారిక రికార్డుల ఆధారంగా స్పష్టం చేశారు.

**ఎస్సీ, ఎస్టీ కమిషన్ విచారణ ఉ వివాదాస్పద పరిణామాలు**

ఈ వ్యవహారంపై తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సజ్జపూర్ గ్రామంలో విచారణ చేపట్టి సమావేశం నిర్వహించారు. అనంతరం మళ్లీ మంగళవారం గ్రామానికి వచ్చిన ఆయన, బాధిత కుటుంబానికి రూ.25 వేల ఆర్థిక సహాయం అందజేశారు. అయితే, అదే ప్రభుత్వ భూమిలో పల్లె ప్రకృతి వనంలో భూమి పూజ నిర్వహించి వెళ్లడం మరింత వివాదానికి దారితీసింది.

**మళ్లీ అక్రమ నిర్మాణరౌ రెవిన్యూ కఠిన హెచ్చరిక**

ఇదిలా ఉండగా, బుధవారం మళ్లీ పల్లె ప్రకృతి వనంగా కేటాయించిన ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణం ప్రారంభించడంతో స్థానిక రెవిన్యూ అధికారులు మరోసారి నోటీసులు జారీ చేసి పనులను తక్షణమే నిలిపివేయాలని ఆదేశించారు. అన్ని ప్రభుత్వ రికార్డుల్లో భూమి ప్రభుత్వమై ఉన్నప్పటికీ, కమిషన్ చైర్మన్‌ను సైతం తప్పుదోవ పట్టించే ప్రయత్నం జరిగిందని అధికారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.





**ప్రభుత్వ భూమి కాపాడతాం ఉ చట్టపర చర్యలు తప్పవు**

ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన బాధ్యత తమపై ఉందని రెవిన్యూ అధికారులు స్పష్టం చేశారు. 21 సర్వే నంబర్ ప్రభుత్వ భూమిలో ఎవరైనా అక్రమంగా ఇళ్లు లేదా షెడ్లు నిర్మిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పల్లె ప్రకృతి వనాన్ని ఆక్రమణల నుంచి కాపాడి, ప్రజా ప్రయోజనాలకు వినియోగిస్తామని అధికారులు తేల్చిచెప్పారు.

# జహీరాబాద్‌లో ఖిజర్ యప్పై - 4 గోల్డ్ కప్ క్రికెట్ టోర్నీ ఘన ఆరంభం

**- దేశం నలుమూలల ఆటగాళ్లతో జహీరాబాద్‌లో క్రికెట్ సందడి...**
**- కులమతాలకు అతీతంగా క్రీడలు... స్థానిక యువతకు ప్రేరణగా టోర్నీ :**
**- ముఖ్య అతిథి పీపీ సుభాష్ రాథోడ్...**









**జహీరాబాద్ వెలుతురు జనవరి 07:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ ప్రాంతంలో క్రికెట్ క్రీడలను సజీవంగా ఉంచుతూ స్థానిక యువ ఆటగాళ్లలో ఆత్మవిశ్వాసం, క్రీడాస్ఫూర్తిని పెంపొందించేలా ఇంతపెద్ద ఎత్తున టోర్నీ నిర్వహించడం అభినందనీయమని స్థానిక కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్, టోర్నీ ముఖ్య అతిథి సుభాష్ రాథోడ్ అన్నారు. పట్టణంలోని బాగారెడ్డి క్రీడా మైదానంలో బుధవారం ఖిజర్ యప్పైఉ4 గోల్డ్ కప్ క్రికెట్ పోటీలను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా బెలూన్లను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపిస్తూ టోర్నీకి అధికారికంగా శ్రీకారం చుట్టారు. కులమతాలకు అతీతంగా క్రీడలను నిర్వహిస్తూ దేశం నలుమూలల నుంచి క్రీడాకారులను జహీరాబాద్‌కు తీసుకువచ్చి, స్థానిక యువతలో క్రికెట్‌పై మక్కువ పెంచుతున్న ఖిజర్ యప్పై నిర్వాహకుల చొరవ ప్రశంసనీయమని ఆయన కొనియాడారు. ఇటువంటి టోర్నీలు గ్రామీణ ప్రాంతాల యువతకు తమ ప్రతిభను ప్రదర్శించుకునే వేదికగా నిలుస్తాయని పేర్కొన్నారు. టోర్నీ ప్రారంభ పోటీలో జై సేవాలాల్ జహీరాబాద్, అనస్ క్రికెట్ క్లబ్ హైదరాబాద్ జట్ల మధ్య ఉత్కంఠభరితమైన మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచిన జై సేవాలాల్ జట్టు బ్యాటింగ్ ఎంచుకొని నిర్ణీత 18 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 163 పరుగులు చేసింది. 164 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన అనస్ జట్టు 9 వికెట్ల నష్టానికి 140 పరుగులకే పరిమితమవడంతో జై సేవాలాల్ జట్టు 23 పరుగుల తేడాతో విజయం సాధించి క్వార్టర్ ఫైనల్‌కు అర్హత సాధించింది. 74 పరుగులతో జట్టును విజయంలో నడిపించిన భరత్ శర్మకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును ముఖ్య అతిథి జి. శుక్లవర్ధన్ రెడ్డి చేతుల మీదుగా వెయ్యి రూపాయల నగదు, ట్రోఫీతో అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు మోహన్ రాథోడ్, భీంరావు, ప్రేమ్ రాథోడ్, కృష్ణ చవాన్, పాండురంగారెడ్డి, ఆహ్వాన కమిటీ చైర్మన్ రాములు నేత, మీడియా ఇంచార్జ్ మహేబూబ్ అలీ, అదం యప్పై, అబుద్ యప్పై, తహ యప్పై, నిర్వాహకులు మక్సుద్ అలీ, మొహమ్మద్ అలీ, రాంచరణ్, వ్యాఖ్యాతలు అబ్దుల్లా సిద్దిఖీ, జయచంద్ రాథోడ్, మొహమ్మద్ ఫెరోజ్, సయ్యద్ మహేబూబ్ అలీ, విజయ్ రాథోడ్, మొయిజ్ లష్కరి తదితరులు పాల్గొన్నారు.

# కోహిర్ రైల్వే గేట్ వద్ద ప్రమాదానికి చెక్

**- 25,000 కేవీ విద్యుత్ లైన్ కింద దెబ్బతిన్న రక్షణ ఆర్చ్‌లు మరమ్మతులు...**
**- ఫిర్యాదుకు స్పందించిన రైల్వే అధికారులు...**

**జహీరాబాద్ వెలుతురు జనవరి 07:**
సంగారెడ్డి జిల్లా కోహిర్ రైల్వే గేట్ వద్ద 25,000 కేవీ విద్యుత్ లైన్ కింద భారీ వాహనాల రాకపోకలను నియంత్రించేందుకు ఏర్పాటు చేసిన రక్షణ ఆర్చ్‌లు కొంతకాలంగా దెబ్బతిని ప్రమాదకర స్థితిలో ఉన్నాయి. ఈ కారణంగా గేట్ దాటే భారీ వాహనాలు, ద్విచక్ర వాహనదారులు, పాదచారులు తీవ్ర ప్రమాదాన్ని ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా రాత్రి వేళల్లో ప్రమాదం సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉండటంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదకర పరిస్థితిపై ఎనిమిది రోజుల క్రితం కోహిర్ బీఆర్ఎస్ వైస్ ప్రెసిడెంట్ ఫిర్దోస్ సర్వర్ రైల్వే స్టేషన్ మేనేజర్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ప్రజల భద్రతను ప్రధానంగా పరిగణలోకి తీసుకున్న రైల్వే అధికారులు ఫిర్యాదును సీరియస్‌గా తీసుకుని వెంటనే స్పందించారు. బుధవారం కోహిర్ రైల్వే గేట్ వద్ద ఉన్న రక్షణ ఆర్చ్‌లను పూర్తిగా మరమ్మతులు చేపట్టి, కాంక్రీట్ మిశ్రమం తదితర బలమైన నిర్మాణ సామగ్రితో పటిష్టంగా ఫిక్స్ చేశారు. ఈ పనులు పూర్తయ్యాక ఆర్చ్‌లు మళ్లీ భద్రతతో





కూడిన స్థితికి చేరుకున్నాయి. ఈ చర్యతో భారీ వాహనాలు సురక్షితంగా రాకపోకలు సాగించడంతో పాటు సాధారణ ప్రయాణికులు, పాదచారులు నిశ్చింతగా గేట్ దాటే అవకాశం ఏర్పడింది. ప్రజా భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ ఫిర్యాదుకు వెంటనే స్పందించిన రైల్వే అధికారులను కోహిర్ బీఆర్ఎస్ వైస్ ప్రెసిడెంట్ ఫిర్దోస్ సర్వర్‌తో పాటు స్థానిక ప్రజలు అభినందించారు. ఇటువంటి ముందస్తు చర్యలతో ప్రమాదాలను నివారించవచ్చని వారు పేర్కొన్నారు.

## కవిత రాజీనామాను ఆమోదించాం: గుత్తా

**హైదరాబాద్,జనవరి7( వెలుతురు):**




ఎమ్మెల్సీ కవిత వచ్చి విజ్ఞప్తి చేయడంతోనే ఆమె రాజీనామాను ఆమోదించినట్లు తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తెలిపారు. భావోద్వేగంతో రాజీనామా చేసినప్పుడు కొంతకాలం వేచిచూస్తామని.. ఆమె విషయంలోనూ అదే జరిగిందన్నారు. హైదరాబాద్‌లో మీడియాతో ఆయన మాట్లాడారు. కవిత కొత్త పార్టీ ప్రకటనపైనా గుత్తా స్పందించారు. 'రాష్ట్రంలో కొత్తగా పార్టీలు పెట్టాల్సినంత అవసరం లేదు. కొత్త పార్టీ వచ్చినా మనుగడ కష్టం. గతంలో వచ్చిన పలు రాజకీయ పార్టీలు కనుమరుగయ్యాయి. ఏ ప్రాతిపదికన డీలిమిటేషన్ చేపడతారనే దానిపై స్పష్టత లేదు. జనాభా ప్రాతిపదికన జరిగిన దక్షిణాది రాష్ట్రాలకు నష్టం. హిల్ట్ విధానం ద్వారా ఎలాంటి అవినీతి జరగదు. కాలుష్యం కట్టడికి పారిశ్రామిక భూముల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం నిర్ణయించింది. ఉపాధి హామీ పథకంలో గాంధీ పేరు తొలగించడం సరికాదు' అని గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు.

# దైవ దర్శనం.. మోక్షానికి మార్గం..!


**- బర్దిపూర్ దత్తగిరి క్షేత్రంలో ఒకే చోట ద్వాదశ జ్యోతిర్లింగాల దర్శనం మహా అదృష్టం...**
**- కేదార్నాథ్ ప్రధాన అర్చకులు శివలింగ స్వామి...**

**జహీరాబాద్ వెలుతురు జనవరి 07 :**
దేశవ్యాప్తంగా విస్తరించిన 12 ద్వాదశ జ్యోతిర్లింగాలను దర్శించుకోవడం ద్వారా అపారమైన ఆధ్యాత్మిక ఫలాలు లభిస్తాయని శైవ శాస్త్రాలు, పురాణాలు స్పష్టంగా పేర్కొంటున్నాయని, అలాంటి అరుదైన అవకాశాన్ని బర్దిపూర్ దత్తగిరి క్షేత్రం భక్తులకు అందిస్తోందని ప్రపంచ ప్రఖ్యాత పుణ్యక్షేత్రం కేదార్నాథ్ ప్రధాన అర్చకులు శివలింగ స్వామి అన్నారు. బుధవారం తన తల్లితో కలిసి సంగారెడ్డి జిల్లా బర్దిపూర్‌లోని దత్తగిరి మహారాజ్ ఆశ్రమాన్ని శివలింగ స్వామి సందర్శించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలో ఉన్న దత్తాత్రేయ స్వామి ఆలయం, ద్వాదశ జ్యోతిర్లింగాలు, పంచవృక్షలు, రేణుకా మాత ఆలయాలలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన నక్షత్ర వనాన్ని సందర్శించి



అక్కడి ఆధ్యాత్మిక విశేషాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శివలింగ స్వామి మాట్లాడుతూ, ఒకే చోట ద్వాదశ జ్యోతిర్లింగాల దర్శనం కలగడం భక్తులకు మహా వరమని పేర్కొన్నారు. ఆలయ దర్శనం ద్వారా మనస్సుకు ప్రశాంతత, ఆత్మశాంతి లభించడంతో పాటు ఆరోగ్యం, మానసిక స్థైర్యం పెరుగుతాయని తెలిపారు. దైవభక్తి మన జీవితానికి దిశానిర్దేశం చేస్తుందని, ప్రతి ఒక్కరూ ధార్మిక మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. శివలింగ స్వామికి ఆశ్రమ పీఠాధిపతి అవధూత గిరి మహారాజ్, సిద్ధేశ్వరానందగిరి మహారాజ్‌లు ఘన స్వాగతం పలికారు. అనంతరం శాలువాతో సత్కరించి ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాతృశ్రీ అనసూయ మాత, ఆనందగిరి, నందినీగిరి, ఆశ్రమ సిబ్బంది, అలాగే తెలంగాణతో పాటు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అనేక మంది భక్తులు పాల్గొని ప్రత్యేక పూజల్లో భాగస్వాములయ్యారు. బర్దిపూర్ దత్తగిరి క్షేత్రం ఆధ్యాత్మిక శక్తికేంద్రంగా విరాజిల్లుతోందని భక్తులు కొనియాడారు.

## భారతరత్న అమర్త్య సేన్ ను ఎన్నికల కమిషన్ SIR పేరిట నోటీసులు జారీ చేయడం అత్యంత దారుణం మరియు అప్రజాస్వామికం.



**కలకత్తా వెలుతురు జనవరి 07:** అమర్త్య సేన్ 1933లో పశ్చిమ బెంగాల్‌లోని శాంతినికేతన్‌లో పుట్టారు. ఈయనకు అమర్త్య అని పేరు పెట్టింది స్వయంగా రవీంద్రనాథ్ ఠాగూర్. 1998లో ఈయనకు ఆర్థిక శాస్త్రంలో నోబెల్ బహుమతి వచ్చింది. సంక్షేమ ఆర్థిక శాస్త్రం మీద ఈయన చేసిన పరిశోధనలకు ఈ గౌరవం దక్కింది. ఆ తర్వాత ఏడాది 1999లోనే భారత ప్రభుత్వం అత్యున్నత పురస్కారం భారతరత్నను ఇచ్చి సత్కరించింది. కరువులు ఎందుకు వస్తాయనే దానిపై ఈయన చేసిన విశ్లేషణ ప్రపంచాన్నే ఆశ్చర్యపరిచింది. ఆహారం లేక కరువు రాదని, ఉన్న ఆహారాన్ని పంపిణీ చేయడంలో జరిగే లోపాల వల్లే వస్తుందని ఈయన నిరూపించారు.దేశ అభివృద్ధి అంటే కేవలం ఆదాయం పెరగడం కాదు, ప్రజల ఆరోగ్యం, విద్య, స్వేచ్ఛ పెరగడమే అసలైన అభివృద్ధి అని ఈయన బలంగా నమ్మారు.ప్రపంచవ్యాప్తంగా వాడుతున్న హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇండెక్స్ (HDI) తయారీలో ఈయన పాత్ర చాలా ఉంది.ఇంతటి మహోన్నత వ్యక్తికి, భారత రత్న గ్రహీతకు ఎన్నికల కమిషన్ SIR పేరిట నోటీసులు జారీ చేయడం అత్యంత దారుణం మరియు అప్రజాస్వామికం.90 ఏళ్లు పైబడిన అంతర్జాతీయ మేధావిని ఓటరు జాబితా సవరణ పేరుతో వేధించడం ఆయనను అవమానించడమే..నోబెల్ బహుమతితో దేశ గౌరవాన్ని ప్రపంచస్థాయిలో నిలబెట్టిన వ్యక్తిని ఇలాంటి సాంకేతిక కారణాలతో నోటీసుల ద్వారా ఇబ్బంది పెట్టడంబీజేపీ ప్రభుత్వ వ్యవస్థల వైఫల్యానికి నిదర్శనం.

## ఖాళీగా ఉన్న భూమిని విద్య అభివృద్ధికి ఉపయోగించాలని కోరిన ఉర్దూ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఇస్తియాక్ అహ్మద్



**రంగారెడ్డి జిల్లా, వెలుతురు జనవరి 07:** ఉర్దూ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఇస్తియాక్ అహ్మద్ గారు ఉర్దూ యూనివర్సిటీ కీ సంబంధించిన యూనివర్సిటీ భూమిలో భవిష్యత్తులో కొత్తగా నిర్మించబోయే భవనాల గురించి మరియు కొత్తగా వచ్చే కోర్సుల గురించి జిల్లా కలెక్టర్ కు చాలా క్షణ్ణంగా వివరించగా జిల్లా కలెక్టర్ రంగారెడ్డి గారు సంతృప్తి వ్యక్తం చేసి లిఖిత పూర్వకంగా వివరణ సమర్పించినట్లయితే యూనివర్సిటీకీ జారీ చేసిన నోటీసును విరమించుకోనున్నట్లు హామీ ఇచ్చినట్లు తెలిసినది. మరియు ఖాళీగా ఉన్న భూమిని విద్య అభివృద్ధికి ఉపయోగించాలని కోరినట్లు తెలిసినది.

## డైలీ సీరియల్‌లా ఫోన్ ట్యాపింగ్ విచారణ

- అన్ని వేళ్లూ ఒకేవైపు చూపిస్తున్నా చర్యలేవీ
- అసెంబ్లీ నుంచి బిఆర్ఎస్ పారిపోయింది
- బిజెపి మాత్రమే సమర్థ విపక్షంగా పనిచేసింది
- మెదక్ ఎంపి రఘునందన్ రావు



**మెదక్,జనవరి7( వెలుతురు):** ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ డైలీ సీరియల్‌లా సాగుతోందని బీజేపీ సీనియర్ నేత, మెదక్ ఎంపీ ఎం.రఘునందన్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. బుధవారం మెదక్‌లో రఘునందన్ రావు మాట్లాడుతూ.. ఫోన్ ట్యాపింగ్ కేసు డైలీ సీరియల్‌లా సాగుతోందని వ్యంగ్యంగా అన్నారు. కొండను తవ్వి ఎలుకను ఈ సిట్ పడుతుందో లేదో అంటూ సందేహం వ్యక్తం చేశారు. డేటాను సర్వీస్ ప్రొవైడర్ల వద్ద తీసుకోవచ్చునని అభిప్రాయపడ్డారు. నేడు కొండల్ రెడ్డి, రేపు ఆయన డ్రైవర్ ఇలా ఎన్నాళ్లు అంటూ? సిట్ వ్యవహారశైలిపై ఆయన కొంత అసహనం వ్యక్తం చేశారు. కర్త, కర్మ అన్ని ఒకరివైపే వేలు చూపిస్తున్నాయని.. కానీ ఆయనను పిలిచేందుకు భయపడుతున్నారంటూ రఘునందన్ పరోక్షంగా కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ తతంగమంతా ఎన్నికల కోసం పిలుస్తున్నట్లుగా ఉందన్నారు. ఃూఎః కాస్తా అఎః(కాంగ్రెస్ ఇన్వెస్టిగేషన్ టీమ్)లా మారిందంటూ ఎద్దేవా చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఫస్ట్ బాధితుడిని తానేనని గుర్తు చేశారు. మొక్కుబడిగా ఐదు రోజులు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించిం దంటూ రాష్ట్ర ప్రభుత్వంపై రఘునందన్ రావు మండిపడ్డారు. అసెంబ్లీని బాయ్‌కాట్ చేసి.. ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ పూర్తి వైఫల్యం చెందిందని విమర్శించారు. నీటి అంశాలపై చర్చకు పాలక పక్షం మీనమేషాలు లెక్కిస్తే.. బీఆర్ఎస్ పార్టీ భయపడి పారిపోయిందని పేర్కొన్నారు. తమ సంఖ్య తక్కువ ఉన్నా గట్టిగా పోరాడి.. పాలక పక్షాన్ని బీజేపీ నిలదీసిందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా బీజేపీ శాసనసభా పక్ష నేత మహేశ్వర రెడ్డిని అభినందిస్తున్నానని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగిస్తుంటే.. 20 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కూడా సభలో లేరని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది పాలమూరు జిల్లా మీద, కృష్ణా జలాల మీద కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధి ఇదంటూ అధికార పార్టీ సభ్యులపై నిప్పులు చెరిగారు. కొంతమంది తమ పార్టీ నుంచి వలసపోతే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. ఆలోచించుకోవాలంటూ వలస నేతలకు ఈ సందర్భంగా ఆయన కీలక సూచన చేశారు. యెన్నెం శ్రీనివాస రెడ్డి కూడా తమ పార్టీ నుంచి వెళ్లిన వారేనని గుర్తు చేశారు. ఆలోచించుకోవాలంటూ ఆయనకు హితవు పలికారు. అటు కాంగ్రెస్, ఇటు బీఆర్ఎస్‌లపై పోరాడేది.. ప్రజల పక్షాన ఉండేది బీజేపీ మాత్రమేనని ఎంపీ స్పష్టం చేశారు. తమ పార్టీలో కొత్త పాత అనేది ఏమీలేదని కుండబద్దలు కొట్టారాయన. కల్వకుంట్ల కవిత పార్టీ స్థాపిస్తే.. దేశంలో 6202వ పార్టీ అవుతుందన్నారు. ఎవరు కొత్త పార్టీ పెట్టిన తాము స్వాగతిస్తామని స్పష్టం చేశారు. ఒక నటుడు సినిమాకు టికెట్ల ధర పెంచి మరో నటుడికి పెంచకపోతే అది పక్షపాతం అవుతుందన్నారు. అందరికీ ఒకటే రూల్ ఉండాలి.. అన్ని సినిమాలకు ఒకటే రూల్ ఉండాలని రఘునందన్ తెలిపారు.

## 19న సిఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా

# మేడారం ఆధునీకరణ పనుల ప్రారంభం

- వరంగల్ అభివృద్ధి పనులకు వారంలోగా టెండర్లు
- వరంగల్‌లో క్రీడాస్టేడియం, స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటుకు చర్యలు
- వరంగల్ ప్రాంతంలో మధ్యతరగతి వారికి హౌసింగ్ బోర్డు ద్వారా ఇండ్ల నిర్మాణం
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి






**వెలుతురు వరంగల్ / హైదరాబాద్ జనవరి 07:** చరిత్ర కలిగిన సమ్మక్క సారలమ్మ గద్దెల ఆధునీకరణ పనుల దాదాపు 95 శాతం పూర్తయ్యాయని , సుమారు 300 కోట్ల రూపాయిల వ్యయంలో చేపట్టిన నిర్మాణ పనులను గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఈనెల 19న ప్రారంభిస్తారని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. బుధవారం వరంగల్‌లో ఉమ్మడి జిల్లాలోని 12 అసెంబ్లీ నియోజకవర్గాలలో చేపడుతున్న ప్రగతి పనులు, మేడారం జాతర ఏర్పాట్లపై ఆయన రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ మంత్రి సీతక్క, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డితో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడారు. వరంగల్ పట్టణాభివృద్దికి సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా నాలుగు వేల కోట్ల రూపాయిలను మంజూరు చేశారు. దశల వారీగా చేపట్టే కార్యక్రమాల్లో భాగంగా కోర్ అర్బన్ ప్రాంతాల్లోని వరద తాకిడికి గురైన ప్రజలకు తొలుత సౌకర్యాలు కల్పించేందుకు నిర్ణయించాం. ఇక్కడ తొలుత డ్రైనేజీ పనులు చేపడతాం. సుమారు 570 కోట్ల రూపాయిల వ్యయంతో చేపట్టే మౌలిక సదుపాయల కోసం కూడా మరో వారం రోజుల్లో టెండర్లు పిలుస్తాం. తాగునీటి సదుపాయాల విస్తరణకు కూడా టెండర్లు ఆహ్వానిస్తాం. ఇందిరమ్మ ఇండ్లు, 2 బిహెచ్‌కె ఇండ్ల మంజూరుతోపాటు ఈ ప్రాంతంలో మధ్య తరగతి, మరీ అత్యల్ప ఆదాయం గల మధ్యతరగతి వారి కోసం యుద్ధప్రాతిపదికన హౌసింగ్ బోర్డు తరపున కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు తరహాలో ఇండ్లు కట్టించేందుకు గాను చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించాం. వరంగల్ ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి భూసేకరణ త్వరలో పూర్తిచేసేలా ఆదేశాలిచ్చాం భద్రకాళి ఆలయం మాడవీధుల పనులు, చెరువుతో పూడిక తీసివేత, ఇతర పునరుద్ధరణ పనులకు వర్షాల కారణంగా అంతరాయం కలిగింది. ఈ పనుల పూర్తి కోసం ప్రత్యేక ఆదేశాలు ఇస్తున్నాం.

హైదరాబాద్ తర్వాత వరంగల్ ను రెండవ రాజధానిగా మార్చేందుకు ప్రయత్నిస్తూ వరదల కారణంగా దెబ్బతింటున్న కాకతీయ టెక్స్‌టైల్ పార్క్‌ను తిరిగి పునరుద్దరించేందుకు ఆదేశించాం. సుమారు 1100 కోట్ల రూపాయిలతో నిర్మిస్తున్న 24 అంతస్థుల ఆసుపత్రి నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తిచేసి వచ్చే ఏప్రల్ నెలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించాలని నిర్ణయించాం. వరంగల్ ను హెల్త్ సిటీగా మార్చాలని ప్రభుత్వం యోచిస్తోంది. వరంగల్ విమానాశ్రయం ఏర్పాటుకు సంబంధించి భూసేకరణ కార్యక్రమాన్ని పూర్తి చేసిన కలెక్టర్, ఇతర అధికారులను అభినందిస్తున్నాను. వరంగల్‌లో క్రీడా స్టేడియం, ప్రత్యేకంగా స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటుకు కోసం డిపీఆర్‌ను రూపొందించాలని ఆదేశించాం. సుమారు 200 సంవత్సరాల వరకు చెక్కుచెదరని రీతిలో రాతి కట్టడాలతో మేడారం అభివృద్ధి పనులు చేపట్టాం. తెలంగాణతోపాటు గిరిజన గిరిజనేతరులు, దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే వారికోసం భారీ ఏర్పాట్లు చేశామని మంత్రి పొంగులేటి వెల్లడించారు.

## మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అండర్- 19 టీ20 క్రిట్ ఛాంపియన్‌షిప్ - 2026 టోర్నీని ఘనంగా ప్రారంభించిన టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్

**హైదరాబాద్ వెలుతురు జనవరి 07:** అంబర్పేట్ వాటర్ గ్రౌండ్స్‌లో నిర్వహిస్తున్న మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అండర్ఉ19 టీ20 క్రిట్ ఛాంపియన్‌షిప్ఉ2026 టోర్నీని టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మాజీ పీసీసీ అధ్యక్షులు వి. హనుమంతరావు అధ్యక్షత వహించారు. యువతలో క్రీడా ప్రతిభను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ప్రతి ఏటా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ గారి పేరిట ఈ ఛాంపియన్‌షిప్ లీగ్‌ను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. రాజీవ్ గాంధీ గారు యువతకు అవకాశాలు కల్పించిన దూరదృష్టి గల నాయకుడని గుర్తు చేశారు. క్రీడలు క్రమశిక్షణ, నాయకత్వం, సమన్వయాన్ని నేర్పుతాయని, ఇలాంటి టోర్నీలు భవిష్యత్ క్రీడాకారులను తయారు చేస్తాయని అన్నారు. రాష్ట్రంలో యువత అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి అజారుద్దీన్, ఎమ్మెల్యేలు నవీన్ యాదవ్, శ్రీ గణేష్, ఎంపీ రఘువీర్ రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్లు శివసేనారెడ్డి, ఫయిమ్








ఖురేషి, మెట్టు సాయికుమార్, డీసీసీ నేత మోత రోహిత్తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, క్రీడాభిమానులు, యువ క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఫిబ్రవరిలో మున్సిపల్ ఎన్నికలు ?



అదనపు కలెక్టర్లు, మున్సిపల్, కార్పొరేషన్ కమిషనర్లతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు తీసుకోవాల్సిన చర్యలు, టైమ్‌లైన్స్‌పై కమిషన్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసారు. అందుకోసం బుధవారం జిల్లా కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లతో రాష్ట్ర ఎన్నికల సంఘం ఉన్నతాధిరులు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఃాష్ట్ర వ్యాప్తంగా గతేడాది డిసెంబర్‌లో మూడు విడతలుగా గ్రామ పంచాయతీ ఎన్నికలను రాష్ట్ర ఎన్నికల సంఘం విజయవంతంగా నిర్వహించింది. తాజాగా.. మున్సిపల్ ఎన్నికలు నిర్వహించేందుకు సన్నాహాలు చేపట్టింది. అందుకోసం జిల్లా, మున్సిపల్ ఉన్నతాధికారులతో ఎస్ఈసీ కీలక సమావేశం నిర్వహించింది. ఈ మున్సిపల్ ఎన్నికలు ఫిబ్రవరిలో జరుగుతాయని ఒక చర్చ సైతం సాగుతోంది. ఈ క్రమంలో తాజా ఆదేశాల మేరకు జనవరి 12లోగా ఓటర్ల తుది జాబితా ప్రచురించాలని ఈ సందర్భంగా ఆయా అధికారులను ఎస్ఈసీ ఆదేశించింది. అలాగే జనవరి 13న టీ పోల్ యాప్‌లో పోలింగ్ స్టేషన్ల ముసాయిదా జాబితా అప్‌లోడ్ చేయాలని స్పష్టం చేసింది. ఇక.. జనవరి 16న పోలింగ్ స్టేషన్ల వారీగా.. ఫొటోలతో కూడిన తుది ఓటర్ల జాబితా ప్రచురించాలని సూచించింది. బ్యాలెట్ బాక్సులు, అవసరమైన సామగ్రి సిద్ధం చేయాలని జిల్లా ఉన్నతాధికారులకు ఎస్ఈసీ ఆదేశించింది. ఇక 2019 నాటి ఓటర్ల జాబితానే ప్రాతిపదికగా తీసుకోవాలని స్పష్టం చేసింది. పోలింగ్ స్టేషన్లలో బీఎల్‌వోల ద్వారా ఓటర్ల వివరాలను పరిశీలన చేయాలని సూచించింది. ఆన్‌లైన్‌లో కూడా ఓటరు నమోదు, మార్పులకు అవకాశమిచ్చిందని వివరించింది. ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ బృందాల ఏర్పాటుకు ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల నియమావళిని కఠినంగా అమలు చేయాలని జారీచేసిన ఆదేశాల్లో ఎస్ఈసీ స్పష్టం చేసింది. జనవరి 12 వరకు క్లెయిమ్స్, అభ్యంతరాల స్వీకరణ, 13 వరకు అభ్యంతరాల పరిశీలన ప్రారంభం, 16న ఓటరు జాబితా విడుదల చేయాలని ఆదేశం ఇచ్చారు. సమావేశంలో భాగంగా కలెక్టర్లకు ముఖ్యంగా ఓటర్ల జాబితా, పోలింగ్ స్టేషన్ల వివరాల ప్రచురణపై డెడ్‌లైన్లు నిర్దేశించారు. జనవరి 12వ తేదీ నాటికి తుది ఓటర్ల జాబితాను తప్పనిసరిగా ప్రచురించాలని ఈసీ ఆదేశించింది. 13వ తేదీ నాటికి పోలింగ్ స్టేషన్ల వివరాలతో కూడిన ముసాయిదా జాబితాను విడుదల చేసి, వెంటనే టీ పోల్ యాప్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. ఇక, జనవరి 16వ తేదీ లోపు పోలింగ్ స్టేషన్ల పూర్తి వివరాలతో పాటు ఫోటోలతో కూడిన తుది జాబితా, తుది ఓటర్ల జాబితాను వార్డు పరిధిలోని అన్ని పోలింగ్ స్టేషన్లలో ప్రదర్శించాలని ఆదేశించారు. ఈ చర్య ద్వారా ఓటర్లకు తమ పోలింగ్ కేంద్రం, వివరాలు సులభంగా అందుబాటులోకి వస్తాయని ఈసీ పేర్కొంది. ఎన్నికల నిర్వహణకు అవసరమైన మౌలిక వసతులపై కూడా ఈసీ కలెక్టర్లకు దిశానిర్దేశర చేసింది. పోలింగ్‌కు అవసరమైన బ్యాలెట్ బాక్స్‌లు, ఎన్నికల సిబ్బంది నియామకం, రిటర్నింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్స్, సిట్టింగ్/సర్వైలెన్స్ స్క్వాడ్లను నియమించి, ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించాలని కమిషన్ సూచించింది. మరోవైపు, ఎన్నికల ఏర్పాట్లు పారదర్శకంగా, సమయపాలనతో జరిగితేనే ప్రజాస్వామ్య ప్రక్రియ బలోపేతమవుతుందని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ స్పష్టం చేశారు. కలెక్టర్లు ఈ డెడ్‌లైన్లను కచ్చితంగా పాటిస్తూ, అన్ని విభాగాలను సమన్వయం చేసుకుని ఎన్నికలకు సిద్ధం కావాలని ఆదేశించారు. అయితే, మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలకు సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో ఈసీ తీసుకున్న ఈ నిర్ణయాలు ఎన్నికల వేళ కీలకంగా మారనున్నాయి. ఓటర్లకు ఇబ్బందులు లేకుండా ఎన్నికలు జరగాలనే లక్ష్యంతోనే ఈ ఆదేశాలు జారీ చేసినట్లు కమిషన్ వర్గాలు వెల్లడించాయి.

# సురక్షితమైన ఆహారం ప్రజలకు అందేలా పర్యవేక్షణ చేయాలి

**సిద్దిపేట జనవరి7( వెలుతురు):**
సురక్షితమైన ఆహారం ప్రజలకు అందేలా పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అన్నారు కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లాస్థాయి ఫుడ్ సేఫ్టీ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. సురక్షితమైన మంచి ఆహారాన్ని ప్రజలకు అందించాలనేది ప్రభుత్వ ఉద్దేశమని అన్నారు. ముఖ్యంగా పాఠశాలలలో పనిచేసే వంట వారికి, చిన్న పిల్లలకు ఆహారం అందించే అంగన్వాడి కార్యకర్తలకు దశలవారీగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. పాఠశాలలలో మధ్యాహ్న భోజనం అందించే వారికి, పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ సదస్సులను నిర్వహించాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా గల హోటల్స్, రెస్టారెంట్లు ఇతర ఆహర వ్యాపారులు విధిగా అనుమతులు పొంది నియమ నిబంధనలు పాటిస్తూ నాణ్యమైన ఆహారాన్ని ప్రజలకు అందించేలా పర్యవేక్షించాలని ఆదేశించారు. తనిఖీలలో భాగంగా నిత్యవసర పాలు, నూనెలు ఇతర పదార్థాలు తప్పనిసరిగా క్షుణ్ణంగా తనిఖీ చేసి వారి మీద శాఖ పరిరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు పాఠశాలలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి వారి ద్వారా ఇంకా ఎక్కువమందికీ అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజల ఆరోగ్య సంరక్షణలో  ఆహారం చాలా ముఖ్య పాత్ర పోషిస్తున్నందున అధికారులు, ఆహార వ్యాపారులు ఇతర సంస్థలు నియమ నిబంధనలు పాటించి మంచి సురక్షితమైన ఆహారాన్ని ప్రజలకు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్,  హుస్నాబాద్ ఆర్టీవో రామ్మూర్తి, జిల్లా ఆరోగ్యశాఖ అధికారి పి.అమృత శ్రీ. జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ధనరాజ్, జిల్లా పంచాయతీ అధికారి రవీందర్, ఫుడ్ సేఫ్టీ అధికారి జయరాం, జిల్లా సంక్షేమ అధికారి తదితరులు పాల్గొన్నారు.

# దాసారం బస్తిలో ఎమ్మెల్యే తలసాని పర్యటన




**హైదరాబాద్ జనవరి7( వెలుతురు):**
మీరు ఎవరికి భయపడొద్దు. మీకు అండగా ఉంటామని మాజీమంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ దాసారం బస్తీ గుడిసె వాసులకు భరోసా ఇచ్చారు. ఇటీవల సనత్ నగర్ లోని దాసారం బస్తీలో గుడిసె వాసులు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ను కలిసి తమ గుడిసెలు ఖాళీ చేయాలని కొంతమంది వ్యక్తులు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని విన్నవించారు. స్పందించిన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్  అధికారులతో కలిసి దాసారం బస్తీలో పర్యటించి స్థానిక గుడిసె వాసుల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ 35 సంవత్సరాల క్రితం బ్రతుకు దెరువు కోసం నగరానికి వచ్చి ఈ ప్రాంతంలో గుడిసెలు వేసుకొని జీవనం సాగిస్తున్నారని తెలిపారు. వీరు నగరంలోని వివిధ ప్రాంతాలలో చెత్తను సేకరిస్తూ పారిశుధ్య నిర్వహణ తో పాటు జీవనోపాధి పొందుతున్నారని చెప్పారు. గుడిసెలు ఏర్పాటు చేసిన స్థలం మాది అని ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ బోర్డు వారు, మాదే ఈ స్థలం అంటూ కొందరు ప్రయివేట్ వ్యక్తులు గుడిసె వాసులను ఖాళీ చేయించే ప్రయత్నాలు చేస్తున్నారని పేర్కొన్నారు. 2014 లో తాను ఈ ప్రాంతం నుండి ఎమ్మెల్యే గా ఎన్నికైన తర్వాత గుడిసె వాసులకు అన్ని విధాలుగా అండగా ఉంటూ వచ్చామని గుర్తు చేశారు. సరైన సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితుల్లో విద్యుత్, త్రాగునీటి సౌకర్యం కల్పించిన విషయాన్ని గుర్తు చేశారు. ఎన్నో సంవత్సరాల నుండి ఇక్కడే ఉంటూ స్థానికంగా ఓటు హక్కును కూడా కలిగి ఉన్నారని వివరించారు. మీరు అంతా ఐక్యంగా ఉండాలని, ఎవరికి భయపడాల్సిన పని లేదని స్పష్టం చేశారు. మీకు అన్ని విధాలుగా అండగా ఉంటామని, అవసరమైతే మీ తరపున న్యాయపోరాటం కూడా చేస్తామని ప్రకటించారు. మీ ఇల్లు, మీ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తద్వారా మీతో పాటు మీ పరిసరాలలోని ప్రజలు కూడా ఆరోగ్యంగా ఉంటారని చెప్పారు.

# ఏడు గేదేల చోరీ

**వికారాబాద్  జనవరి7( వెలుతురు):**
పరిగి మున్సిపల్ పరిధిలో పశువుల దొంగలు రెచ్చిపోయారు. మల్కాపూర్  శివారులో ఒ పొలం వద్ద ఉన్న షెడ్డులోంచి ఏకంగా ఏడు గేదేలను చోరీ చేసారు. బుధవారం ఉదయం పాలు పితకడానికి వచ్చి చూడగా గేదేలు లేకపోవడంతో రైతు అవాక్కైయాడు. ఓ భారీ వాహానం ఆ ప్రాతంలో తిరిగినట్టు ఆనవాళ్లు గుర్తించారు. పశువుల మెడలకు ఉన్న తాళ్ళను కోసి చోరీ చేసినట్లు గుర్తించారు. పాడి రైతు శివానంద్ పోలీసులు ఫిర్యాదు చేసాడు. గేదేల విలువ దాదాపు ఏడు లక్షలు ఉంటుందంటున్నాడు.

# సీఎన్కే ల్యాబ్ పై అధికారుల దాడి.. పరారీలో ల్యాబ్ ఓనర్..

**హైదరాబాద్ జనవరి7( వెలుతురు):**
మంగళవారం అర్ధరాత్రి కాచిగూడ లోని సీఎన్కే ల్యాబ్స్ పై  డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ (డీసీఏ) అధికారులు, ఈస్ట్ జోన్ పోలీసులు, క్లూస్ టీమ్ సంయుక్తంగా దాడులు నిర్వహించారు. ల్యాబ్ లోని  సిబ్బందిని ప్రశ్నించి మేకలు, గొర్రెల రక్తం నిల్వలు, కొనుగోలు పత్రాలు, ఇతర రికార్డు లను స్వాధీనం చేసుకున్నారు. అక్రమ దందాలో కీలక సూత్రధారిగా భావిస్తున్న సీఎస్కే ల్యాబ్ ఓనర్ నికేశ్ రెండు రోజుల ముందే పారిపోయాడు.  అతడి కోసం పోలీసులు గాలిస్తున్నారు. నికేశ్ దొరికితే ఈ దందాలో ఇంకా ఎవరెవరున్నారనేది బయటపడే అవకాశం ఉంది.

# రబ్బీ సాగుపై సమీక్షించిన  జిల్లా కలెక్టర్

**జయశంకర్ భూపాలపల్లి జనవరి7( వెలుతురు):**
రబీ సాగుకు నీటి లభ్యత, ఎరువుల సరఫరాపై ఇరిగేషన్, వ్యవసాయ అధికారులతో బుధవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం మొక్కజొన్న 29 వేల ఎకరాలు, వరి 97,570 ఎకరాల్లో సాగవుతున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. యూరియా కొరత లేదని స్పష్టం చేస్తూ, ప్రతిరోజూ ఉదయం 6 గంటల నుంచే యూరియా విక్రయాలు ప్రారంభించాలన్నారు. విత్తనాలు, ఎరువుల అందుబాటును నిరంతరం తనిఖీలు చేయాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలో 2,600 మెట్రిక్ టన్నుల యూరియా బఫర్ స్టాక్ అందుబాటులో ఉందని, అవసరాన్ని బట్టి ఎప్పటికప్పుడు ఇండెంట్లు పెట్టాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు లేకుండా రద్దీ నియంత్రణకు అదనపు యూరియా కౌంటర్లు ఏర్పాటు చేయాలని, అలాగే ఒకేసారి కాకుండా విడతల వారీగా యూరియా పంపిణీ చేయాలని తెలిపారు.వేసవి కాలంలో మైనర్, మేజర్ నీటి వనరుల కింద పంటల సాగు, నీటి లభ్యత తదితర అంశాలపై వ్యవసాయ, ఇరిగేషన్ శాఖల మధ్య సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్,  జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, ఇరిగేషన్ అధికారులు బసవ ప్రసాద్, తిరుపతిరావు, వ్యవసాయ శాఖ ఏడీలు, ఇరిగేషన్ డీఈలు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ గూటికి సిద్ధా...

**ఒంగోలు, జనవరి7( వెలుతురు):**
వైయస్సార్ కాంగ్రెస్(పార్టీకి గుడ్ బై చెప్పారు ఒక మాజీ మంత్రి. అయితే ఏడాది కిందట ఆయన రాజీనామా చేశారు. కానీ ఇంతవరకు ఏ పార్టీలో చేరలేదు. ఇష్టమైన పార్టీ నుంచి గ్రీన్ సిగ్నల్ రాలేదు. మరో పార్టీలో చేరే ఉద్దేశం లేదు. దీంతో గత ఏడాదికాలంగా ఆయన భగీరథ ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. అయితే అధినేత చంద్రబాబును కలిశారు. కానీ లోకల్ నాయకత్వం నుంచి అభ్యంతరాలు వచ్చాయి. అయితే ఇప్పుడు స్థానిక నేతలను సముదాయించారు చంద్రబాబు. దీంతో ఆ నేతకు పార్టీలో చేర్పించేందుకు గ్రీన్ సిగ్నల్ లభించినట్లు సమాచారం. ఒకటి రెండు రోజుల్లో ఆ మాజీమంత్రి తెలుగుదేశం పార్టీలో చేరుతారని సొంత జిల్లాలో ప్రచారం జరుగుతోంది.మొన్నటి ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓడిపోయిన తర్వాత చాలామంది నేతలు ఆ పార్టీకి గుడ్ బై చెప్పారు. అలానే ఆ పార్టీకి రాజీనామా చేశారు మాజీ మంత్రి శిద్దా రాఘవరావు. 2019 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఓడిపోయిన తరువాత రాఘవరావు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గూటికి చేరారు. అలా చేరిన క్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ నాయకత్వం ఆయనకు ఒక హామీ ఇచ్చినట్లు



తెలుస్తోంది. అదే దర్శి టికెట్. గతంలో అదే నియోజకవర్గంలో నుంచి ఆయన ఎమ్మెల్యేగా గెలిచారు. అందుకే ఆ టికెట్ తనకు ఇవ్వాలని కోరుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. కానీ జగన్మోహన్ రెడ్డి అందుకు అంగీకరించలేదు. మొన్నటి ఎన్నికల్లో టికెట్ ఇవ్వలేదు అయితే అయిష్టంగానే ఆ పార్టీలో కొనసాగారు రాఘవరావు. ఎన్నికల్లో ఆ పార్టీ ఓడిపోయిన వెంటనే రాజీనామా ప్రకటించారు. చంద్రబాబుతో ఉన్న తన పాత సాన్నిహిత్యాన్ని గుర్తు చేస్తూ పార్టీలోకి వస్తానని కోరారు. అయితే స్థానిక నాయకత్వం నుంచి అభ్యంతరాలు ఉండడంతో చంద్రబాబు ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. కానీ మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో చంద్రబాబు తాజాగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం.ప్రకాశం జిల్లాలో సీనియర్ మోస్ట్ లీడర్ సిద్దా రాఘవరావు. 1999 నుంచి ఆ పార్టీలో కొనసాగుతున్నారు. 2007లో చంద్రబాబు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించారు. 2014లో దర్శి టికెట్ ఇచ్చారు. ఆ ఎన్నికల్లో గెలిచేసరికి తన క్యాబినెట్ లోకి తీసుకున్నారు రాఘవరావును. ఐదేళ్లపాటు మంత్రి పదవిలో కొనసాగిన ఆయనను 2019 ఎన్నికల్లో ఒంగోలు పార్లమెంటు స్థానం నుంచి పోటీ చేయించారు. ఆ ఎన్నికల్లో ఓటమి ఎదురయ్యేసరికి రాఘవరావు వైయస్సార్ కాంగ్రెస్ ఒత్తిడికి వెనక్కి తగ్గారు. దర్శి టిక్కెట్ హామీతో ఆ పార్టీలో చేరారు. కానీ ఎన్నికల్లో టికెట్ ఇవ్వలేదు. పార్టీ ఓడిపోయేసరికి రాఘవరావుకు స్వేచ్ఛ లభించింది. అందుకే ఇప్పుడు మాతృ పార్టీలో చేరేందుకు చేసిన ప్రయత్నం కూడా ఫలించింది. ఒకటి రెండు రోజుల్లో ఆయన తెలుగుదేశం పార్టీలోకి రావడం ఖాయమని తెలుస్తోంది. కానీ దర్శికి ఇప్పటికే టిడిపి ఇన్చార్జిగా ఉన్నారు గొట్టిపాటి లక్ష్మి. మొన్నటి ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. అయితే ఇప్పుడు రాఘవరావు వస్తుండడంతో లక్ష్మి పరిస్థితి ఏంటి అనేది తెలియడం లేదు. చంద్రబాబు ఇద్దరికీ న్యాయం చేస్తారని టిడిపి వర్గాలు చెబుతున్నాయి. చూడాలి మరి ఏం జరుగుతుందో?

# జగన్ ఐదేళ్ల కాలయాపనతో రాజధానికి గ్రహణం

ఇచ్చిన రైతులను ఆగం చేశారని మండిపడ్డారు. విశాఖపట్నంలో మీడియాతో లోకేశ్ మాట్లాడారు. ఇచ్ఛాపురం నుంచి కుప్పం వరకూ పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు. పెట్టుబడుల విషయంలో దేశంలోనే టాప్‌లో ఉన్నామని గుర్తు చేశారు. రాజధాని అమరావతికి మంచి విమానాశ్రయం కావాలి.. అందుకే భూసేకరణ చేస్తున్నాం అని అన్నారు.. ప్రాజెక్టుల పూర్తికి సమయం పడుతుంది. శ్రీకాకుళం నుంచి అనకాపల్లి వరకు వేగంగా అభివృద్ధి జరుగుతోంది. ఎకరం 99 పైసలకే ఇస్తున్నారంటూ కొందరు ఆరోపణలు చేస్తున్నారు. పెద్ద పెద్ద కంపెనీలకు తక్కువ ధరకు భూములు ఇస్తే తప్పేంటని అన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెరగాలి.. మన యువతకు ఉద్యోగాలు రావాలంటే పెట్టుబడులను ఆకర్శించాల్సి ఉందన్నారు. అనేక కంపెనీలు పోటీపడి వచ్చేలా కృషి చేస్తున్నామని అన్నారు. ఆర్థిక రాజధాని విశాఖే కాబట్టి ఇక్కడ అభివృద్ధిపై ఫోకస్ పెట్టామని అన్నారు. అలాగే ఇక్కడ పెద్ద ఎత్తున ఐటి కంపెనీలను ప్రోత్సహిస్తున్నామని అన్నారు. అందుకే ఇక్కడకి పెట్టబడులు వస్తున్నాయి. విశాఖకు ఐటీ, ఫార్మా, డేటా సెంటర్, స్టీల్ సిటీలు వస్తున్నాయి. అన్ని ప్రాంతాలనూ అభివృద్ధి చేయాలనేదే కూటమి ప్రభుత్వ విధానం అని వివరించారు.  సామాజిక మాధ్యమాల్లో వేధింపులకు పాల్పడే వారిపై  కఠిన చర్యలు తప్పవు. చట్టాన్ని ఉల్లంఘించిన ఎవరినీ వదిలిపెట్టం అని లోకేశ్ స్పష్టం చేశారు. సముద్రంలో కలిసే వేల టీఎంసీలు కాపాడి రాయలసీమకు తీసుకెళ్తే తప్పేంటని ప్రశ్నించారు. తెలంగాణ ప్రాజెక్టులకు మేం ఎక్కడా చిల్లు పెట్టలేదు. మిగిలిన నీళ్లను తెలంగాణ వాడుకోవచ్చు.. చెన్నైకు ఇవ్వొచ్చు. గతంలో పట్టిసీమ దండగని జగన్ అన్నారు. దాన్నే ఐదేళ్లు వాడుకున్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన బాధ్యత మాపై ఉందని మంత్రి లోకేశ్ అన్నారు. అందుకే పనుల్లో వేగం పెంచామని, అభివృద్దిలో దూసుకు పోతున్నామని తెలిపారు. ఎపిని అగ్రభాగాన నిలబెట్టే క్రమంలో రాజీపడబోమని స్పష్టం చేశారు.  విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగదని రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ పునరుద్ఘాటించారు. ఈ స్టీల్ ప్లాంట్ భూములు విషయంలో ఎవరైనా స్టేట్‌మెంట్ ఇచ్చారా? అని విలేకర్లను ఆయన సూటిగా ప్రశ్నించారు. స్టీల్ ప్లాంట్ భూములను వాటి అవసరాలకు తప్ప,  మరే ఇతర అవసరాలకు వినియోగించ లేదని.. వినియోగించబోమని ఆయన స్పష్టం చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ లాభాల బాటలో నడవాలని.. అందుకు అందరూ సహకరించాలని ఈ సందర్భంగా లోకేశ్ పిలుపు నిచ్చారు. బుధవారం విశాఖపట్నంలో మంత్రి విలేకర్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు అడిగిన ప్రశ్నలకు ఆయన జవాబిచ్చారు. భోగాపురం విమానాశ్రయం క్రెడిట్ కోసం ఎవరూ పోరాటాలు చేయడం లేదని లోకేశ్ పేర్కొన్నారు. ఎర్ర బస్సు రాని ప్రాంతానికి ఎయిర్ పోర్టు ఎందుకని గతంలో వైసీపీ అధినేత వైఎస్ జగన్ చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. జగన్ ప్రభుత్వ హయాంలో జీఎంఆర్‌కు ఇచ్చిన భూములను వెనక్కి తీసుకున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మళ్లీ ఆ భూములను జీఎంఆర్‌కు కేటాయించామని వివరించారు. భోగాపురం ఎయిర్ పోర్ట్ క్రెడిట్ కావాలంటే తీసుకోవచ్చంటూ వైసీపీ వాళ్లకు లోకేశ్ సూచించారు. చిత్తూరు జిల్లా నుంచి అమర్ రాజా బ్యాటరీస్ వెళ్లగొట్టిడం, పీపీలు రద్దు, పలు కంపెనీలను రాష్ట్రం నుంచి పంపేయడం, ఆఫీస్ అద్దాలు పగలగొట్టడం వంటి సంఘటనల క్రెడిట్ అంతా వైసీపీకే దక్కుతుందని లోకేశ్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఒకటి రెండు నెలల్లో విశాఖపట్నం వేదికగా గూగుల్ డేటా సెంటర్ పనులు ప్రారంభమవుతాయని లోకేశ్ చెప్పారు. భోగాపురం ఎయిర్ పోర్టు కనెక్టింగ్ రోడ్లపై దృష్టి సారించామని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఒక్క 108 వాహనం ఆగలేదన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో చాలా 108 వాహనాలు ఆగిపోయాయని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. ఉద్యోగాలు కల్పించడానికే తక్కువ ధరలకు భూములు కేటాయిస్తున్నామని.. అది కూడా సామర్థ్యం ఉన్న కంపెనీలకే ఇస్తున్నామని లోకేశ్ వివరించారు. గత ఐదేళ్లలో వైసీపీ చేయలేని పని తాము ఇప్పుడు చేస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెట్టుబడులు తీసుకు వస్తున్నామని తెలిపారు. రాజకీయ లబ్ది పొందటానికి కొంత మంది జల వివాదం చేస్తున్నారంటూ మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. 2020లో అధికారంలో ఎవరున్నారని జలవివాదంపై ప్రశ్న అడిగిన విలేకర్లను లోకేశ్ నిలదీశారు.

# వైసీపీలో అమలాపురం ఫైట్

**కాకినాడ, జనవరి7( వెలుతురు):**
సాధారణంగా ఎన్నికలు దగ్గరపడుతుండడంతో సీట్లు దక్కించుకునేందుకు నేతలు పోటీ పడుతుంటారు.. దానికోసం ప్రచార అస్త్రాలతోపాటు ప్రజలతో మమేకమవ్వడం, పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడం.. అధినేతలను, ముఖ్యనేతలను కలుసుకుని తన గుర్తింపును పదిలపరచుకోవడం వంటివి చూస్తుంటాం.. కానీ అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రమైన అమలాపురంలో ప్రతిపక్షపార్టీ వైఎస్సార్ సీపీ లో పరిస్థితి దీనికి భిన్నంగా మారింది.. సాధారణ ఎన్నికలకు ఇంకా మూడేళ్ల కాలం ఉన్నా వైసీపీ నాయకులు వైసీపీ అసెంబ్లీ సీటు కోసం నానా హైరానా పడుతున్నారు.. బరిలో మేమున్నామంటే మేమున్నామంటూ నియోజకవర్గ సమన్వయకర్తతో సంబంధం లేకుండా ఎవరికివారు తమ ఉనికిని చాటుకునేందుకు కాపాడుకునేందుకు వీర ప్రయత్నాలు చేస్తున్నారు.. 2012 సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ  ఘోర పరాజయం తరువాత చాలా నియోజకవర్గాల్లో వైసీపీ నేతలు సైలెంట్ మోడ్‌లోకి వెళ్లిపోయారు.. ఇదే తీరు అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రమైన అమలాపురం నియోజకవర్గంలోకూడా కనిపించింది.. అయితే వైసీపీ నియోజకవర్గ ఇంచార్జ్ మార్పు తరువాత అనూహ్యమైన మార్పు కనిపిస్తోంది.. అమలాపురం నియోజకవర్గంలో తిరుగులేని పాత్ర పోషించిన మాజీ మంత్రి విశ్వరూప్ నియోజకవర్గానికి దూరమవ్వడం.. ఆయన కుమారుడు శ్రీకాంత్ నాయకత్వాన్ని అంగీకరించని కొందరు పార్టీ నేతలు పక్కచూపులు చూడడం.. మొత్తం మీద నియోజకవర్గంలో వైసీపీ ఐక్యతా రాగం బీటలువారి రిజర్వుడు కేటగిరిలో ఉన్న కొందరు నాయకులు తమ ఉనికిని చాటుకునేందుకు చేస్తున్న ప్రయత్నాలు ప్రస్ఫుటంగా కనిపిస్తున్నాయి.. ఇటీవల ఉప్పలగుప్తంలో జరిగిన జగన్ జన్మదిన వేడుకలో ప్రోటోకాల్ పాటించలేదంటూ ఎమ్మెల్సీ ఇజ్రాయేల్ అసహనం వ్యక్తం చేస్తూ ఎన్నికలకు ఇంకా మూడేళ్ల సమయముందని, అధిష్టానం ఎవరికి సీటు ఇచ్చినా వారి గెలుపుకోసం పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.. అంటే అమలాపురం వైసీపీలో సీటు కోసం హీటు పెరిగిందా అన్న సెటైర్లు వినిపిస్తున్నాయి..  అమలాపురం పార్లమెంటు స్థానం నుంచి తొలిసారిగా ఎంపీగా పోటీచేసి విజయం సాధించిన మాజీ ఎంపీ చింతా అనురాధ ఇటీవల కాలంలో తన స్పీడు పెంచారు.. మొన్నటి ఎన్నికల్లో సీటు



దక్కకపోవడంతో నియోజకవర్గానికి చాలా కాలం దూరమయ్యారు.. అయితే ఎన్నికల సమయంలో మాత్రం అడపా దడపా ప్రచారంలో పాల్గొన్న అనురాధ మొత్తం మీద సీఈసీ సభ్యురాలిగా పదవిని తెచ్చుకోగలిగారు. దీంతో అప్పటి నుంచి స్పీడు పెంచిన అనురాధ నియోజకవర్గంలో సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు.. ఓ పక్క పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూనే ప్రత్యేకంగా తన వర్గంతో పరామర్శల నుంచి పలుకరింపుల వరకు ఒక్క రోజులో అనేక చోట్ల చుట్టేస్తున్నారు.. అంతటితో ఆగక సోషల్ మీడియా వేదికగా ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ఎంపీ అనురాధ వెంట నడుస్తున్నవారిలో ఎక్కవ మంది గతంలో మాజీ మంత్రి విశ్వరూప్ అనుచర వర్గమే ఉండడం కనిపిస్తోంది.. ఉప్పలగుప్తంలో జరిగిన జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలో మాజీ మంత్రి విశ్వరూప్, నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీకాంత్, ఎమ్మెల్సీలు ఫోటోలు లేకుండానే  ఫ్లెక్సీ ఏర్పాటు చేయడం అక్కడి వారు చింతా అనురాధా నాయకత్వాన్ని బలపరుస్తున్నట్టు చెప్పకనే చెప్పినట్లయ్యింది.. గుడ్ సీడ్ ఫౌండేషన్ ద్వారా విస్తృతంగా సేవాకార్యక్రమాలు నిర్వహించే వైసీపీ సీనియర్ నాయకుడు కుంచే రమణారావు ఇటీవల కాలంలో పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డిని తరచూ కలవడం, ఇటీవల జరిగిన జగన్ జన్మదిన వేడుక సందర్భంగా భారీ స్థాయిలో హోర్డింగ్‌లు ఏర్పాటు చేయడం ఎప్పటిలానే కనిపించినా ఈ ఏడాది అయితే మరింత జోరు పెంచినట్లు కనిపిస్తోంది.. అయితే గత కొన్ని నెలలుగా ఒకప్పుడు మాజీ మంత్రి విశ్వరూప్ అత్యంత సన్నిహితులుగా మెలిగిన వారిలో కొంత మంది రమణారావు వెంట కనిపిస్తున్నారు.. జగన్ అజెండాతో కొంత మంది పార్టీ యువత చేస్తున్న కార్యక్రమాలను ప్రోత్సహించడం, నియోజకవర్గంలో సుడిగాలి పర్యటనలు చేయడంతోపాటు ఆ వీడియోలు సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ తన ఉనికిని చాటుకునేందుకు మరింత స్పీడు పెంచినట్లు కనిపిస్తోంది.. ఇదిలా ఉంటే మాజీ ఎంపీ అనురాధ, రమణారావు పలు కార్యక్రమాలకు కలిసి పాల్గొనడం ఆ కార్యక్రమాల్లో నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీకాంత్ కానీ, ఇతర ముఖ్యనేతలు కనిపించకపోవడంపై చర్చ సాగుతోంది..నియోజకవర్గంలో మాజీ మంత్రి విశ్వరూప్ అనుచర వర్గంలో చాలా మంది పక్కచూపులు చూడడం ఇంతకాలం అసంతృప్తితోనే ఆయన వెంట నడిచారా అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.. ఓటమి తరువాత అందులోనూ నియోజకవర్గ కోఆర్డినేటర్ బాధ్యతల మార్పు తరువాత వర్గీయులకు వంక దొరికిందా అన్న చర్చ జరుగుతోంది.. ఇటీవల ప్రకటించిన పార్టీ పదవుల్లో ఆశపడి భంగపడ్డ వారు, అధికారంలో ఉన్నప్పుడు తమకేమీ ఉపయోగపడలేదన్న అసంతృప్తితోనే దూరమవుతున్నట్లు కొందరు చెబుతున్నట్లు తెలుస్తోంది.. అయితే ముఖ్య అనుచరగణంలో కొందరు మాత్రం విశ్వరూప్ వెంటే ఉండగా విశ్వరూప్ స్థానికంగా పెద్దగా ఉండకపోవడంతో వారు ఇటీవలకాలంలో సైలెంట్ అవుతున్నారు.. ఇక తప్పక నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీకాంత్ పిలుస్తున్నప్పుడు వెళ్లి హాజరవుతున్నట్లు తెలుస్తోంది.. రాబోయే ఎన్నికల పండుగ కోసం ఎదురు చూస్తున్న కొందరు వైసీపీ నాయకులు ముందే కూసిన కోయిల చందంగా ప్రచారార్భాటాలతో దూసుకుపోతుండగా మీరు కోనసీమకు మళ్లీ రావాలంటూ ఎమ్మెల్సీ పండుల రవీంద్రబాబుకు కొందరు వైసీపీ నాయకులు స్వాగతం పలుకుతున్నారని తెలుస్తోంది.. సోషల్ మీడియా వేదికగా కూటమి నేతలపై విరుచుకుపడుతున్న బొజ్జా ఐశ్వర్యకు వైసీపీ బెర్త్ ఖాయం అంటూ మరికొందరు జోష్యం చెప్పడం నియోజకవర్గంలో కనిపిస్తోంది.. ఎన్నికలకు చాలా సమయం ఉన్నా మొత్తం మీద అమలాపురం వైసీపీలో మాత్రం సీట్ కోసం హీట్ కనిపిస్తోంది..

# ఖమ్మం నగరపాలక సంస్థలో బీఆర్ఎస్‌కు మరో షాక్


**సిఎం సమక్షంలో కాంగ్రెస్‌లోకి మరో ముగ్గురు కార్పోరేటర్లు**

**హైదరాబాద్,జనవరి7( వెలుతురు):**
ఖమ్మం నగరపాలక సంస్థలో బీఆర్ఎస్‌కు మరో షాక్ తగిలింది. ఇటీవల ఆ పార్టీకి చెందిన ఐదుగురు కార్పొరేటర్లు కాంగ్రెస్‌లో చేరగా.. బుధవారం మరో ముగ్గురు చేరారు. హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తాజాగా కాంగ్రెస్‌లో చేరిన కార్పొరేటర్లలో ధనియాల రాధ, తోట ఉమారాణి, రుద్రగాని శ్రీదేవి ఉన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. ఇటీవల బీఆర్ఎస్ నుంచి హస్తం పార్టీకి వచ్చిన కార్పొరేటర్లు సీహెచ్ లక్ష్మి, జి.చంద్రకళ, డి.సరస్వతి, అమృతమ్మ, ఎం.శ్రావణి సీఎంను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాగమయి, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# జనరల్ వార్తలు

## జైలులో మత్తు పదార్థాల సరఫరా

**- నిజామాబాద్ జైలర్ ఉపేందర్ సస్పెన్షన్**




**నిజామాబాద్, జనవరి7( వెలుతురు):**
జిల్లా జైలులో గంజాయి దొరికిన ఘటనపై ఉన్నతాధికారులు సీరియస్ అయ్యారు. జైలులో డ్రగ్స్‌తో పాటు ఇతర మత్తు పదార్థాలు సరఫరా అవుతుందన్న ఆరోపణలపై జైళ్ల శాఖ డీఐజీ, ఐజీ పూర్తి స్థాయిలో విచారణ జరిపారు. ఈ విచారణ నివేదిక ఆధారంగా జైలర్ ఉపేందర్‌ను ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. మరో జైలర్ సాయి సురేశ్‌ను ఆదిలాబాద్‌కు బదిలీ చేశారు. ఈ మేరకు జైళ్ల శాఖ డీజీ సౌమ్య మిశ్రా ఉత్తర్వులు ఇచ్చారు. అలాగే సూపరింటెండెంట్ దశరథాన్ని నెల రోజులు సెలవులపై వెళ్లాలని ఆదేశించారు. ఇక వరంగల్ జైలర్‌గా పనిచేస్తున్న పూర్ణచందర్‌కు నిజామాబాద్ జైలర్‌గా అదనపు బాధ్యతలు ఇచ్చినట్లు తెలుస్తోంది. డిప్యూటీ సూపరింటెండెంట్ ఆనంద్‌రావుకు ఇంచార్జి సూపరింటెండెంట్‌గా బాధ్యతలు అప్పగించారు. జైలు అధికారులతో కలిసి పనిచేసినట్లు తేలిన ఖైదీలను ఇతర జైళ్లకు మార్చారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

**- నవీన్ రావు తండ్రికి సిట్ నోటీసులు**



**హైదరాబాద్, జనవరి7( వెలుతురు):**
ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ నవీన్ రావు తండ్రి కొండల్ రావుకు సిట్ అధికారులు నోటీసులు ఇచ్చారు. అంతేకాదు.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కొడుకు సందీప్ రావుకు కూడా నోటీసులు ఇచ్చారు. బుధవారం మధ్యాహ్నం ఒంటి గంటకు జూబ్లీహిల్స్ పీఎస్‌కి రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. రెండు రోజుల క్రితం ఎమ్మెల్సీ నవీన్ రావును సిట్ అధికారులు విచారించారు. దాదాపు 9 గంటల పాటు విచారణ సాగింది. ఉదయం 11 గంటలకు మొదలైన విచారణ రాత్రి 8 గంటల వరకు సాగింది. బీఆర్ఎస్ పెద్దలతో ఉన్న ఆర్థిక సంబంధాల గురించి నవీన్ రావును అధికారులు విచారించినట్లు సమాచారం. విచారణ అనంతరం నవీన్ రావు మీడియాతో మాట్లాడుతూ.. గతంలో విచారణకు హాజరయ్యానని, అప్పట్లో మూడు గంటల పాటు అధికారులు తనను విచారించారని చెప్పారు. అప్పుడు చెప్పిన విషయాలనే ఇప్పుడు కూడా చెప్పానని అన్నారు. విచారణకు సహకరించానని, మళ్లీ పిలిచినా కూడా వస్తానని స్పష్టం చేశారు.

## తమిళనాట మారుతున్న సమీకరణాలు

**- అన్నా డిఎంకె కూటమిలోకి పిఎంకె**



**చెన్నై, జనవరి7( వెలుతురు):**
తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్న తరుణంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. అన్నాడీఎంకే, బీజేపీ కూటమి తో పట్టలి మక్కల్ కట్చి పిఎంకె చేతులు కలిపింది. పీఎంకే అధ్యక్షుడు అంబుమణి రామదాస్ తమిళనాడు మాజీ సీఎం, అన్నాడీఎంకే చీఫ్ పళనిస్వామిని కలుసుకుని ఎన్డీయే కూటమిలో చేరుతున్నట్టు ప్రకటించారు. అంబుమణి రామదాస్‌తో కలిసి పళనిస్వామి మీడియాతో మాట్లాడుతూ, పీఎంకే చేరికతో తమ కూటమి మరింత బలపడిందని, మరి కొన్ని పార్టీలు కూడా తమతో చేరేందుకు సిద్ధంగా ఉన్నాయన చెప్పారు. తమది 'విక్టరీ అలయెన్స్' అని ప్రకటించారు. అన్నాడీఎంకే నాయకత్వంలో ఎన్డీయేలో చేరేందుకు పీఎంకే చేతులు కలిపినట్టు అంబుమణి రామదాస్ తెలిపారు. మహిళల భద్రత, రైతులు, నిరుద్యోగం వంటి అంశాల్లో అధికార డీఎంకేపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని, డీఎంకేను గద్దె దించడమే లక్ష్యంగా తాము పనిచేస్తామని చెప్పారు. భారీ మెజారిటీతో గెలిచి అన్నాడీఎంకే నాయకత్వంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. కాగా, ఈ ఏడాది ప్రథమార్ధంలో తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి.

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన.

**- విద్యార్థులకు 'అరైవ్ అలైవ్'**

**గోదావరిఖని జనవరి7( వెలుతురు):**
స్థానిక మార్కండేయ కాలనీలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ పాఠశాలలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించేందుకు 'అరైవ్ అలైవ్' అనే వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సి.ఐ. రాజేశ్వరరావు మరియు ఎస్.ఐ. హరి శేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, రహదారి భద్రతా నియమాలను పాటించడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. మైనర్లు వాహనాలు నడపకూడదని, హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ ధరించడం ప్రాణరక్షణకు ఎంతో ముఖ్యమని వారు హితవు పలికారు. విద్యార్థులకు ట్రాఫిక్ సిగ్నల్స్ మరియు రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ, వారు తమ కుటుంబ సభ్యులకు కూడా ఈ విషయాలను తెలియజేయాలని కోరారు. పోలీసు అధికారుల అమూల్యమైన సూచనలతో ఈ కార్యక్రమం ఎంతో ఉత్సాహభరితంగా సాగి, విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భూపాలపల్లి జిల్లాను తీసివేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి..

**- వాడలో తిరిగితే మున్సిపల్ అధికారుల అలసత్వం కనిపిస్తుంది...**

**- మాజీ ఎమ్మెల్యే గండ్ర**



**జయశంకర్ భూపాలపల్లి జనవరి7( వెలుతురు):**
బస్తీబాటకార్యక్రమంలో భాగంగా బుధవారం జయశంకర్ భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డు కార్లమార్క్స కాలనీ లో పట్టణ అధ్యక్షుడు కటకం జనార్దన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన బస్తీ బాట కార్యక్రమంలో పాల్గొన్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ...భూపాలపల్లి ప్రాంతంలో గతంలో మంచినీటి సమస్య ఏ స్థాయిలో ఉందో అందరికీ తెలుసు. ఆ పరిస్థితిని గమనించి, పూర్తి స్థాయిలో సమస్యకు పరిష్కారం చూపిన నాయకత్వం కేసిఆర్ దే అని చెప్పక తప్పదు. ఈరోజు భూపాలపల్లి నియోజకవర్గం లోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన గోదావరి జలాలు అందుతున్నాయంటే, అది కేసిఆర్ దూరదృష్టి గల పాలన ఫలితం. అదే విధంగా, 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరాను ప్రతి ఇంటికీ అందించిన ఘనత కూడా కేసిఆర్ ప్రభుత్వానికే దక్కుతుంది. కేవలం సంక్షేమ పథకాలకే పరిమితం కాకుండా, అభివృద్ధి కార్యక్రమాలను సమాంతరంగా అమలు చేసిన ప్రభుత్వం ఇది. ఒకప్పుడు చిన్న గ్రామ పంచాయతీ స్థాయిలో ఉన్న భూపాలపల్లి ఈరోజు జిల్లా స్థాయికి ఎదగడం, ఒక ఎస్పీ, ఒక కలెక్టర్‌తో పరిపాలన కొనసాగించగలగడం ఇవన్నీ కేసిఆర్ పాలనలో సాధ్యమయ్యాయి. భూపాలపల్లి జిల్లాను రద్దు చేయాలనే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కుట్రలు చేస్తోందని విజ్ఞులైన భూపాలపల్లి పట్టణ ప్రజలు, జిల్లా ప్రజలు గమనించాలి. ఇలాంటి ప్రజావిరుద్ధ నిర్ణయాలకు భూపాలపల్లి ప్రజలు గట్టి గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఈరోజు ఎంతైనా ఉంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 33 జిల్లాలు ఏర్పాటు చేసి ఇప్పటికే పది సంవత్సరాలు పూర్తయ్యాయి. ఇంత కాలం తర్వాత మళ్లీ జిల్లాలపై కొత్త ముచ్చట్లు ఎందుకు తెరపైకి తెస్తున్నారు? దీని వెనుక ఉద్దేశ్యం ఏమిటి? అనే ప్రశ్నలకు ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉంది. ఈ సందర్భంగా ప్రభుత్వానికి గట్టి హెచ్చరిక చేయాల్సిన అవసరం ఉందని భూపాలపల్లి ప్రజలు గుర్తు చేస్తున్నారు. ఎన్నికల సమయంలో గెలవడం కోసం ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చారు. అవన్నీ ఈరోజు అమలయ్యాయా అని ప్రజలు ఆలోచించాలి. ఇక్కడ ఉన్నా ఆడబిడ్డలను అడుగుతున్న నెలకు రూ.2500 ఇస్తామని చెప్పిర్రు కదా, ఇప్పటివరకు ఆ హామీ నెరవేరిందా? వృద్ధులకు, వితంతువులకు నెలకు రూ.4000 పెన్షన్ ఇస్తామని ప్రకటించారు, అది ఎక్కడ అమలైంది...? హామీలు ఇవ్వడం కాదు వాటిని అమలు చేయడమే అసలైన పాలన. భూపాలపల్లి ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారు, అవసరమైతే సరైన సమయం లో సరైన సమాధానం ప్రజాస్వామ్య బద్ధంగా బదులు ఇస్తారని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. నేను ఇక్కడ మాటలతో కాలయాపన చేయడానికి రాలేదు. వాస్తవాలను మీకు చెప్పడం కొరకు వచ్చా.. మన ముందే మీడియా మిత్రులు ఉన్నారు. ప్రజల గొంతును బయటకు తీసుకెళ్లే బాధ్యత ఈరోజు మీడియాపై కూడా ఉంది. ఈరోజు ప్రజల సమస్యలకు ఏ విధమైన పరిష్కారం చేయకుండా, అహంకారంతో, దురహంకార ధోరణితో పాలన సాగిస్తే ఈ నియోజకవర్గంలో వ్యవస్థ నడవదు అని స్పష్టంగా హెచ్చరిస్తున్నాం. ప్రజలను నిర్లక్ష్యం చేసి పాలన కొనసాగించడం ఇక సాధ్యం కాదు. రేపో మాపో మున్సిపల్ ఎన్నికలు రాబోతున్నాయి ఇక్కడ ఉన్నా కొంతమంది నాయకులు ఇందిరమ్మ ఇళ్ళ లిస్ట్, పెన్షన్ లిస్ట్ తయారు చేసుకోని ఇగో ఎమ్మెల్యే సార్ సంతకం పెట్టిండు ఇగ మాకు ఓటు వేస్తె ఈ లిస్టులో పేరు ఉంటది లేదంటే నీకు ఏ పథకం రాదు అని బెదిరిస్తారు. మీరు భయపడవద్దు వచ్చిన వాళ్ళని గల్లా పట్టి గత రెండు ఏండ్లుగా ఎందుకు చేయలేదని మీరు ప్రశ్నించాల్సిన అవసరం ఉంది. అందుకే సోదర సోదరీమణులు ఈ విషయంపై ఆలోచన చేయాలి. ఈ 24వ వార్డులో గతంలో సీలింగ్ సర్ప్లస్ భూముల్లో మీరు అందరూ ఇళ్లను నిర్మించుకున్న సమయంలో, నేను ప్రభుత్వంతో పోరాడి మీ అందరికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా రిజిస్ట్రేషన్ జరిగేలా చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాం. ఆ పోరాటాల ఫలితంగానే ఈ రోజు మీ హక్కులు మీకు వచ్చాయి, ఈ కాలనీలో మంచి అభివృద్ధి చెందడంతో పాటు మీ భూములకు మంచి ధరలు ఉన్నాయి. కాబట్టి అందరూ ఈ విషయాన్ని గుర్తుంచుకుని ఆలోచన చేయాలి. కేసీఆర్ తెలంగాణ హక్కుల కోసం, తెలంగాణ అభివృద్ధి కోసం జిల్లాల పునర్వ్యవస్థీకరణ చేసి భూపాలపల్లి వంటి మారుమూల ప్రాంతాన్ని జిల్లా కేంద్రంగా అభివృద్ధి చేశారు. ఈ రోజు భూపాలపల్లి జిల్లాలో అభివృద్ధి ఎలా ఉందో ప్రతి ఒక్కరూ వచ్చి చూడవచ్చు. కలెక్టర్ కార్యాలయం కావచ్చు, డిగ్రీ కళాశాల కావచ్చు, జూనియర్ కళాశాల కావచ్చు, అంతేకాదు ఒక మెడికల్ కాలేజ్ కూడా భూపాలపల్లి వంటి మారుమూల ప్రాంతానికి రావడం అంటే ఇది చిన్న విషయం కాదు. గతంలో కేవలం ఒక సెంటర్‌గా ఉన్న భూపాలపల్లి, ఈ రోజు సూపర్ స్పెషాలిటీ డాక్టర్లతో కూడిన వైద్య సేవలు అందించే స్థాయికి ఎదిగింది. ఇలాంటి గొప్ప విద్యా వైద్య సదుపాయాలు, అభివృద్ధి కార్యక్రమాలు అన్నీ కేసీఆర్ నాయకత్వంలోనే సాధ్యమయ్యాయి అనే విషయాన్ని ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. కాబట్టి మీరందరూ కూడా ఒకసారి ఆలోచన చేయాలి. గతంలో మొదలై ఆగిపోయిన అభివృద్ధి కార్యక్రమాల గురించి మీకందరికీ తెలుసు. ఈ రోజు అంబేద్కర్ సెంటర్‌లో జరుగుతున్న కార్యక్రమాలను, అలాగే ఈనాడు పత్రికలో వచ్చిన వార్తలను గమనించాలి. భూపాలపల్లి పట్టణాభివృద్ధి కోసం నేను తెచ్చిన నిధులకు శంకుస్థాపనలు వేస్తావ్, టెండర్ పిలిచి పనులు ప్రారంభం అయిన వాటిని నీకు కాంట్రాక్టర్ మర్యాద చేయలేదని ఆ పనులు క్యాన్సిల్ చేసి నీ ఊరికి తీసుకెళ్ళి పట్టణాభివృద్ధిని అడ్డుకుంటున్నావ్. నిజంగా భూపాలపల్లిని అభివృద్ధి చేయాలనే సంకల్పం ఉంటే, రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి కొత్త నిధులు తీసుకువచ్చి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చెయ్. ఈ రోజు ఈ ప్రభుత్వంలో రైతులు తీవ్రమైన కష్టాలను ఎదుర్కొంటున్నారు. వ్యవసాయం చేసుకునే రైతులకు యూరియా అందక ఇబ్బందులు పడుతున్నారు. సాగునీటి సమస్యలు, విద్యుత్ సమస్యలు కూడా రైతులను వేధిస్తున్నాయి. ఈ కష్టాలు పోవాలంటే రైతుబంధు పథకం మళ్లీ అమలులోకి రావాలి అంటే, ఈ రోజు అధికార పార్టీ రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదు కాబట్టి రైతులకు న్యాయం జరగాలంటే అధికార పార్టీకి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అందుకే ప్రతిపక్ష పార్టీ అయిన బీఆర్ఎస్‌ను, కేసీఆర్ నాయకత్వాన్ని మరింత బలపరచాలి. అప్పుడే రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది. అదే విధంగా మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి మెడలు వంచి ఇచ్చిన హామీలు అమలయ్యేలా చేసేందుకు భారత రాష్ట్ర సమితి పార్టీ ఎప్పుడు ప్రజలకి అండగా ఉంటుంది అని అన్నారు.

## స్పైగా చిన్నపిల్లలు...

**ఢిల్లీ, జనవరి7( వెలుతురు):**
పాకిస్తాన్ నిఘా సంస్థ ఐఎస్ఐ ఇప్పుడు మైనర్ భారతీయ పిల్లలను లక్ష్యంగా చేసుకుంటోంది. గూఢచర్యం ఆరోపణలపై పఠాన్‌కోట్ పోలీసులు 15 ఏళ్ల బాలుడిని అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఆ బాలుడు గత ఏడాది కాలంగా పాకిస్తాన్‌లోని ఐఎస్ఐ నిర్వాహకులకు భారతదేశం గురించి సున్నితమైన, ముఖ్యమైన సమాచారాన్ని చేరవేస్తున్నట్లు నిఘా వర్గాలు గుర్తించాయి. పక్కా సమాచారంతో బాలుడిని అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. పంజాబ్‌లోని ఇతర జిల్లాల్లోని ఇతర మైనర్లతో పాటు ఈ బాలుడు కూడా సంబంధంలో ఉన్నట్లు దర్యాప్తులో తేలింది. ఈ విషయం తీవ్రత దృష్ట్యా, పోలీసులు పంజాబ్‌లో వివిధ పోలీస్ స్టేషన్‌లను అప్రమత్తం చేశారు. తదుపరి దర్యాప్తు జరుగుతోంది. జమ్మూలోని సాంబా జిల్లాకు చెందిన ఆ బాలుడు గత ఏడాది కాలంగా పాకిస్తాన్‌లో ఉన్న ఐఎస్ఐ నిర్వాహకులకు భారతదేశానికి సంబంధించిన కీలకమైన సమాచారాన్ని పంపుతున్నాడని అధికారులు మంగళవారం తెలిపారు. సున్నితమైన సైనిక ప్రదేశాల ఫోటోలు, సమాచారాన్ని పంచుకున్నాడని, అతని మొబైల్ నుండి



చాట్‌లు, కాల్ రికార్డులు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకుని దర్యాప్తు ప్రారంభించారు. విచారణ సమయంలో, పంజాబ్‌లోని అనేక ఇతర జిల్లాల్లోని చిన్న పిల్లలు ఐఎస్ఐతో సంబంధాలు కలిగి ఉన్నాయన్న విషయం వెల్లడైంది. పట్టుబడిన బాలుడి వయస్సు కేవలం 15 సంవత్సరాలు మాత్రమేనని, పాకిస్తాన్‌లోని ఐఎస్ఐతో అతను సంబంధాలు కలిగి ఉన్నాడని పఠాన్‌కోట్ ఎస్ఎస్‌పి తెలిపారు. పఠాన్‌కోట్‌లో విధులు నిర్వహిస్తున్న సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ దల్జిందర్ సింగ్ ధిల్లాన్ మీడియాతో మాట్లాడుతూ, ఉగ్రవాద సంస్థలు, ఐఎస్ఐ, పాకిస్తాన్ సైనిక అధికారులకు దేశ భద్రతకు సంబంధించిన సమాచారాన్ని అందిస్తున్నట్లు సమాచారం అందిన తర్వాత పోలీసులు ఆ బాలుడిని అదుపులోకి తీసుకున్నారని చెప్పారు. తన తండ్రి హత్యకు గురయ్యాడనే అనుమానం వచ్చి, ఆ బాలుడు సోషల్ మీడియా ద్వారా పాకిస్తాన్ ఏజెన్సీల ఉచ్చులో పడ్డాడు. అది తనను మానసికంగా ప్రభావితం చేసిందని సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అన్నారు. పాకిస్తాన్‌కు చెందిన హ్యాండ్లర్లతో అతని కమ్యూనికేషన్లను అనుసంధానించిన నిఘా, సాంకేతిక విశ్లేషణ తర్వాత, మైనర్‌ను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారువిచారణలో, ఆ బాలుడు ఒంటరిగా పనిచేయడం లేదని పోలీసులు గుర్తించారు. ఇంకా చాలా మంది పిల్లలు ఎూఎ కార్యకర్తలతో సంబంధాలు కలిగి ఉండవచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. దీని కారణంగా, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పోలీస్ స్టేషన్లను అప్రమత్తం చేశారు. వివిధ ప్రాంతాల్లోని ఇతర పిల్లలను గుర్తించడానికి హెచ్చరికలు జారీ చేశారు

## ప్రయాగ్‌రాజ్‌లో 44 రోజుల పాటు మాఘ మేళా..

**అలహాబాద్, జనవరి7( వెలుతురు):**
ప్రయాగ్‌రాజ్‌లో 44 రోజుల పాటు సాగే మాఘ మేళా మొదలైంది. 2025లో నిర్వహించిన మహా కుంభమేళాకు మన దేశ నలుమూలల నుంచే కాకుండా.. ప్రపంచ దేశాల నుంచి.. కోట్లాది మంది భక్తులు వచ్చారు. ఇప్పుడు మాఘ మేళాకు కూడా భారీగా భక్తులు తరలివచ్చే అవకాశాలు ఉన్నాయని ప్రభుత్వం భావిస్తోంది. ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ త్రివేణి సంగమంలో గతేడాది మహా కుంభమేళా జరగ్గా.. ప్రస్తుతం మరో మాఘ మేళా మొదలైంది. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక సమ్మేళనంగా రికార్డుల్లోకి ఎక్కింది. అయితే ఈసారి అక్కడ మాఘ మేళా నిర్వహిస్తున్నారు. మొత్తం 44 రోజుల పాటు సాగే ఈ మాఘ మేళా.. పౌష పూర్ణిమ నుంచి మహాశివరాత్రి వరకు కొనసాగనుంది. ఈ ఉత్సవంలో కోట్లాది మంది భక్తులు సంగమ స్నానాలు ఆచరించనున్నారు. ఈ మాఘ మేళాకు విచ్చేసే భక్తుల కోసం యూపీ ప్రభుత్వం కట్టుదిట్టమైన భద్రత, రవాణా ఏర్పాట్లు చేసింది. కుంభమేళా స్థాయి ఆధ్యాత్మిక అనుభూతిని ప్రశాంతమైన వాతావరణంలో పొందాలనుకునే వారికి ఈ మేళా సరైన వేదిక అని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. పవిత్ర త్రివేణి సంగమం వద్ద మాఘ మేళా 2026 అట్టహాసంగా ప్రారంభమైంది. జనవరి 3వ తేదీన పౌష పూర్ణిమ పుణ్యస్నానంతో మొదలైన ఈ ఆధ్యాత్మిక ఉత్సవం ఫిబ్రవరి 15వ తేదీన మహాశివరాత్రి వరకు మొత్తం 44 రోజుల పాటు కొనసాగనుంది. కుంభమేళాతో పోలిస్తే తక్కువ రద్దీ.. ప్రశాంతమైన వాతావరణంలో భక్తి పారవశ్యాన్ని పొందేవారికి ఇది ఒక చక్కని అవకాశంగా మారనుంది. గతేడాది జరిగిన మహా కుంభమేళా రద్దీతో పోలిస్తే.. ఈ మాఘ మేళా భక్తులకు మరింత సౌకర్యవంతంగా ఉంటుంది. గంగ, యమున, అంతర్వాహిని అ?న సరస్వతీ నదుల కలయిక అయిన త్రివేణి సంగమం



వద్ద పవిత్ర స్నానం ఆచరించడం వల్ల పుణ్యం లభిస్తుందని భక్తుల నమ్మకం.

మాఘ మేళా ప్రారంభ తొలి రోజు అయిన పౌష పూర్ణిమ నాడే సుమారు 21.5 లక్షల మంది భక్తులు సంగమ తీరంలో పవిత్ర స్నానాలు ఆచరించారు. ఈ మేళాలో ఆరు ప్రధాన స్నాన దినాలు ఉన్నాయి. మకర సంక్రాంతి (జనవరి 14), మౌని అమావాస్య (జనవరి 18), వసంత పంచమి (జనవరి 23), మాఘీ పూర్ణిమ (ఫిబ్రవరి 1), మహాశివరాత్రి (ఫిబ్రవరి 15).. ఈ రోజుల్లో త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు ఆచరిస్తారు. భక్తుల సౌకర్యార్థం 800 హెక్టార్ల మేళా ప్రాంతాన్ని 7 సెకార్లుగా విభజించారు. సుమారు 3800 ప్రత్యేక బస్సులు.. 42 పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేశారు. ఈ మాఘ మేళాకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. 17 పోలీస్ స్టేషన్లు, 42 అవుట్ పోస్టులు, 400 సీసీటీవీ కెమెరాలతో నిరంతరం నిఘా ఉంచారు. మెడికల్ ఎమర్జెన్సీ కోసం మాఘ మేళా ప్రాంగణంలోనే రెండు 20 పడకల ఆస్పత్రులను నిర్మించారు. ప్రతీ 12 ఏళ్లకు ఒకసారి అత్యంత భారీ స్థాయిలో జరిగేది కుంభమేళా. అయితే ఈ మాఘ మేళా మాత్రం ప్రతీ సంవత్సరం నిర్వహిస్తారు. కుంభమేళాలో ఉండే సాధువుల సమాగమం, దానధర్మాలు, హారతులు, ఆధ్యాత్మిక చర్చలు అన్నీ మాఘ మేళాలోనూ ఉంటాయి. కానీ కుంభమేళాతో పోల్చితే.. మాఘ మేళాలో భక్తుల రద్దీ కొంత తక్కువగా ఉంటుంది.

cinema




## సమంత కొత్త సినిమా.. 'మా ఇంటి బంగారం' ఫస్ట్ లుక్ విడుదల..

**హైదరాబాద్ వెలుతురు బ్యూరో (ఉదయ్ కిరణ్) జనవరి 7:** స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. టాలీవుడ్‌లో అగ్ర కథనాయికగా తనదైన గుర్తింపు సంపాదించిన సమంత, సినిమాలు మాత్రమే కాకుండా వెబ్ సిరీస్‌లు, పాన్ ఇండియా ప్రాజెక్ట్‌లతో దేశవ్యాప్తంగా అభిమానులను సంపాదించుకుంది. 'ఫ్యామిలీ మ్యాన్ 2', 'సిటాడెల్: హనీ బన్నీ' వంటి వెబ్ సిరీస్‌లతో బాలీవుడ్, ఓటీటీ మార్కెట్‌లోనూ తన స్థాయిని చాటుకుంది. నందినీ రెడ్డి దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'మా ఇంటి బంగారం' సమంతఉనందినీ రెడ్డి కాంబినేషన్‌లో మూడో చిత్రం కావడం విశేషం. 'ఓ బేబీ' తర్వాత ఈ జోడీ నుంచి వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగా ఉన్నాయి. తాజా మాస్ పోస్టర్‌లో సమంత పవర్‌ఫుల్, ఇంటెన్స్ లుక్‌లో కనిపించడంతో ఈసారి ఆమె పూర్తిగా భిన్నమైన పాత్రలో కనిపించనున్నట్లు స్పష్టమవుతోంది. ఇప్పటివరకు చేసిన పాత్రలకు పూర్తి విరుద్ధంగా, ఈ సినిమాలో క్రైమ్ యాక్షన్ నేపథ్యంలోని పాత్రలో సమంత కనిపించబోతున్నారని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఈ సందర్భంగా జనవరి 9న ఉదయం 10 గంటలకు ఈ సినిమా టీజర్ విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం ప్రకటించింది. "మీరు చూస్తా ఉండండి.. మా ఇంటి బంగారం మీ అందరితో కలిసిపోతుంది" అనే క్యాప్షన్‌తో సమంత ఈ పోస్టర్‌ను షేర్ ఈ చిత్రాన్ని సమంత తన సొంత నిర్మాణ సంస్థ ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. ఇది ఆమె నిర్మాణ సంస్థ నుంచి వస్తున్న రెండో చిత్రం కావడంతో 'మా ఇంటి బంగారం' ఆమెకు మరింత ప్రత్యేకంగా మారింది ఈ సినిమాలో సమంతతో పాటు బాలీవుడ్ నటుడు గుల్షన్ దేవయ్య కీలక పాత్రలో నటిస్తున్నారని సమాచారం.

## ఇద్దరి మహిళల మధ్య నలిగిపోయే హీరో పాత్ర చేయాలన్నాడు.. రవితేజపై కిశోర్ తిరుమల ఇంట్రెస్టింగ్ కామెంట్స్



టాలీవుడ్ యాక్టర్ రవితేజ భర్త మహాశయులకు విజ్ఞప్తి అంటూ ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెలిసిందే. కిశోర్ తిరుమల దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ జనవరి 12న విడుదల కానుంది. విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది కిశోర్ తిరుమల అండ్ రవితేజ టీం. ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాన్ని షేరే? చేశాడు కిశోర్ తిరుమల. రవితేజ గారు చాలా రోజుల నుంచి ఇద్దరు మహిళల మధ్య నలిగిపోయే హీరో పాత్రతో ఓ సినిమా చేయాలనుకుంటున్నారు. ఇదే టాపిక్‌పై రవితేజ ఓ కోర్ ఐడియా చెప్పారు. నాకు చాలా ఆసక్తిగా అనిపించింది. ఆ తర్వాత అదే ఐడియాను తీసుకుని స్క్రిప్ట్‌ను డెవలప్ చేశానని చెప్పుకొచ్చాడు కిశోర్ తిరుమల. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నాయి. ఈ మూవీలో అమిగోస్ ఫేం ఆషికా రంగనాథ్, ఖిలాడి ఫేం డింపుల్ హయతి ఫీమేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ఎస్‌ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. భక్త మహాశయులకు విజ్ఞప్తి.. ఇవాళ 10:30 నిమిషాలకు స్వామి వారి కళ్యాణం. అనంతరం ప్రసాద వితరణ జరుగుతుందంటూ.. పంతులు వాయిస్ ఓవర్‌తో సాగే మాటలతో షురూ అయిన గ్లింప్స్.. సినిమా పక్కా ఫ్యామిలీ టచ్‌తో సినిమా ఉండబోతున్నట్టు హింట్ ఇచ్చేస్తుంది.

## ఆగని దురంధర్ దూకుడు

### ఇప్పటికే రు.1240 కోట్లు వసూళ్లు

ధురంధర్ సినిమా బాక్సాఫీసు వద్ద దూసుకెళ్తున్నది. ఆ ఫిల్మ్ కలెక్షన్ల జోరు తగ్గడం లేదు. తాజాగా ఆ ఫిల్మ్ ఓ కొత్త రికార్డు క్రియేట్ చేసింది. అత్యధిక వసూళ్లు చేసిన హిందీ భాష చిత్రంగా ధురంధర్ ఘనత సాధించింది. ఇప్పటి వరకు హిందీ భాషలో ధురంధర్ సినిమా రూ.1240 కోట్లు ఆర్జించినట్లు ఫిల్మ్ మేకర్స్ పేర్కొన్నారు. ఆదిత్య థార్ డైరక్షన్‌లో వచ్చిన ధురంధర్ సినిమా ప్రస్తుతం సంచలనాలు నమోదు చేస్తున్నది. జియో స్టూడియోస్ ప్రకారం ఆ ఫిల్మ్ కేవలం హిందీ భాషలోనే ఇప్పటి వరకు 1240 కోట్లు ఆర్జించింది. భారత్‌లో ఇప్పటి వరకు 968 కోట్లు ఆర్జించింది. ఇక విదేశాల్లో ఆ సినిమాకు 272 కోట్లు వచ్చాయి. దురంధర్ 2 చిత్రాన్ని మాత్రం హిందీతో పాటు తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం భాషల్లో రిలీజ్ చేయనున్నారు. ఆ ఫిల్మ్ ఈ ఏడాది మార్చి 19న రిలీజ్ కానున్నది. అయితే తొలి పార్ట్‌కు విపరీతమైన డిమాండ్ ఉన్న కారణంగా.. ఆ ఫిల్మ్ సీక్వెల్‌ను పలు ఇతర భారతీయ భాషల్లో రిలీజ్ చేసే ఉద్దేశంతో నిర్మాతలు ఉన్నారు. రిలీజైన తర్వాత ధురంధర్ చిత్రం హిందీ భాషలో పలు రికార్డులు నెలకొల్పింది. కేవలం 16 రోజుల్లోనే ఇండియాలో 500 కోట్లు వసూల్ చేసింది. ఇది బాలీవుడ్‌లో రికార్డు. ఇక ఆ తర్వాత అదే వేగంతో 600, 800, వెయ్యి కోట్ల క్లబ్‌కు చేరుకున్నది.




## ఆ రెండు చిత్రాలకు హైకోర్టులో ఊరట

### టిక్కెట్లు పెంచుకునేలా ఉత్తర్వులు




'ది రాజాసాబ్', 'మన శంకరవరప్రసాద్ గారు' చిత్ర నిర్మాతలకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. టికెట్ ధరల పెంపు, ప్రత్యేక షోల విషయంలో గతంలో సింగిల్ బెంచ్ తీర్పును హైకోర్టు 'పుష్ప2', 'ఓజీ', 'గేమ్ ఛేంజర్', 'అఖండ 2' చిత్రాలకే పరిమితం చేసింది. దీంతో తాజా చిత్రాల నిర్మాతలకు ఊరట లభించినట్లయ్యింది. టికెట్ ధరలు పెంచడానికి వీల్లేదంటూ గతంలో సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ 'రాజాసాబ్', 'మన శంకరవరప్రసాద్ గారు' చిత్ర నిర్మాతలు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఆ ఉత్తర్వులను సస్పెండ్ చేయాలని కోరుతూ వేర్వేరుగా పిటిషన్లు వేశారు. టికెట్ ధరల పెంపు, ప్రత్యేక షోల కోసం హోంశాఖ కార్యదర్శికి దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. ఆ విజ్ఞప్తిని పరిశీలించేలా హోంశాఖ కార్యదర్శికి సూచించాలని కోరారు. దీనిపై బుధవారం విచారణ జరిపిన న్యాయస్థానం.. గతంలో ఇచ్చిన తీర్పును ఆ చిత్రాల వరకే పరిమితం చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. దీంతో ఈ రెండు చిత్రాలకు టికెట్ ధరలు పెంచుకునే అవకాశం లభించింది. మారుతి దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా తెరకెక్కిన 'ది రాజాసాబ్' జనవరి 9న ప్రేక్షకుల ముందుకు రానుండగా.. చిరంజీవి హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందిన 'మన శంకరవరప్రసాద్ గారు' జనవరి 12న విడుదల కానుంది. హైకోర్టు ఉత్తర్వులతో 'ది రాజాసాబ్' బుకింగ్స్ ఓపెన్ కానున్నాయి.

## దృశ్యం-3 ఏప్రిల్‌లో విడుదల

మలయాళం నుంచి క్రైం థ్రిల్లర్ జోనర్‌లో వచ్చి దక్షిణాది భాషల్లో సూపర్ క్రేజ్ సంపాదించిన ఫ్రాంచైజీ ప్రాజెక్ట్ దృశ్యం. జీతూ జోసెఫ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం సస్పెన్స్, థ్రిల్లింగ్ అంశాలతో ప్రేక్షకులను కట్టిపడేస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇప్పుడీ ఫ్రాంచైజీలో అందరినీ మెస్మరైజ్ చేసేందుకు మరోసారి దృశ్యం 3 కూడా వస్తోంది. మోహన్ లాల్ , మీనా కాంబోలో వస్తోన్న దృశ్యం3 గత సెప్టెంబర్‌లో గ్రాండ్‌గా లాంచ్ అయింది. తాజా అప్‌డేట్ ప్రకారం ఈ మూవీ షూటింగ్ పూర్తయింది. ఇక ప్రేక్షకులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ప్రకటన రానే వచ్చింది. దృశ్యం ఎంతోమందిని ప్రభావితం చేస్తూ ఇప్పటికీ క్యూరియాసిటీతో ఎదురుచూసేలా చేస్తున్న సినిమా అని అన్నాడు డైరెక్టర్ జీతూ జోసెఫ్. ఎలాంటి భారీ అంచనాలు పెట్టుకోకుండా చూసే ఫ్రాంచైజీ ఇదని.. దృశ్యం 3ఏప్రిల్ తొలివారంలో మీ ముందుకు వస్తోందని ప్రకటించాడు. మొత్తానికి మూవీ లవర్స్ ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న దృశ్యం థర్డ్ పార్టు రిలీజ్‌కు సంబంధించి డైరెక్టర్ జీతూ జోసెఫ్ క్రేజీ వార్తను షేర్ చేసి మూవీ లవర్స్‌తోపాటు అభిమానులను ఫుల్ ఖుషీ చేస్తున్నాడు. జార్జ్‌కుట్టీ ప్రపంచంలోకి మరోసారి తీసుకొస్తూ.. అంటూ మోహన్ లాల్ చాలా రోజుల క్రితం షేర్ చేసిన ఫొటో ఒకటి ఇప్పటికే నెట్టింట చక్కర్లు కొడుతోంది. దశ్యం ఫ్రాంచైజీలో వచ్చిన రెండు పార్టులు ఇప్పటికే బ్లాక్ బస్టర్ హిట్స్‌గా నిలిచాయి. ఫస్ట్ పార్ట్ థియేటర్‌లో విడుదలవగా.. రెండో పార్టు ఓటీటీలో విడుదలైంది. రెండు పార్టులను తెరకెక్కించిన ఆశీర్వాద్ సినిమాస్ దశ్యం 3ని కూడా తెరకెక్కిస్తోంది. కాగా హిందీలో అజయ్ దేవ్‌గన్, శ్రియా కాంబోలో దృశ్యం 3 కూడా తెరకెక్కుతుండగా.. ఈ మూవీని 2026 అక్టోబర్ 2న రిలీజ్ చేస్తున్నట్టు ప్రకటించారు మేకర్స్.




## వాలంటైన్స్ డే రోజు కపుల్ ఫ్రెండ్లీ మూవీ రిలీజ్

టాలీవుడ్ యాక్టర్ సంతోష్ శోభన్ హీరో గా నటిస్తున్న చిత్రం 'కపుల్ ఫ్రెండ్లీ'. అశ్విన్ చంద్రశేఖర్ దర్శకత్వం వహిస్తున్న చిత్రం యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్‌బ్యానర్‌పై తెరకెక్కుతోంది. తెలుగు, తమిళ భాషల్లో తెరకెక్కుతున్న ఈ మూవీ నుంచి ఇప్పటికే విడుదలైన టీజర్‌కు మంచి స్పందన వస్తోంది. తాజాగా మేకర్స్ రిలీజ్ అప్‌డేట్ అందిస్తూ కొత్త లుక్ విడుదల చేశారు. ఈ మూవీని వాలెంటైన్స్ డే కానుకగా ఫిబ్రవరి 14న గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు మేకర్స్. సన్‌లైట్‌లో హీరోహీరోయిన్లు రొమాంటిక్ మూడ్‌లో ఉన్న లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రానికి అజయ్ కుమార్ రాజు పీ కో-ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే లాంచ్ చేసిన టీజర్ మిడిల్ క్లాస్ కష్టాల నేపథ్యంలో సినిమా ఉండబోతున్నట్టు హింట్ ఇచ్చేస్తుంది. టీజర్‌లో నెల్లూరు కుర్రాడైన శివ (సంతోష్ శోభన్) ఇంటీరియర్ డిజైనింగ్ చేస్తూ, సరైన ఉద్యోగం లేక చెన్నైలో కష్టాలు పడుతుంటాడు. ఖర్చుల కోసం బైక్ పూలింగ్(రాపిడో లాంటివి) చేస్తుంటాడు. ఈ క్రమంలోనే ప్రీతి (మానస వారణాసి) అతని బైక్‌లో ప్రయాణిస్తుంది. అలా అనుకోకుండా కలిసిన ఈ ఇద్దరూ ఆ తర్వాత ఎలా ప్రేమలో పడతారు..? ఆ తర్వాత ఏం జరిగింది..? అనే నేపథ్యంలో సినిమా ఉండబోతున్నట్టు టీజర్ చెప్పకనే చెబుతోంది.




## సుధీర్ బాబు జటాధర ఇక హిందీలో కూడా.. నార్తిండియా ప్రేక్షకులను ఇంప్రెస్ చేసేనా..?



టాలీవుడ్ నటుడు సుధీర్ బాబు నటించిన సూపర్ న్యాచురల్ థ్రిల్లర్ జటాధర. వెంకట్ కల్యాణ్ కథనందిస్తూ దర్శకత్వం వహించిన ఈ మూవీ నవంబర్ 7న తెలుగు, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదలైంది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ప్రేక్షకులను ఇంప్రెస్ చేయలేకపోయింది. ఆ తర్వాత పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం అమెజాన్ ప్రైం వీడియోలోకి ఎంట్రీ ఇచ్చింది. ఇప్పటివరకు తెలుగులో మాత్రమే అందుబాటులో ఉన్న ఈ చిత్రాన్ని ఇక హిందీలో కూడా చూడొచ్చు. జటాధర హిందీ వెర్షన్‌ను కూడా యాడ్ చేసింది అమెజాన్ ప్రైం వీడియో. కొన్నిసార్లు టాలీవుడ్‌లో ఫెయిలై హిందీలో డబ్ అయిన సినిమాలకు మంచి స్పందన వస్తుందని తెలిసిందే. మరి జటాధర హిందీ వెర్షన్ నార్తిండియా ప్రేక్షకుల దగ్గర ఎలాంటి మార్కులు కొట్టేస్తుందనేది ఆసక్తికరంగా మారింది. ఈ మూవీలో బాలీవుడ్ భామ సోనాక్ష సిన్హా ఫీ మేల్ లీడ్ రోల్ పోషించగా.. శిల్పా శిరోద్కర్ కీలక పాత్రలో నటించింది. జటాధరతో సోనాక్షసిన్హా టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది. జటాధరలో సోల్ ఆఫ్ జటాధర ట్రాక్ సినిమాకే హైలెట్‌గా నిలిచిందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. అయితే కంటెంట్ పరంగా ప్రేక్షకులను రీచ్ అవ్వలేకపోయింది జటాధర.

# విషాదాంతం అయిన ప్రేమజంట జీవితం

**- ఉరేసుకుని ప్రేమికురాలు బలవన్మరణం**

**- తట్టుకోలేక ప్రియుడు కూడా ఆత్మహత్య**

**- ఇరు కుటుంబాల్లో పెను విషాదం**

**హైదరాబాద్, జనవరి7( వెలుతురు):**
ప్రియురాలి మరణాన్ని తట్టుకోలేక ప్రియుడు పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బ్రాహ్మణపల్లె గ్రామంలో చోటుచేసుకుంది. మంగళవారం రంగారెడ్డి జిల్లా యాచారం మండలం మేడిపల్లిలో పూజ అనే 17 ఏళ్ల యువతి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. తమ బిడ్డ ఆత్మహత్యకు కారణం అదే గ్రామానికి చెందిన సిద్దగోని మహేష్ అని మృతురాలి బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో బుధవారం మహేష్ కూడా ఆత్మహత్య చేసుకున్నాడు. రంగారెడ్డి జిల్లా బ్రాహ్మణపల్లె సమీపంలో ఒంటిపై పెట్రోల్ పోసుకొని.. నిప్పంటించుకుని తీవ్ర గాయాలతో మృతి చెందాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. గతంలో కూడా వీరిద్దరు పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నంకు పాల్పడి కోలుకున్నారు. గత కొంతకాలంగా మహేష్, పూజ ప్రేమించుకున్నట్లు సమాచారం. ఇలా ప్రేమ కారణంగా అనేక మంది యువతీ యువకులు క్షణికావేశంలో ప్రాణాలు తీసుకుంటున్నారు. కొందరు హత్య చేస్తుండగా.. మరికొందరు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ప్రేమలో మోసపోయామని కొందరు, పెద్దలు ఒప్పుకోలేదని మరికొందరు ఇలా తమ నూరేళ్ల జీవితాన్ని అర్ధాంతరంగా ముగిస్తున్నారు. :వారిద్దరు ఒకరినొకరు ప్రేమించుకున్నారు. జీవితాంతం కలిసి జీవించాలని కలలు కన్నారు. అందుకు పెద్దలు




ఒప్పుకోలేదు. దీంతో ఒకరు లేకుండా మరొకరు ఉండలేక చావే శరణ్యమని భావించారు. ఉరేసుకొని ప్రియురాలు పెట్రోల్ పోసుకొని నేడు ప్రియుడు ఇద్దరు బలవన్మరణానికి పాల్పడ్డారు. క్షణికావేశంతో రెండు నిండు ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. దీంతో రెండు కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది.రంగారెడ్డ జిల్లా యాచారం మండల పరిధిలోని మేడిపల్లి గ్రామంలో పోతురాజు అలివేలు కూతురు పోతురాజు పూజ (16)అనే విద్యార్థిని ఇబ్రహీంపట్నంలోని కార్తికేయ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నది. పూజా తండ్రి పదహారేళ్ల క్రితం మృతి చెందడంతో అప్పటినుంచి తన తల్లి అలివేలు కుమారుడు కుమార్తె ఇరువురిని పెంచి పోషించింది. అదే గ్రామానికి చెందిన సిద్ధగోని యాదయ్య కుమారుడు సిద్ధగోని మహేష్ (20) గత నాలుగు ఐదు నెలలుగా ఒకరినొకరు ప్రేమించుకుంటున్నారు. విషయం ఇరు కుటుంబాల్లో తెలవడంతో వీరిని గత కొన్ని రోజులుగా కలుసుకోకుండా చేశారు. దీంతో ఇటీవలే మహేష్ పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోవాలనుకున్నాడు. కొన్ని రోజులు దవాఖానాలో చికిత్స పొంది ప్రాణాలతో బయటపడ్డాడు. మహేష్ పురుగుల మందు తాగిన విషయాన్ని తెలుసుకున్న పూజ సైతం మందు తాగి ఆత్మహత్య చేసుకోవడానికి యత్నించింది. ఆమె సైతం ప్రాణాలతో బయటపడింది. పెళ్లి చేసుకోకుంటే చస్తానని మహేష్ ఫోన్ చేసి చెప్పడంతో...పూజ మానసిక ఒత్తిడికి గురైంది. తన ప్రియుడు ఆత్మహత్య చేసుకుంటాడేమోనని దిగులుతో తానే మంగళవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉదయం ఎనిమిది గంటలకు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. పూజ మృతి చెందడంతో గ్రామంలో కొద్దిసేపు ఆందోళన నెలకొంది. పోలీసుల రంగప్రవేశంతో పూజ మృతదేహాన్ని ఇబ్రహీంపట్నం మార్చురీకి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. సాయంత్రం మృతదేహాన్ని తీసుకొచ్చి పూడ్చిపెట్టారు. పూజ ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని తెలుసుకున్న మహేష్ బుధవారం హయత్ నగర్ పరిధిలో ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. దీంతో అటు పూజ ఇటు మహేష్ ఆత్మహత్య చేసుకుని చనిపోవడంతో మేడిపల్లి గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. ఇరు కుటుంబాలలో రోదనలు మిన్నంటాయి. ఈ మేరకు కేసు దర్యాప్తులో ఉంది.

## జనవరి 9వ తేది నుండి ఆన్ లైన్ లో శ్రీవాణి దర్శన టికెట్లు జారీ

**- నెల రోజుల పాటు ప్రయోగాత్మకంగా అమలు**

**- తిరుమలలో ఆఫ్ లైన్ శ్రీవాణి దర్శన టికెట్ల జారీ నిలిపివేత**

**- యథావిధిగా ఇప్పటికే అమలులో ఉన్న శ్రీవాణి దర్శన టికెట్ల అడ్వాన్స్ బుకింగ్,**

**- తిరుపతి విమానాశ్రయంలోని ఆఫ్ లైన్ కరెంట్ బుకింగ్ విధానం**

**తిరుమల జనవరి7( వెలుతురు):**
భక్తుల సౌకర్యార్థం, పరిపాలనా అవసరాల దృష్ట్యా టీటీడీ శ్రీవాణి దర్శన టికెట్ల జారీ విధానంలో మార్పులు చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు తిరుమలలో ఆఫ్‌లైన్ కౌంటర్ల ద్వారా జారీ చేస్తున్న టికెట్లను జనవరి 9 నుండి రోజువారి ఆన్‌లైన్ కరెంట్ బుకింగ్ విధానంలో కేటాయించనున్నారు.ఈ మేరకు తిరుమలలో రోజువారి విధానంలో ఆఫ్‌లైన్ ద్వారా జారీ చేస్తున్న 800 శ్రీవాణి దర్శన టికెట్లను ఆన్‌లైన్ ద్వారా రోజూవారి కరెంట్ బుకింగ్‌లోకి మార్చనున్నారు. ఈ టికెట్లను ప్రతిరోజూ ఉదయం 9 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేసి, మధ్యాహ్నం 2 గంటల వరకు అందుబాటులో ఉంచుతారు. టికెట్ పొందిన భక్తులు అదే రోజు సాయంత్రం 4 గంటలకు దర్శనానికి రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది.ఒక్క కుటుంబానికి 1+3 సభ్యులు (మొత్తం నలుగురు) మాత్రమే టికెట్ బుకింగ్‌కు అనుమతి ఉంటుంది. టికెట్ల బుకింగ్ లో దుర్వినియోగాన్ని అరికట్టేందుకు ఆధార్ ధృవీకరణ, మొబైల్ నంబర్ వంటి వివరాలు తప్పనిసరి. ఫస్ట్ కమ్ ఫస్ట్ సర్వడ్ విధానంలో భక్తులు టికెట్లు బుక్ చేసుకోవచ్చు. తద్వారా ఆఫ్ లైన్ లో శ్రీవాణి దర్శన టికెట్ల కోసం భక్తులు క్యూలైన్ లో నిరీక్షించే సమస్య తొలగిపోతుంది. ఈ నూతన విధానాన్ని నెల రోజులపాటు ప్రయోగాత్మకంగా అమలు చేయనున్నారు. అదేవిధంగా రోజుకు 500 శ్రీవాణి దర్శన టికెట్లను ఆన్ లైన్ అడ్వాన్స్ బుకింగ్ విధానంలో ఇప్పటికే విడుదల చేయడం జరిగింది. మూడు నెలల అనంతరం ఈ విధానంపై సమీక్షించి నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది.తిరుపతి విమానాశ్రయంలో ప్రతిరోజూ భక్తులకు ఆఫ్ లైన్ విధానంలో జారీ చేస్తున్న 200 టికెట్ల జారీ విధానం కూడా యథావిధిగా కొనసాగనుంది.అన్ని వర్గాల భక్తులను దృష్టిలో ఉంచుకుని టీటీడీ తీసుకున్న నిర్ణయాన్ని గమనించి భక్తులు తమ దర్శన ప్రణాళికలను రూపొందిచుకోవాలని విజ్ఞప్తి చేయడమైనది.

# ఢిల్లీలో కాలుష్యానికి తోడు చలి తీవ్రత




**న్యూఢిల్లీ, జనవరి7( వెలుతురు):**
ఢిల్లీలో గాలి నాణ్యతలు పడిపోయాయి. చలి తీవ్రత కూడా పెరిగింది. బుధవారం ఉదయం, మధ్యాహ్నం దట్టమైన పొగమంచు కురవడంతో భారత వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్‌ని జారీ చేసింది. బుధవారం ఉదయం ఢిల్లీలో ఎక్యూఐ 336 స్థాయి వద్ద నమోదైంది. దీంతో వీటి స్థాయిల్ని కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సిపిసిబి) వెరీ పూర్ కేటగిరీలో వర్గీకరించింది. నెహ్రూ నగర్‌లో ఎక్యూఐ 360 స్థాయిలు నమోదయ్యాయి. 21 పర్యవేక్షణా కేంద్రాల్లో ఎక్యూఐ స్థాయిలు వెరీ పూర్, 14 కేంద్రాల్లో పూర్ కేటగిరీలో ఎక్యూఐ స్థాయిలు నమోదయ్యాయని సిపిసిబి పేర్కొంది.

# కెపిహెచ్‌బి వెంకటేశ్వరాలయంలో భారీ చోరీ

**- బంగారు, వెండి ఆభరణాలు దోచుకున్న దొంగలు**



**హైదరాబాద్, జనవరి7( వెలుతురు):**
కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధి సర్దార్ పటేల్ నగర్‌లోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో భారీ చోరీ జరిగింది. మంగళవారం అర్ధరాత్రి ఆలయంలోకి చొరబడిన దొంగలు 15 తులాల వెండి, 3 తులాల బంగారు ఆభరణాలు.. వెండి, పంచలోహ విగ్రహాలను ఎత్తుకెళ్లారు. బుధవారం తెల్లవారుజామున రోజువారీ పూజల కోసం ఆలయాన్ని తెరిచిన పూజారులు చోరీ జరిగినట్లు గుర్తించారు. వెంటనే కేపీహెచ్‌బీ పోలీసులకు సమాచారం అందించారు. నిందితులు ఆలయంలోకి ప్రవేశించి చోరీ చేసిన దృశ్యాలు సీసీకెమెరాల్లో రికార్డయ్యాయి. ఫుటేజీని పరిశీలించిన పోలీసులు.. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఐ బొమ్మ రవికి కోర్టులో చుక్కెదురు

**- ఐదు కేసుల్లో బెయిల్‌ను తిరస్కరించిన నాంపల్లి కోర్టు**

**హైదరాబాద్, జనవరి7( వెలుతురు):**
పైరసీ వెబ్‌సైట్ 'ఐబొమ్మ' నిర్వాహకుడు ఇమంది రవికి నాంపల్లి కోర్టులో చుక్కెదురైంది. అతడి బెయిల్ పిటిషన్లను న్యాయస్థానం కొట్టివేసింది. హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఐదు కేసుల్లో బెయిల్ ఇవ్వాలని రవి కోర్టును ఆశ్రయించాడు. కేసు ప్రస్తుతం దర్యాప్తు దశలో ఉందని పోలీసులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అతడికి విదేశాల్లో పౌరసత్వం ఉందని.. బెయిల్ ఇస్తే దేశం దాటి వెళ్లిపోయే అవకాశం ఉందని తెలిపారు. విచారణ జరిపిన న్యాయస్థానం రవి బెయిల్ పిటిషన్లను కొట్టివేసింది. హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఐదు కేసుల్లో బెయిల్ ఇవ్వాలని ఐ బొమ్మ వెబ్‌సైట్ నిర్వాహకుడు ఇమ్మడి రవి ఇటీవల నాంపల్లి కోర్టును ఆశ్రయించాడు. ఈ బెయిల్ పిటిషన్లపై బుధవారం నాడు నాంపల్లి కోర్టు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా తాను హైదరాబాద్ వదిలి వెళ్లనని.. పోలీసు విచారణకు సహకరిస్తానని రవి కోర్టుకు తెలిపారు. ఇకపై పైరసీ చేయనని మొర పెట్టుకున్నాడు. మరోవైపు కేసు దర్యాప్తు దశలో ఉన్నదని పోలీసులు కోర్టుకు తెలిపారు. అలాగే ఇమ్మడి రవికిరవికి పలు దేశాల్లో పౌరసత్వం ఉందని.. బెయిల్ ఇస్తే విదేశాలకు పారిపోయే అవకాశం ఉందని పోలీసులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇరువైపుల వాదనలు విన్న న్యాయస్థానం ఐబొమ్మ రవి అభ్యర్థనను తోసిపుచ్చింది. ఐదు కేసుల్లోనూ బెయిల్ ఇచ్చేందుకు తిరస్కరించింది. ఆ బెయిల్ పిటిషన్లను కొట్టివేసింది.

# 50 కోట్ల జిఎస్టీ పన్ను ఎగవేత

**- ఆరెంజ్ డైరెక్టర్ సునీల్ కుమార్ అరెస్ట్**

**- ట్రిలియన్ లీడ్ ఫ్యాక్టరీ ఎంపి చేతన్ కూడా అరెస్ట్**



**హైదరాబాద్, జనవరి7( వెలుతురు):**
జీఎస్టీ పన్ను ఎగవేత కేసులపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ జీఎస్టీ ఇంటెలిజెన్స్ హైదరాబాద్ జోనల్ యూనిట్ దాడులను మరింత ముమ్మరం చేసింది. డేటా అనలిటిక్స్, అంతర-ఏజెన్సీ సమన్వయంతో సేకరించిన ప్రత్యేక సమాచారంతో, భారీ స్థాయిలో జరుగుతున్న అంతర్రాష్ట్ర పన్ను మోసాల వెనుక ఉన్న కీలక వ్యక్తులపై చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో జీఎస్టీ చట్ట ఉల్లంఘనలకు పాల్పడ్డ ఇద్దరు ప్రముఖ కంపెనీల మేనేజింగ్ డైరెక్టర్లను డీజీజీఐ అధికారులు అరెస్టు చేశారు. జనవరి 6న జరిగిన ఈ అరెస్టులు పన్ను మోసాల తీవ్రతను మరింత స్పష్టంగా చూపిస్తున్నాయి. మెసర్స్ ఆరెంజ్ ప్యాసింజర్ ట్రాన్స్‌పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సునీల్ కుమార్‌పై తీవ్ర ఆరోపణలు ఉన్నాయి. ప్రయాణికుల నుంచి వసూలు చేసిన రూ.28.24 కోట్ల జీఎస్టీని గడువు ముగిసిన మూడు నెలలు గడిచినా ప్రభుత్వ ఖజానాకు జమ చేయకుండా అక్రమంగా దాచుకున్నట్టు దర్యాప్తులో వెల్లడైంది. అదే విధంగా, మెసర్స్ ట్రిలియన్ లీడ్ ఫ్యాక్టరీ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ చేతన్ ఎన్ రూ.22 కోట్ల మేర నకిలీ ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ మోసానికి సూత్రధారిగా వ్యవహరించినట్టు డీజీజీఐ గుర్తించింది. ఈ ఇద్దరిపై సీజీఎస్టీ చట్టం నిబంధనల కింద కేసులు నమోదు చేసి అరెస్టు చేసినట్టు అధికారులు తెలిపారు. సంఘటితంగా జరుగుతున్న పన్ను మోసాలపై నిరంతర ఒత్తిడి కొనసాగించేందుకు ఈ చర్యలు తీసుకున్నామని డీజీజీఐ హైదరాబాద్ జోనల్ యూనిట్ స్పష్టం చేసింది. పన్ను చెల్లింపుదారులు చట్టాన్ని గౌరవిస్తూ వ్యవహరించాలని, జీఎస్టీ ఎగవేతకు పాల్పడితే ఎంతటి వారైనా కఠిన చర్యలు తప్పవని డీజీజీఐ హెచ్చరించింది.




Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com